




# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

మంగళవారం 6-5-2025 పేజీలు: 8

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం




# దూసుకొస్తున్న మెట్రో..!

- ఇప్పటికే కేంద్రానికి డీపీఆర్.. ఆమోదమే తరువాయి
- 2026 నాటికి పట్టాలెక్కించాలని కూటమి ప్రభుత్వం ప్రణాళికలు
- ఇందుకోసం నిధుల సమీకరణకు జనరల్ కన్సల్టెంట్ కోసం టెండర్లు
- తొలిదశలో 3 కారిడార్లలో మెట్రో రైలు కనెక్టివిటీకి సన్నాహాలు
- రూ.11,498 కోట్లతో 46.23 కిలోమీటర్ల మేర 42 స్టేషన్లు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

ఆర్థిక రాజధాని విశాఖలో మెట్రో రైలు పట్టాలెక్కేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే నిధుల సమీకరణపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కన్సల్టెంట్ నియామకానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియకు కూడా శ్రీకారం చుట్టింది. ఇప్పటికే గత ప్రభుత్వంలో మెట్రో రైలు సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) సిద్ధమవగా.. దానికి కూటమి ప్రభుత్వం స్వల్ప సవరణలు చేసి ఆమోదానికి కేంద్రానికి పంపించింది. ఇంతలో ప్రాజెక్టుకు అవసరమయ్యే భూ సమీకరణ, సర్వే పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. త్వరలోనే ఈ ప్రక్రియను చేపట్టేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. అయితే ఈ సర్వేకు అవసరమయ్యే నిధుల సమీకరణపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

### 76 కిలోమీటర్లు.. 4 కారిడార్లు..

విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టును 76 కిలోమీటర్ల మేర 4 కారిడార్లతో నిర్మించనున్నారు. తొలి విడత ప్రాజెక్టుకు రూ.14,309 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. పీపీపీ విధానంలో చేపట్టబోయే ఈ ప్రాజెక్టులో ప్రభుత్వాల వాటా 40 శాతం కాగా, టెండరు దక్కించుకున్న సంస్థ 60 శాతం భరించాల్సి ఉంటుంది. 2024 జనవరిలో కేంద్ర ప్రభుత్వానికి డీపీఆర్‌ను పంపించింది. అనంతరం జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటవడంతో (తరువాయి 2వ పేజీలో)

# సింహాచలం ఘటనలో ఏడుగురు అధికారులు సస్పెన్షన్



- బ్లాక్ లిస్టులో కాంట్రాక్టర్
- మరో ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలు

**విశాఖపట్నం, మే 5, మేజర్ న్యూస్:** సింహాచలం చందనోత్సవం రోజున గోడ కూలిన ఘటనకు బాధ్యులైన పలువురు అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. కాంటాక్ట్ కాంట్రాక్టర్ సహా ఇద్దరు అధికారులపై చర్యలకు ఆదేశించింది. మరో ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలకు ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఏడుగురు అధికారులను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. చందనోత్సవం రోజున సింహాచలం కొండ మీద గోడ కూలిన ఘటనలో ఏడుగురు మరణిం చిన సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ కమిటీ నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించి, హోం మంత్రి అనిత దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో చర్చించారు. అనంతరం అధికారులపై చర్యలకు ఉపక్రమించింది. (తరువాయి 2వ పేజీలో)

# రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, మే 5, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఆయన సోమవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో రహదారు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సీసీ రహదారులు, అనుకున్న సమయం కంటే ముందుగానే పూర్తిగా చేయాలని సూచించారు. మట్టి రహదారులన్నీ సీసీ రహదారులుగా నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఇంకా ప్రారంభం కాని పనులు ఉంటే వేంటనే టెండర్లు పిలవాలని అధికారులకు సూచించారు. అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అధికారులు రవికాంత్, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడకు విమాన సర్వీసులు పునః ప్రారంభం: కింజరాపు


**విశాఖపట్నం, మే 5, మేజర్ న్యూస్:** విజయవాడ మరియు విశాఖ పట్నం మధ్య ఉదయపు విమాన సర్వీసులను జూన్ 1వ తేదీ నుండి తిరిగి ప్రారంభించనున్నట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖపట్నం నగరం నుండి రాజధాని విజయవాడ ప్రాంతం మధ్య విమాన సర్వీస్ తిరిగి ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత షెడ్యూల్ ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలిగించేలా రూపొందించబడిందని తెలిపారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ ఎటిఆర్ విమానం విజయవాడ నుండి ఉదయం 7:15 గంటలకు బయలుదేరి, ఉదయం 8:25 గంటలకు విశాఖ పట్నం చేరుకుంటుంది అని. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం నుండి ఉదయం 8:45 గంటలకు బయలుదేరి, ఉదయం 9:50 గంటలకు విజయ వాడకు చేరుకుంటుంది అని తెలిపారు. ప్రాంతీయ విమాన కనెక్టివిటీని బలోపేతం చేయడం, అభివృద్ధి




చెందుతున్న నగరాల మధ్య వేగవంతమైన రవాణా సౌకర్యాన్ని కల్పించడం తమ మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ కీలక సర్వీసును తిరిగి అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు.




## జీవీఎంసీ కమిషనర్‌ను నియమించాలి: మూర్తియాదవ్



**విశాఖపట్నం, మే 6,మేజర్ న్యూస్:** విశాఖ నగరపాలక సంస్థకు పూర్తిస్థాయి కమిషనర్ను నియమించాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ కమిషనర్ సంపత్ ను బదిలీ చేసిన తర్వాత ఆయన స్థానంలో ఎవరిని నియమించలేదని, సుమారు వంద రోజులుగా కీలకమైన కమిషనర్ పోస్ట్ ఖాళీగా ఉందని ఆయన అన్నారు. జీవీఎంసీ ఆంధ్ర రాష్ట్రంలో అతిపెద్ద కార్పొరేషన్ అని, కార్యనిర్వాహక అధికారిగా,కమిషనర్ జీవీఎంసీ - వివిధ విధులకు హాజరు కావాలి. మున్సిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం చట్టబద్ధమైన విధులను నిర్వహించాల్సిన బాధ్యత కమిషనర్ పై ఉంటుందని ఆయన చెప్పారు.రోజువారీ పరిపాలనను నిర్వహించడం రోజువారీ పారిశుధ్యం, పౌర సౌకర్యాల పనులు ప్రధాన ప్రాజెక్టు పనులను పర్యవేక్షించడం వంటి పనులు కమిషనర్ చూసుకోవాల్సి ఉంటుందని మూర్తి యాదవ్ చెప్పారు. చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కొత్త సంకీర్ణ ప్రభుత్వం రెగ్యులర్ కమిషనర్ నియామకం లేకుండా ఇంత పెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎందుకు నడుపుతుందో అని ఆయన అన్నారు. కార్పొరేషన్‌లో ఎన్నికైన స్థానిక సంస్థ ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ కమిషనర్‌ను నియమించకపోవడం ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులందరినీ అగౌరవపరిచినట్లుగా పరిగణించబడుతుంద ని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి ఈ విషయాన్ని వ్యక్తిగతంగా పరిశీలించి, జివిఎంసి కమిషనర్ పదవిని వెంటనే భర్తీ చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ రోజువారీ పరిపాలన సరైన మార్గంలో జరిగేలా కొనసాగుతున్న అన్ని సివిల్ పనులను వేగవంతం చేయడానికి, పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్ట్ పనులను సకాలంలో పూర్తి చేయడానికి తగిన వ్యక్తిని జివిఎంసి కమిషనర్‌గా నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని నేను అభ్యర్థిస్తున్నానని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్ కోసం 15 ఏళ్లుగా పోరాటం



**విశాఖపట్నం, మే 6,మేజర్ న్యూస్:** గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్(జిసిసి)లో అధికారిగా పనిచేసిన తాను 15 సంవత్సరాల క్రిందట రిటైర్ అయినప్పటికీ నేటికీ జిసిసి యాజమాన్యం తనకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేదని జిసిసి రిటైర్డు అధికారి శేఖర మంత్రి ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు తనకు జరిగిన అన్యాయాన్ని ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీసులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన బీచ్ రోడ్డు జీసీసీ కార్యాలయం సమీపంలో మీడియాతో మాట్లాడారు. తాను గతంలో జిసిసిలో ఫైనాన్స్ జనరల్ మేనేజర్ గా పని చేసినప్పుడు ఆదాయ పన్ను శాఖ నుంచి ఆదాయ పన్ను కోసం పలుసార్లు నోటీసులు వచ్చాయన్నారు. తాము కొన్న అటవి ఉత్పత్తులను అమ్మే వ్యాపారుల వద్ద ట్యాక్స్ కలెక్షన్ ఎట్ సోర్స్(టీసిఎస్) వసూలు చెయ్యలేదని, అందువల్ల అప్పుడు తమకు కోటి 35 లక్షల రూపాయలు ఐటీ డిపార్ట్ మెంట్ ఫైన్ వేశారన్నారు. అప్పుడు జిసిసి ఫైనాన్స్ జిఎంగా ఉన్న తాను తమ ట్యాక్స్ కమిషనర్ సలహా మేరకు అన్ని మినహాయింపులు పోను మిగిలిన రూ.39 లక్షల రూపాయలను ఐటీ డిపార్ట్మెంట్ కి కట్టామన్నారని తెలిపారు. అయితే దీన్ని అప్పటి జిసిసి పరిపాలనా బోర్డుకు నివేదించిన వారు తన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా తనకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను 15 ఏళ్లుగా ఆపేసారని, సమస్యను పరిష్కరించి తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ని కోరినట్టు ఆయన తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

# దూసుకొస్తున్న మెట్రో..!

ఆ ప్రక్రియకు కాస్త జాప్యం జరిగింది. తాజా ప్రభుత్వం కూడా ఇపుడు మెట్రోపై దృష్టి పెట్టింది. తొలి దశలో మూడు కారిడార్లలో 46.23 కిలోమీటర్ల మేర 42 స్టేషన్లతో మెట్రోను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. ఇందుకోసం రూ.11,498 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసింది.

### భూ సేకరణకు రూ.880 కోట్లు అంచనా

మెట్రో రైలు ప్రాజెక్టుకు అవసరమయ్యే భూ సేకరణను వేగవంతంగా చేపట్టాలని ప్రభుత్వం జిల్లా రెవెన్యూ అధికారులను ఆదేశించింది. భూ సేకరణ అనంతరం సర్వే పనులు మొదలు పట్టాలని చెప్పింది. ఈ భూసేకరణకు రూ.880 కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా వేశారు. వాస్తవానికి డీపీఆర్ తయారు చేసిన సమయంలో ఏయే ప్రాంతాల్లో భూ సేకరణ చేపట్టాలన్న విషయంపై సర్వే పూర్తి చేశారు. ప్రాజెక్టు వచ్చే ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి ఎంత ఉంది? ప్రైవేటు భూములు ఎంత సేకరించాలన్న దానిపై డీపీఆర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. దాని ప్రకారం 4 కారిడార్లలో మెట్రో స్టేషన్లు, 22 ఎట్ గ్రేడ్ పార్కింగ్‌లు, మల్టీలెవల్ పార్కింగ్ భవనాలు, రన్నింగ్ స్టేషన్లు, హనుమంతువాకలో మెయింటెనెన్స్ డిపో, ఇతర అవసరాలకు, పోర్టు భూమిలో ఆక్సిలరీ డిపో ఏర్పాటుకు 35.96 ఎకరాలు కలిపి మొత్తం 118.86 ఎకరాలు అవసరమని గుర్తించారు. ఇందులో ప్రైవేట్ భూమి కేవలం 11.7 ఎకరాలు మాత్రమే సేకరించాల్సి వస్తుందనీ.. మిగిలిన 106.66 ఎకరాలు ప్రభుత్వ భూమిని వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది. మెట్రో కోసం యూనిఫైడ్ మెట్రోపాలిటిన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ(యూఎంటీఏ)ని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం ఏర్పాటు చేసింది. దీని సహకారంతో సర్వే చేపట్టాలని ఆదేశించింది.

### జిల్లా సర్వేయర్లతోనే..

మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే నిర్వహించేందుకు స్పెషలిస్ట్ సర్వేయర్లు, సిబ్బంది అవసరమవుతారు. ఈ అంశంపై జిల్లా అధికారులు పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ దృష్టికి తీసుకెళ్లి.. ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని కోరారు. అయితే జిల్లాలో ఉన్న సర్వేయర్లతోనే ప్రక్రియను పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ సర్వే ప్రక్రియకు కూడా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాలేదు. దీనిపై అధికారులు ప్రభుత్వానికి విన్నవించాలని భావిస్తున్నారు. సర్వేకు అవసరమైన నిధులు కేటాయిస్తే వెంటనే సర్వే పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

### జనరల్ కన్సల్టెంట్ నియామకానికి టెండర్లు

వైజాగ్ మెట్రో నిర్మాణానికి సంబంధించి జనరల్ కన్సల్టెంట్ నియమించేందుకు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్(ఏపీఎంఆర్‌సీ) సిద్ధమైంది. ఇందుకోసం ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లని ఆహ్వానించింది. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణం(ఈపీసీ) నమూనా కింద మెట్రో రైల్ నిర్మాణ ప్రక్రియ చేపట్టేందుకు ఏపీఎంఆర్‌సీ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఈ టెండర్ల ప్రక్రియ ప్రారంభించింది. జనరల్ కన్సల్టెంట్ నియమిస్తే.. ప్రాజెక్టు ప్రక్రియ ప్రారంభించే విషయంలో దాదాపు రూ.20 కోట్లు ఆదా అవుతుందని మెట్రో రైల్‌కార్పొరేషన్ అంచనా వేస్తోంది. జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ(జైకా), క్రెడిటాన్‌స్టాల్ ఫర్ వైడరాఫ్‌బౌ(కేఎఫ్‌డబ్ల్యూ), ఏజెన్సీ ఫ్రాంచైజ్ డీ డెవలప్‌మెంట్(ఏఎఫ్‌డీ), ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్(ఏఐఐబీ) మొదలైన బహుళ ఏజెన్సీల నుంచి నిధుల సమీకరణ అవసరాల కోసం ఈ జనరల్ కన్సల్టెంట్స్ కృషి చెయ్యనున్నారు. నిధుల ఏజెన్సీల నుంచి వచ్చే అభ్యంతరాల విషయంలోనూ ప్రాజెక్టు వ్యయం, నిధుల సేకరణ, నిర్మాణ నాణ్యత మొదలైన అంశాల్లో తలెత్తే సమస్యలు పరిష్కరించడంలోనూ ఈపీసీ ప్రాతిపదికన కన్సల్టెంట్స్ నియమిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

### 2026 నాటికి పట్టాలెక్కితే..

మెట్రో ప్రాజెక్టు మొదటి దశ పనులను 2026 నాటికి పట్టాలెక్కించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. మెట్రో రైలు ప్రాజెక్టును భవిష్యత్తు అవసరాలు, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని మెట్రో ట్రాక్‌ల నిర్మాణాన్ని చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. విశాఖ మెట్రో మొదటి దశలో.. స్టీల్‌ప్లాంటు నుంచి కొమ్మాది కూడలి వరకు 34.40 కిలోమీటర్లలో 29 స్టేషన్లు ఉండనున్నాయి. గురుద్వార నుంచి పాత పోస్టాఫీసు వరకు 5.07 కిలోమీటర్లలో 6 స్టేషన్లు, తాటిచెట్లపాలెం నుంచి చినవాల్తేరుకు 6.75 కిలోమీటర్లలో 7 స్టేషన్లు ఉంటాయి. తొలి దశ ప్రాజెక్టు పూర్తయితే రోజు 16 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే అవకాశం ఉంటుంది. వీరి ద్వారా ఏడాదికి రూ.590 కోట్లు ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు. డీపీఆర్ ప్రకారం.. 2051 నాటికి ప్రయాణికుల సంఖ్య 50 వేలకు చేరుతుందని తద్వారా ఆదాయం రూ.7,287 కోట్లకు పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మెట్రోలో రెండు, మూడు ప్రాంతాలను కలుపుతూ ఐదు చోట్ల సమీకృత స్టేషన్లు నిర్మించనున్నారు. అలాగే సోలార్ గ్రిడ్ ద్వారా సాధారణ అవసరాలకు విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. విశాఖపట్నం మెట్రో స్మార్ట్ టెక్నాలజీతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తుంది. ఈ మెట్రోను భోగాపురం ఎయిర్‌పోర్ట్ వరకు విస్తరించాలని ప్లాన్ చేస్తున్నారు.

### మెట్రో ప్రాజెక్టుకు అవసరమైన భూమి వివరాలు:

నాలుగు కారిడార్లకు అవసరమైన భూమి- 118.86 ఎకరాలు
ప్రైవేట్ భూమి- 11.7 ఎకరాలు
ప్రభుత్వ భూమి- 106.66 ఎకరాలు
కారిడార్-1కి అవసరమైన
ప్రభుత్వ భూమి-78.94 ఎకరాలు
ప్రైవేట్ భూమి-7.08 ఎకరాలు
కారిడార్-2 కి అవసరమైన
ప్రభుత్వ భూమి- 1.36 ఎకరాలు
ప్రైవేట్ భూమి- 2.97 ఎకరాలు
కారిడార్-3కి అవసరమైన
ప్రభుత్వ భూమి- 7.41 ఎకరాలు
ప్రైవేట్ భూమి- 0.90 ఎకరాలు
కారిడార్-4కి అవసరమైన
ప్రభుత్వ భూమి- 18.95 ఎకరాలు
ప్రైవేట్ వేట్ భూమి- 0.75 ఎకరాలు.

## ఏడుగురు అధికారులు సస్పెన్షన్

రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఈ ఘటనకు బాధ్యుడైన కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ బ్లాక్ లిస్టులో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఏపీ టీడీసీ డిప్యూటీ ఈఈ ఏబీవీఎల్ఆర్ స్వామిని రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అదే విధంగా సింహాచలం ఈవో కే సుబ్బారావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఈ.ఈ శ్రీనివాస్ ను, జె .ఈ కే.బాబ్జి ని, డిప్యూటీ ఈఈ కేఎస్ఎన్ మూర్తిని సస్పెండ్ చేసింది. ఏపీటీడీసీ ఏఈ పి.మదన్మోహన్ ను, ఏపీ డి సి. ఈ .ఈ రమణను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇది ఇలా ఉండగా ఈ .ఈ జి శ్రీనివాసరావు , ఏపీ డి సి ఈ .ఈ కె.రమణ పై క్రిమినల్ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం: మేయర్



**విశాఖపట్నం, మే 6,మేజర్ న్యూస్:** క్రీడలకు విశాఖ నగరం ఎంతో అనుకూలమైన దని, క్రీడల అభివృద్ధికి జీవీఎంసీ సహకారం ఎల్ల ప్పుడూ ఉంటుందని, క్రీడాకారులకు, క్రీడలకు తన సంపూర్ణ ప్రోత్సాహం అందిస్తానని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం పెందుర్తి లోని మేయర్ స్వగృహంలో విశాఖ నగరానికి చెందిన 13 సంవత్సరాల అంతర్జాతీయ క్రీడాకారిణి శ్రీ సాహితి రోలర్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించినందుకు మేయర్ ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరం క్రీడలకు ఎంతో అనుకూలమైనదని ఎంతోమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో వారి ప్రతిభను చాటుకున్నారని అలాగే శ్రీసాహితి రోలర్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిందని కొనియాడారు. ఇంత ఘనత సాధించి ప్రతిభ కనబరిచిన శ్రీసాహితి కు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని, జీవీఎంసీ తరఫున సహాయ సహకారాలు క్రీడలకు అందిస్తానని,విద్యార్థులు నగరంలో ఉన్న క్రీడా సదుపాయాలను వినియోగించుకొని క్రీడల్లో రాణించి విశాఖ నగర కీర్తిని మరింత పెంచి నగరానికి ఘనతను సాధించి మంచి పేరు ప్రతిష్టలను తేవాలని తెలిపారు.

## మధ్యతరగతికి అపార్టుమెంట్‌లు: వీఎంఆర్డీఏ




**విశాఖపట్నం, మే 6,మేజర్ న్యూస్:** మధ్యతరగతి కుటుంబాల సొంత ఇంటి కలలను తీర్చడానికి అన్ని సౌకర్యాలతో కూడిన ఎంఐజి బడ్జెట్ హౌసింగ్ అపార్ట్‌మెంట్‌లను విశాఖపట్నంలో అభివృద్ధి చేసే దిశగా వీఎంఆర్డీఏ అడుగులు వేస్తోందని, ఈ సందర్భముగా కొనుగోలుదారుల నుండి వారి యొక్క ప్రాధాన్యతలను మరియు ఏ ప్రాంతాలలో నిర్మించాలో తెలుసుకొనుటకు వారినుండి ఆసక్తి వ్యక్తీకరణ సర్వే చేపడుతున్నామని, వారి సూచనలు మరియు సలహాలు మెరుగైన సౌకర్యాలను దోహద పడతాయని చైర్పర్సన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్. విశ్వనాథన్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. దీని నిమిత్తం క్యూఆర్ కోడ్ తో కూడిన ప్రకటన బోర్డులను వీఎంఆర్డీఏకి చెందిన అన్ని పర్యాటక ప్రాంతాల్లో, పార్కుల్లో, వాణిజ్య సముదాయాల్లో మరియు విశాఖ నగరంలోని అన్ని ప్రముఖ సందర్శనా స్థలాల్లో ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని చెప్పారు.




## వర్ధమాన్ పరిశ్రమలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి, సిఐటియు



అచ్యుతాపురం మే 5 మేజర్ న్యూస్.. పరిశ్రమ గేటు వద్ద కార్మికులతో నిరసన కార్యక్రమం కార్మికులు సిఐటియు చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము, మండల కన్వీనర్ కె. సోమనాయుడు మాట్లాడుతూఅధి స్తాన్ లో వర్ధమాన్ పరిశ్రమలో వేతనాలు పెంచకుండా 12 సంవత్సరాలుగా శ్రమ దోపిడికి గురి చేస్తుందని యాజమాన్యం రాకేష్ వినీత్ కార్మికుల్ని వేధింపులు గురిచేస్తున్న యాజమాన్యపై చర్యలు తీసుకోవాలని, ఓటి చేసిన కార్మికులకు భోజనం, చార్జీలు వంటి సదుపాయాలు కల్పించాలని, సెలవులు ,ఉద్యోగ భద్రత, నెలకు రెండు గంటలు పర్మిషన్, స్కూల్ పిల్లలకు బ్యాగులు , స్కాలర్ షిప్ లు, యూనిఫామ్ మెటర్నిటీ లీవులు తదితర న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని లేదంటే కార్మికులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్ ఈ జెడ్ పరిశ్రమల యాజమాన్యాలకు సమ్మె నోటీసులు ,సిఐటియు



అచ్చుతాపురం మే 5 మేజర్ న్యూస్..ఈనెల 20వ తేదీన లేబర్ కోడ్ లు రద్దు ,కనీస వేతనాలు అమలు కొరకు మే 20న దేశవ్యాప్త సమ్మె లో ఎస్సీ జడ్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని, అధిష్టాన్, పిల్ కింగ్టన్ ,విన్ విన్ , పోకర్ణ పరిశ్రమ యాజమాన్యాలకు సిఐటియు సమ్మె నోటీసులు అందజేయడం జరిగింది. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు తెచ్చింది వీటిని రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ,ఈ సమ్మె లేబర్ కోడ్ లు అడ్డుకోవడం కార్మికుల కర్తవ్యం అని లేబర్ కోడ్ లు అమల్లోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు చట్టాలు వర్తించని కార్మికులందరూ బానిసత్వంలోకి నెట్టబడతారు అందుకోసం 20వ తేదీన జరిగే సమ్మెలో అఖిలభారత కార్మికులు ,రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము, సిఐటియు అచ్చుతాపురం మండల కన్వీనర్ కె .సోము నాయుడు సిఐటియు నాయకులు బ్రహ్మాజీ పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు




అచ్యుతాపురం మే 5 మేజర్ న్యూస్. స్థానిక గ్రంథాలయంలో సోమవారం ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా విజ్ఞాన వేసవి శిబిరాలకు హాజరైన పిల్లలకు ముఖ్య అతిథిగా ఉపాధ్యాయులు మారిశెట్టి వెంకట అప్పారావు పిల్లలకు ఆంగ్ల వ్యాకరణం నందు మెలకువలను కార్యచరణ ఆధారిత అభ్యాసం ద్వారా నేర్పించారు. చిన్నారులకు ఆంగ్లముపై కొట్టు సాధించుటకు ఈ విధానం బాగా ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో లైబ్రరీ అధికారి డి కోటేశ్వరరావు పాల్గొన్నారు

# ప్రతి నెల జిల్లా సమీక్షా మండలి సమావేశం

**నియోజకవర్గం యూనిట్ గా అభివృద్ధికి ప్రణాళిక**

**ప్రజాప్రతినిధులు సూచనలు, సలహాలు అమలు చేయాలి**

**సమ్మర్ ఏక్షను ప్లాన్ పై సమావేశంలో చర్చ**

**జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర**



అనకాపల్లి ప్రతినిధి, మే 5, మేజర్ న్యూస్:

అభివృద్ధిలో జిల్లాను రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలుపుటకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషిచేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా మండలి సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రతి జిల్లాను యూనిట్ గా తీసుకుని అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అందుకు గాను ప్రణాళికలను తయారుచేయాలని తెలిపారు. వేసవిలో తాగు నీటి సమస్యలు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.చోడవరం షుగర్ ఫాక్టరీ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రిని కలవడం జరుగుతుందని, డిస్టిలరీ ఏర్పాటుకు కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ప్రజాప్రతినిదుల సూచనలు, సలహాలను అధికారులు అమలు చేయాలని తెలిపారు. నియోజకవర్గాలలో జరుగు పనులను శాసనసభ్యులకు తెలియజేయాలని, వారిని సమన్వయం చేసుకుంటూ అభివృద్ధిసాధించాలని తెలిపారు.శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జిల్లా సమీక్షా మండలి సమావేశంలో ప్రతిసారి కొన్ని అంశాలపై ప్రత్యేకంగా చర్చించాలని తెలిపారు. పంచాయతీలకు సరఫరా చేస్తున్న వస్తువులు మార్కెట్ రేటు కంటే ఎక్కువగా ఉన్నాయని, సర్పంచ్ లు నేరుగా వారికి కావలసిన వస్తువులు కొనుక్కొనేలా అవకాశమివ్వాలని తెలిపారు.వెహికల్ ఫిట్ నెస్ సెంటరు సబ్బవరంలో ఏర్పాటుచేయడం వలన నర్సీపట్నం పరిసర ప్రాంత ప్రజలు యిబ్బందులు ఎదుర్కొంటున్నారని, నర్సీపట్నం లో కూడా వెహికల్ ఫిట్ నెస్ ఏర్పాటుచేయాలని కోరుతున్నానని అన్నారు.శాసనమండలి సభ్యులు బొత్ససత్యనారాయణ మాట్లాడుతూ గోవాడ చక్కెర కర్మాగారం రైతులకు వెంటనే బకాయిలు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు, కార్మికులకు కలిపి సుమారు 40 కోట్లు బకాయిలు ఉన్నాయని వెంటనే నిధులు విడుదల చేయాలని తెలిపారు. ఉపాధి హామీ శ్రామికులకు మార్చి 31 నుండి కూలిపనులు డబ్బులు బకాయిలు ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని కోరారు. మినరల్ ఫండు అన్ని మండలాలకు సమానంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గ్రామీణ నియోజకవర్గాలకు అదికంగా నిధులు విడుదల చేయాలని కోరారు. జిల్లాలో మందులు సప్లయి స్టోరు ఏర్పాటుచేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రసూతి వైద్యులు వారానికి ఒక రోజు సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైవాడ నీటి ప్రోజెక్టు కు అత్యవసరంగా నిధుల కేటాయించవలసి ఉందని, సిడబ్ల్యుసి, నేషనల్ సేఫ్టీ బృందంకూడా ప్రోజేక్టు నిర్వహణపై నివేదిక యిచ్చాయని, ఫైనాన్స్ డిపార్టుమెంటు వారి వలన ఆగిపోయిందని వెంటనే నిదులు మంజూరుచేసి ప్రోజెక్టుకుకాపాడాలని తెలిపారు. మాడుగులకు ఆర్.టి.సి. బస్సుల సక్రమంగా నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో సుజల స్రవంతి పథకం నకు భూసేకరణ జరుగుచున్నదని, దానిగూర్చి ప్రజాప్రతినిధులకు తెలియజేయలేదని ముందుగా తెలియజేస్తే ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా వారిని ముందుగా సమాయత్తం చేస్తామని తెలిపారు. గోవాడ చక్కెర కర్మాగారాన్ని ఇధనాల్ ఉత్పత్తికి గాని, డిస్టిలరీగా గాని మార్పు చేయాలని ముఖ్యమంత్రి వారిని కోరామని, దానిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆసుపత్రులలో సిబ్బందిని నియమించాలని కోరారు. శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ అనకాపల్లి ఎన్.టి.ఆర్. ఆసుపత్రిలో ప్రసూతి వార్డులో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ వేపాడచిరంజీవిరావు మాట్లాడుతూ రెవిన్యూ, పోలీసశాఖ లకు సంబంధించిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన విషయాలను, తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మూడు లక్షల యాబది వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. స్థానిక యువతకు పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పించుటకు వారికి నైపుణ్యశిక్షణ అందించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి సభ్యులు బొత్ససత్యనారాయణ, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, వేపాడచిరంజీవిరావు, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయకుమార్, కె.ఎస్.ఎన్.రాజు, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, వేపాడచిరంజీవిరావు, జివియంసి మేయరు పి. శ్రీనివాసరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు గండి బాబ్జి, మల్ల సురేంద్ర, బత్తుల తాతయ్య బాబు, పి.వి.జి కుమార్, ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

**పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై**

## సకాలంలో చర్యలు తీసుకోవాలి

**అర్జీల పరిష్కారం పై సిబ్బందికి శిక్షణ అందించాలి**

**జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్**



అనకాపల్లి ప్రతినిధి, మే,5, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చే అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని, అర్జీకి సరైన వివరణతో సమాధానం యివ్వాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో ప్రజల నుండి తీసుకున్న అర్జీల పరిష్కారం గూర్చి సంబంధిత జిల్లా అధికారులు, నియోజకవర్గ మరియు మండల ప్రత్యేక అధికారులకు ఆదేశాలు జారీచేసారు. పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలపై జిల్లా కలెక్టరు శాఖల వారీగా సమీక్షచేసారు. అర్జీల పరిష్కార ప్రక్రియపై ప్రతి శాఖ అధికారులు, సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, అర్జీలో తెలిపిన సమస్యకు సంబంధించి వివరణ స్పష్టంగా తెలపాలని, అర్జీదారునికి సమస్య పరిష్కారం గూర్చి అర్ధమయ్యేవిధంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ మున్సిపల్ కార్మికులు 20 న దేశవ్యాప్త సమ్మె



గాజువాక, ఏప్రిల్ 5 ,మేజర్ న్యూస్ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లు పరిష్కారానికి దేశ వ్యాప్త సమ్మె తో పాటు స్థానిక డిమాండ్లు పరిష్కారానికై 22 తేదీ వరకు సమ్మె నిర్వహిస్తున్నామని తెలుపుతూ సమ్మె నోటీసు జివిఎంసి జోనల్ కమిషనర్ కు, ఏ ఎం ఓ హెచ్ కిరణ్ కుమార్ ద్వారా అందజేశారు. సోమవారం నాడు జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గాజువాక జోన్ కమిటీ జనరల్ కార్యదర్శి గొలగాని అప్పారావు ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ కిరణ్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ దేశవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఈనెల 20 తేదీ నుంచి 23 వరకు సమ్మె చేయనున్నామని అదేవిధంగా స్థానిక డిమాండ్లు, సేఫ్టీ పరికరాలు, పనిముట్లు, సరఫరా చెయ్యాలని, రిటైర్మెంట్, డెత్ కార్మికుల కుటుంబం వారికి ఉపాధి అవకాశం కల్పించాలని, ఇన్కమ్ టాక్స్ సొమ్ము, ఆప్కాస్ వర్కర్స్ మిస్సింగ్ జీతాలు, డైలీ వేజ్ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని, తదితర సమస్యలపై సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క నాగరాజు, సోమాదుల గణేష్, పద్మ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాన్ని వినియోగించుకోవాలి



**తెర్లాం మే 5 (మేజర్ న్యూస్):** స్థానిక గ్రంథా లయం లో ఏర్పాటు చేసిన వేసవిజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్విని చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధ రావు సూచించారు సోమవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాల అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేసవిజ్ఞాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే ఈ సందర్భంగా ఎంఈఓ త్రినాధరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం విధిగా చేయాలన్నారు. తద్వారా లోకజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని నింపుతుందన్నారు . వేసవి సెలవుల్లో ఎండలో తిరగకుండా లేనిపోని వ్యవహారాలపై దృష్టి సారించకుండా గ్రంథాలయానికి రావాలని ఆయన మరోసారి విద్యార్థులకు సూచించారు అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లెక్కలు ఉపాధ్యాయులు సిహెచ్ నాగేశ్వరరావు విద్యార్థులకు కావలసిన విజ్ఞానం కోసం జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాలను సవివరంగా అందించారు .అదేవిధంగా క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె. విస్సు పలురకాల సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో వారితోపాటు పాఠకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన




**బాడంగి, మే 5 (మేజర్ న్యూస్):** మండలంలోని గజరాయునివలస గ్రామానికి చెందిన నల్ల అప్పలనాయుడు 30-11-2024న పొలంలో పనుల సందర్భంగా జరిగిన విద్యుత్ ప్రమాదంలో బాధాకరంగా మృతిచెందారు. ఈ విషాద ఘటనను స్థానిక ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబీనాయన) సంబంధిత మంత్రికి వివరించి, విద్యుత్ శాఖ ద్వారా పరిహారం అందించేందుకు నిరంతరం కృషి చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం మృతుడి కుటుంబానికి రూ.5,00,000/- మొత్తాన్ని ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. గతంలో ఇలాంటి పరిహారాలు అందడానికి సంవత్సరాలు పట్టిన సందర్భాలు ఉన్నప్పటికీ, బేబీనాయన చొరవతో చాలా తక్కువ సమయంలో ఆర్థిక సహాయం మంజూరు కావడం గర్వకారణంగా విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తెంటు రవిబాబు, పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ, ఎంపిటిసి పాలవలస గౌరు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ్, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కర్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి లచ్చుపతుల సత్యం, గ్రామ సర్పంచ్ మూడడ్ల సత్యం, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, డిప్యూటీ డీఈ భాను నాయుడు గారు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ పరిహారం రైతు కుటుంబానికి ఊరట కలిగించే అంశమని ప్రతి ఒక్కరూ అభిప్రాయపడ్డారు.

## స్థలాన్ని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు



**రామభద్రపురం, మే 5 మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పోలీసు క్వార్టర్కు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు హెచ్చరించారు. సోమవారం ఆ స్థలాన్ని పరిశీలించారు. 2002లో ఈ పోలీసు క్వార్టర్స్కు ఎకరా 28 సెంట్లు భూమి కేటాయించారు. అయితే ఈ స్థలంలో అప్పటి నుంచి ఎటువం టి నిర్మాణాలు జరగకపోవడంతో మళ్లీ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వే చేయించారు. ఈ సర్వేలో కొంత స్థలం ఆక్రమణకు గురైనట్లు సర్వేయర్లు గుర్తించారు. దీనిపై రెవెన్యూ అధికారులతో మాట్లాడి స్థలంలో ఆక్రమణలు తొలగించడానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆర్. అప్పారావు పాల్గొన్నారు.

## సతివాడ రామాలయానికి రూ.50 వేల విరాళం



**నెల్లిమర్ల, మే 5, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండలం సతివాడ రామాలయానికి ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు రూ.50 వేలు విరాళం అందించారు. భోగాపురం మండలం పోలిపల్లిలో ఆలయ కమిటీ సభ్యులకు కర్రోతు ఈ మొత్తాన్ని సోమవారం అందించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని కర్రోతు సూచించారు. ఆధ్యాత్మక చింతనతోనే ప్రశాంతత లభిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ శ్రీను, రెల్లి వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో అధిక పంట దిగుబడి



**బాడంగి, మే 5, మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చు అని ఎంపీడీవో ఎన్. రామకృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ పరిరక్షణ స్రవంతి ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను స్టాల్ ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అమ్మకాలు జరిపారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ ఫలితాలు ఉత్పత్తులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ వ్యవస్థ ద్వారా ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా తగ్గడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు. ఆహార భద్రత, ఆరోగ్య పరిరక్షణ కూడా ఇందులో కీలక పాత్ర వహిస్తాయన్నారు.,రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించడమే లక్ష్యంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆయన చెప్పారు. రైతులలో మేలు మార్పు కోసం ఈ విధమైన ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు.




# అరటి పంటలకు ప్రకృతి ప్రళయం





### భారీ ఈదురుగాళ్లకు దెబ్బతిన్న అరటి పంటలు

### చేతికందాల్సిన పంటలు పోవడంతో లబోదిబోమంటున్నా రైతులు

**పూసపాటిరేగ, మే 5, మేజర్ న్యూస్:** మండలంలో గత మూడు రోజులుగా గీచిన భారీ ఈదురుగాళ్లకు అప్పుడే పురుడు పోసుకున్న అరటి పంటలు తుడిచి పెట్టకపోవడంతో రైతులకు గుండె కోతనే మిగిల్చినట్లయింది. మొత్తం 200 ఎకరాల్లో వేసిన అరటి పంటకు ఈదురు గాల్లో ఫలితంగా హరిత పంట మొత్తం తుడిచిపెట్టుకుపోవడంతో రైతుల లబోదిబోమంటున్నారు. మండలంలోని వ్యవసాయం ప్రధాన పంట కాగా తర్వాత ఉద్యానవన పంటగా అరటి పంటను అధిక మంది రైతులు సాగు చేస్తుంటారు. ముందుగా పెట్టుబడుల కింద అప్పులు చేసి ఎకరాకు రూ. 80 వేల నుంచి రూ లక్ష వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు ప్రకృతి కన్నెర్ర చేయడంతో చేతికందాల్సిన అరటి పంట అంతా ప్రకృతి విలయానికి కకావికలం కావడంతో రైతులు పెట్టిన పెట్టుబడి అంతా బూడిదలో పోసిన పన్నీరు అయినట్లు అయింది.

ముఖ్యంగా ఈ సీజన్ లో పెళ్లిళ్లు శుభకార్యాలు ఎక్కువగా ఉండటంతో ఆరటికీ మంచి గిరాకీ లభిస్తోంది. ఒక్కో గెలకు పది నుంచి 12 పేడల వరకు ఏపుగా వచ్చే అరటి గెలలకు భారీ ఈదురుగాళ్లకు సర్వనాశనం కావడంతో రైతులు బోరున విలపిస్తున్నారు. పడిపోయిన అరటి బోధలకు కూడా వాటిని తొలగించేందుకు అధిక పెట్టుబడి అవుతుందని రైతులు దిగులు చెందుతున్నారు. అరటిపంట వలన నెల నెల ఆదాయం వస్తుందన్న తరుణంలో ప్రకృతి బీభత్సానికి కుదేలైన అరటి పంటకు ప్రభుత్వమే ఆదుకొని పంట నష్ట పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## కొవ్వాడ సిగలో 'కోట్ల' అభివృద్ధి పరుగులు



**పూసపాటిరేగ, మే 5,మేజర్ న్యూస్:** అభివృద్ధి తారక మంత్రంగా ఆ పంచాయతీ అన్ని మరుగుళ్ళకి సదుపాయాల్లోనూ పరుగులు తీస్తోంది. ఒకప్పుడు కనీస సదుపాయాలు లేని కొవ్వాడ పంచాయతీకి జనసేన యువనేత, ప్రస్తుత సర్పంచ్ కోట్ల రఘు అటు సంక్షేమంలోనూ వీటో అభివృద్ధి కార్యక్రమాల్లోనూ తన సొంత సొమ్మును వెచ్చించి తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. పదేళ్ల కిందట తాగునీరు గాని,ఎవరైనా చనిపోతే స్మశానానికి తీసుకు వెళ్లేందుకు కనీసం రహదారి సౌకర్యం కూడా ఉండేది కాదు. అటువంటి కొవ్వాడ పంచాయతీలో తన సొంత సొమ్ము దాదాపు రూ30 లక్షల వరకు వెచ్చించి హరిజనులతో పాటు దేవాంగులు, మిగిలిన కులాల వారికి మూడు రుద్ర భూములను నిర్మించడమే కాకుండా వాటిని సుంద్రీకరణగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నారు. ఒక్కో రుద్ర భూమికి రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్థలాలను కేటాయించి ఒక్కో రుద్రభూమికి ట్రాక్టర్ల మట్టిని యాంత్రికరణ పరికరాలతో చదును చేయడమే కాకుండా వాటి చుట్టూ ఫెన్సింగ్ పోల్స్,విద్యుత్ సౌకర్యం తాగునీరు, ఎల్ఈడి దీపాలు, స్నానపు గదులతో పాటు రుద్ర భూమి ప్రదేశాల్లో కూర్చోనేందుకు విశ్రాంతి సిమెంట్ సోపాలు వంటి చర్యలకు శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా రుద్ర భూములకు వెళ్లే రహదారులను విశాలంగా తీర్చిదిద్దడమే కాకుండా అడుగడుగునా మొక్కలు నాటే విధంగా చర్యలు చేపడుతున్నారు. రుద్రభూమి సమీపంలో ఉన్న పురాతన శివలింగాలు వర్షానికి తడుస్తూ ఎండలకు ఎండుతూ రుద్రునికి ఎటువంటి ఆలనా పాలనా ఉండేది కాదు. అటువంటి పురాతన శివాలయానికి అధినాతన హంగులతో కూడిన షెల్టర్లను ఏర్పాటు చేయడమే కాకుండా భక్తులు ఎక్కువగా దర్శించుకునే విధంగా ప్రత్యేక సదుపాయాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇతర పంచాయతీలకు కనెక్టివిటీ ఉండే విధంగా రహదారులను అనుసంధానం చేయడంతో పాటు రహదారులకు ఇరువైపులా ప్రయాణాలు విశ్రాంతి తీసుకునేందుకు ప్రత్యేక సిమెంటు సోపాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఇరువైపులా ఆహ్లాదకరమైన మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ కోట్ల రకు స్పష్టం చేశారు. పంచాయతీని రాష్ట్రంలోనే మోడల్ పంచాయతీగా తయారు చేయడమే తన ముందున్న లక్ష్యమని ఈ సందర్భంగా కోట్ల తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు .




## తహసీల్దార్ ను కలసిన
# దళిత మహాసభ సభ్యులు



కొత్తూరు, మే 5, మేజర్‌న్యూస్: కొత్తూరు తహసీల్దార్ గా బాధ్యతలుచేపట్టిన కోప్పల బాలకృష్ణ ను సోమవారం మండల దళిత మహాసభ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజలకు నిస్పక్షపాతం గా సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బాలకృష్ణ ను దళిత మహాసభ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో దళిత మహాసభ అధ్యక్షులు టి తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి పడాల నాగభూషణరవు,బొడ్డుపల్లి రామకృష్ణ, వడమ శ్రీనివాసరావు, రిటైర్డ్ యం ఇ ఓ బి శ్రీనివాసరావు, జమ్మయ్య, సర్పంచ్ నాసు బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ను పరామర్శించిన
# ఇరు పార్టీల జిల్లా అధ్యక్షులు



కొత్తూరు, మే 5, మేజర్‌న్యూస్: కొత్తూరు మండల కేంద్రం లో సుధీర్ఘ కాలం గా పని చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కలిశెట్టి వెంకటరమణ మూర్తి ని శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణను సోమవారం వేర్వేరుగా పరామర్శించారు. వెంకటరమణ సతీమణి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందడం తో ఇద్దరు ఆధ్యక్షులు వేర్వేరుగా మన్యం జిల్లా భామిని మండలం బిల్లుమడ వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలు చిత్ర పటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనారోగ్య కారణాలు అడిగి తెలుసు కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు వెంట కొత్తూరు మండల బీజేపీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, జిల్లా కార్యదర్శి వి ప్రసాదరావు,పాతపట్నం మండల పార్టీ అధ్యక్షులు పడాల షణ్ముఖ రావు, బూత్ కమిటీ అధ్యక్షులు పల్ల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 9 న మెగా జాబ్ మేళా...



నరసన్నపేట మే 5 మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 9వ తేదీన మేగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని నియోజకవర్గంలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సుమారు 12 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరవుతున్న ఈ జాబ్ మేళాకు 10వ తరగతి నుండి డిగ్రీ, బి.టెక్, డిప్లమా, ఐటిఐ పూర్తి చేసుకుని నిరుద్యోగులుగా ఉన్న అభ్యర్థులు 9వ తేదీ శుక్రవారం 9 గంటల నుండి ఐదు గంటల వరకు నిర్వహించే మౌఖిక పరీక్షలకు హాజరై ఉద్యోగాలు పొందేందుకు సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారు వివరాలకు 9949900672,9493290012 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చు...

# తాగునీటి సమస్యలు పరిష్కరించండి



పాతపట్నం,మే 5 మేజర్‌న్యూస్: ఇంటికి దీపం ఇల్లాలు అని స్త్రీ లేనిదే జననం లేదు అని స్త్రీలు వారి త్యాగాలతోనూ వారి సాహసాలతో ను ప్రశంసలు పొంది స్త్రీని పవిత్రంగా ఆరాధించే ఈ పవిత్ర భారత దేశంలో మానవ సమాజాని కే జన్మనిచ్చిన మాతృమూర్తులు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము అని ఆ సమస్యను శాశ్వతముగా పరిష్కరిం చాలని కార్యాలయాలకు వచ్చి అభ్యర్థించి నా కనీసం పట్టించుకోలేదని అది అత్యంత బాధాకరమైన విషయము అని స్రీ సమాజానికే తీవ్ర అవమానంగా భావించవలసి వస్తుంది అని ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని జిల్లా కేంద్రంలో . పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం మరియు పాతపట్నం మేజర్ పంచాయితీ కేంద్రంలో ఉన్న బాలాజీ నగర్. 2 వ వీధిలో త్రాగునీరు సరఫరా ఉన్నప్పటికీ కూడా అదే వీధిలో నే ఉన్న ఎత్తయిన ప్రాంతంలో త్రాగునీరు అందక ఆ ప్రాంతంలో నివసిస్తున్న అందుకు ప్రస్తుతం ఎన్నికల నిబంధన అమలులో ఉన్నందున ఆ సమస్య పరిష్కారం సాధ్యం కాదని ఎన్నికల తరువాతను పరిష్కరించడం జరుగుతుంది అని వారు హామీ ఇచ్చారు అని అందుకు నేను ఈ సమస్య ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఇదివరకే ప్రారంభించిన ఆ కార్యక్రమం ద్వారానే త్రాగునీరు ఇవ్వాలని లేదా ప్రస్తుతం అది సాధ్యం కాకపోతే వాహనాల ద్వారా అయినా త్రాగునీరు ఇవ్వాలని కో రి నా అందుకు వారు అంగీకరించనందున ఇదే విషయాన్ని స్థానిక సంబంధిత అధికారులకు అదేవిధంగా డి ఎల్ పి ఓ డిపిఓ గారి కార్యాలయ ఏవో కూడా వారి వారి కార్యాలయాలకు వెళ్లి కోరడం జరిగింది అందుకు వారు ప్రస్తుతం ఉన్న కార్యక్రమం ద్వారా త్రాగునీరు ఇవ్వడం ఎన్నికల నిబంధనలోనికి రావని ప్రజలకు త్రాగునీరు ఇవ్వవలసిన బాధ్యత మనది అని ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున ఏదో ఒక విధంగా అయినా త్రాగునీరు ఇవ్వాలని వారంతా ఆదేశించి నా పంచాయతీ సెక్రటరీ కనీసం స్పందించనందున ఆ ప్రాంత మహిళలతో కలిసి ఇదే విషయమై మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నా ఫిర్యాదు మేరకు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి శాశ్వత పరిష్కారం కోసం ఆ ప్రాంతంలోనే ఒక బోరు బావిని తవ్వి నీరు ఇవ్వడం కోసం సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో అంచనాల నివేదికను తయారుచేసి ఇవ్వడం జరిగింది ఆ నివేదికను మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి మరియు పంచాయతీ సెక్రటరీ గారికి కూడా ఇవ్వడం జరిగింది అందుకు పంచాయతీ నుండి రెండు లక్షల రూపాయలు మరియు మండల పరిషత్ నుండి మూడు లక్షల రూపాయల వ్యయముతో ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం జరుగుతుంది అని వారు హామీ ఇచ్చి ఇంతకాలం అవుతున్నప్పటికీ కూడా వారు తీసుకునే చర్యలు ఏమీ లేవు అని అది వారి బాధ్యతారాహిత్యానికి ఒక నిదర్శనముగా భావించవలసి వస్తుంది అని అన్నారు ప్రస్తుతం భయంకరమైన ఈ వేసవిలో అదే వీధిలో ఉన్న ఈ సమస్యతో పాటు పాతపట్నంలోని అనేక ప్రాంతాలలో త్రాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉన్నారు అని అందువలన బాలాజీ నగర్. 2 వ వీధి లో ఉన్న ఈ త్రాగునీటి సమస్యతో పాటు పాతపట్నంలో అనేక ప్రాంతాలలో ఉన్న ఈ త్రాగునీరు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరడం జరిగింది అందుకు వారు ఈ సమస్య పరిష్కారం కోసం ఆ కార్యక్రమానికి హాజరైన ఆర్డబ్ల్యూఎస్ సూప రెం డెంట్ ఇంజనీర్ వారి కి ఆదేశించడం జరిగింది అందుకు వారు బాలాజీ నగర్ రెండవ వీధిలో ఉన్న ఈ సమస్యను త్వరలోనే పరిష్కరించడం జరుగుతుంది అని అదేవిధంగా ఉద్దానం ప్రాజెక్టు ద్వారా పాతపట్నం కి ఉన్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం జరుగుతుంది అని హామీ ఇస్తూ ఇదే విషయమై ఆర్డబ్ల్యూఎస్ డి ఈ గారికి మరియు జేఈ గారికి కూడా ఆదేశించడం జరిగింది అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మరియు సమాజ సేవకుడు బి నారాయణమూర్తి అన్నారు.

## మహానాడు సభను విజయవంతం చెయ్యండి
### -ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట మే 5 మేజర్ న్యూస్ : శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి నరసన్నపేట నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, క్లస్టర్, బూత్, ఇన్చార్జిలతో క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రాత్రి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి పునః ప్రారంభ సభలో పాల్గొని విజవంతం చేసిన పార్టీ కుటుంబ సభ్యులకు, రైతు లకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ సంస్థగత ఎన్నికలు సకా లంలో పూర్తి చెయ్యాలని సూచించారు.పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ పటిష్టతకు నియోజకవర్గ, మండల,గ్రామ స్థాయిలో చెయ్యవలసిన అభివృద్ధి కార్యక్రమలపై నాయ కులు కార్యాచరణ రూపొందించుకోవాలని, పార్టీ ఆదేశాలు మేరకు నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన పార్టీ గ్రామ స్థాయి నిర్వహణ పని తీరు పై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు కె ఎస్ ఎస్ 93% ఇప్పటివరకు పూర్తి చేసూకోవడం జరిగిందని త్వరలోనే 100% పూర్తిచేసు కోవడం జరుగుతుందని అన్నారు. పార్టీ సంస్థగత ఎన్నికల్లో భాగంగ ముందుగా గ్రామ స్థాయి కమిటీలు పూర్తిచేసూకోవలసిందిగా పార్టీ నాయ కులకు సూచించారు.ప్రతిష్టాత్మకంగా టీడీపీ పార్టీ 27,28,29తేదీల్లో నిర్వహిస్తున్న మహానాడు సభలో పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో క్లస్టర్ఇంచార్జు, మిరియాపల్లివెంకటప్పలనాయుడు , బైరి భాస్కర్ రావు , రొనంకి కృష్ణం నాయుడు,గొద్దు చిట్టిబాబు , బగ్గు గోవింద రావు , వెలమల రాజేంద్ర ,ధర్మాన తేజ్ కుమార్ , కత్తిరి వెంకటరమణ , సురవరపు తిరుపతి ,మరియు యూనిట్ ఇంచార్జు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై
# ఏపీటీఎఫ్ (257) ధర్నా



నరసన్నపేట మే 5 మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 257 ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు సోమవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ, ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులను నిర్వహించాలని, 1 నుండి 5వ తరగతి వరకు ఏర్పాటు చేస్తున్న మోడల్ ప్రాథమిక పాఠశాలను, ప్రాథమిక పాఠశాలలను కొనసాగించాలని, ప్రాథమికోన్నత పాఠశాలలో 4 నుండి 6 స్కూల్ అసిస్టెంట్లు పోస్టులు మంజూరు చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా కనీసం రెండు ఎస్జిటి పోస్టుల నియమించాలని, రాష్ట్రమంతటా ఏకరీతిలో సీనియారిటీ జాబితా రూపొందించాలని, జాతీయ విద్యా విధానము విద్య హక్కు చట్టం అనుసరించి ప్రతి పాఠశాలలోనూ మాతృభాష మాధ్యమంలో పాఠశాల నిర్వహించాలని, సిపిఎస్ జిపిఎస్ విధానాలను రద్దు చేయాలని, 2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వ 57 మెమోను అమలు చేయాలని, 12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించి, మధ్యంతర భృతి ప్రకటించాలని, ఉద్యోగులకు చెల్లించవలసిన పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, 11వ పిఆర్సి లో ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేస్తూ ఏపీటీఎఫ్ 257 ప్రతినిధులు చింతాడ ధర్మారావు, రువ్వ నరసింహులు, కె. గురునాధరావు, పి. నరసింహులు, ఎం. జగదీష్, సి.హెచ్. వెంకటేశ్వరరావు లతో కూడిన ప్రతినిధి బృందం స్థానిక తాహసిల్దార్ టీ సత్యనారాయణ, ఎంపీడీవో బి మధుసూదనరావుకు వినతి పత్రం అందజేశారు.

## అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్






**విశాఖపట్నం , మే 5, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను వెంటనే ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ, వినతులు స్వీకరించారు. అధికారులతో పి జి ఆర్ ఎస్ నిర్వహణపై సమీక్ష సమావేశం... జిల్లాకలెక్టర్ పిజిఆర్ఎస్ నిర్వహణ మరియు స్వర్ణాంధ్ర లక్ష సాధన, పి4 సర్వే, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం, ఐటీ శాఖ మాత్యులు నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎం ఓ కార్యాలయం నుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించిన అనంతరం రీ ఓపెన్ అయినట్లయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. పరిష్కరించిన అర్జీదారుల వద్దకు వెళ్లి వారి యొక్క ఫీడ్ బ్యాక్ ను సేకరించి మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ కలెక్షన్ రిపోర్ట్ నందు నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ అదేశించారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం గోడపత్రికలను మరియు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారు తేదీ 5-5-25 నుండి 31-5-2025 వరకు నిర్వహించే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నకు సంబంధించి గోడ పత్రికను జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ లతో కలసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆవిష్కరించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 225 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 81 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 14, జీవీఎంసీ సంబంధించి 79 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 51 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

## ఎవరీ రాంబాబు ! ఏమిటీ రుబాబు .! పీఆర్టీయు లీడరట.. ఏం పీకలేరట ..!

- **పాఠశాలలోని పచ్చటి చెట్టుపై గొడ్డలిపోటు**
- **ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుని నిర్వాకం**
- **యూనియన్ పేరుచెప్పి రుబాబు చేస్తున్న రాంబాబు**
- **టీచర్ పై చర్యలకు సర్పంచ్ ప్రతినిధి డిమాండ్**
- **వత్తాసు పలికేలా విద్యాశాఖ అధికారుల తీరు .!**



**మెరకముడిదాం మే మేజర్ న్యూస్:** పచ్చదనం- పర్యా వరణం పై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన ఓ ఉపాధ్యాయుడు, ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని పచ్చని చెట్టుపై గొడ్డలిపోటు వేయించిన దారుణ ఉదంతం మెరకముడిదాం మండలంలోని చెల్లాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శనివారం చోటుచేసుకుంది. పంక్షన్ కు వచ్చే చుట్టాలుకు భోజనాలు పెట్టేందుకు స్థానిక ఉపాధ్యాయుడు అల్తి. రాంబాబు చేసిన ఈ నిర్వాకం స్థానికంగానే కాకుండా మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. టీచర్ నిర్వాకంపై తక్షణమే విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాల్సిన మండల విద్యాశాఖ అధికారి ఎం . చంద్ర శేఖర్ విచారణ చేయకపోగా జీ హుజూర్ అంటూ అడ్డు వస్తే ఉన్న చెట్లను కూడా నరుక్కోమని సలహా ఇచ్చారట. ఆయన చర్యను సమర్థించే లా ఎం ఈ ఓ మౌనం వహించడం పై ఆయన పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కినుక వహిస్తున్న ఎంఈఓ మండలం లో గౌరవ ఉపాధ్యాయలకు సూచనలు , సలహాలు ఇవ్వ వలసిన ఆ ఎంఈఓ ఏ మేసేజ్ ఇవ్వ దలుచుకున్నారో ! ఆ ఎంఈఓ కే తెలియాలి. ఈ మొత్తం వ్యవహారంలో స్థానిక ప్రధానోపాధ్యా యుడు ముత్యాల నాయుడుకు, మండల విద్యా శాఖాధికారి పాత్ర కీలకం. ఈ చెట్టు నరికించే కార్యక్రమం లో భాగస్వామ్యం ఉందని చెట్టు నరికి వేసిన టీచర్ నుండే బహిరంగ వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. నీవు యూనియన్ నాయకుడు వి కనుక ఒక చెట్టేకాదు, పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లన్నీ తీయించి వేసినా నీకేమి కాదని ఇంటికి వెళ్లి వీరు భరోసా కూడా ఇచ్చారని తెలిసింది. ఈ భరోసాతోనే స్టేట్ యూనియన్ నాయకుడు నని పేరు చెప్పుకొని రామ మందిరం ప్రతిష్ట కు వచ్చే బందువులు బోజనాలు వంట కోసం నీడని ఇచ్చే పచ్చని చెట్టును నరికేసి అక్కడ వంట కార్య క్రమాలు చేపట్టిన టీచర్ రాంబాబు పైనా, అందుకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుదు ముత్యాల నాయుడు పైనా, మండల విధ్యా శాఖాధికారి ఎం.చంద్ర శేఖర్ పైనా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ. డి ఈ ఓ చీపురుపల్లి వారికి, జిల్లా విద్యా శాఖాధికారి విజయనగరం వారికి, ఆర్ జె డి వారికి ఇది వరకే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై అధికారులు తాత్సారం చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కిమిడి. కళా వెంకట్రావు వారి దృష్టికి తీసుకు వెళతానని సర్పంచ్, అల్తి. లక్ష్మీ నరసమ్మ, సర్పంచ్ ప్రతినిధి మాజీ సర్పంచ్ రెడ్డి.వరం తెలిపారు. అధికారులు భాద్యుల పై చర్యలు తీసుకోకుంటే ఈ సమస్యను ఎంత వరకైనా తీసుకువెళ్లి బాధ్యులైన ప్రధానోపాధ్యా యుడును, మండల విద్యాశాఖాధికారి ని, పాఠశాల ఆవరణలో పచ్చని చెట్టును నరికేసిన టీచర్‌ను ప్రజా క్షేత్రంలో నిలబెడతామని సర్పంచ్, సర్పంచ్ ప్రతినిధి మాజీ సర్పంచ్ రెడ్డి.వరం తెలియజేశారు. ఈ విషయంలో అధికారులు తాత్సారం చేస్తే, పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే రాష్ట్ర విద్యాశాఖా మంత్రి వర్యులు నారా.లోకేష్ గానిని కలిసి పిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తెలియ జేశారు.

### ఎంఈఓ చంద్రశేఖర్ వివరణ

పాఠశాల ఆవరణలో కారణం లేకుండా అకారణంగా పచ్చని చెట్టును నరికేసిన ఉదంతం పై మేజర్ న్యూస్ వివరణ కోరగా, ఎం ఈ ఓ ఈ విదంగా సమాధనం ఇచ్చారు. చెట్టును నరకడం వాస్తవమేనని అన్నారు. పిర్యాదు అందిన రెండు రోజులకు తాను వెళ్లి పరిశీలించగా పాఠశాల ఆవరణలో చెట్టు నరికిన దృశ్యాలు కనబడ్డాయన్నారు. ప్రస్తుతానికి ఇంతకన్నా ఎక్కువ చెప్పలేనని సమాధానం దాటవేశారు.

## టేబుల్ టెన్నిస్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ



**బొబ్బిలి,మే 5: మేజర్ న్యూస్:** స్థానిక సంస్థానం ఉన్నత పాఠశాల ఏవీ హాల్లో సోమవారం జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించడం జరిగినది. ఇందులో జూనియర్స్ సీనియర్స్ రెండు విభాగాల్లో నిర్వహించి విజేతలకు మొమెంటుస్ కూడా ఇవ్వడం జరిగినది. మొత్తం ఈ యొక్క టోర్నమెంట్ను స్థానిక మాజీ మంత్రివర్యులు సుజనాయన సౌజన్యంతో సంస్థాన్ హైస్కూల ప్రధానోపాధ్యాయులు సునీత మేడం, వ్యాయామ ఉపాధ్యాయులు జలగం శ్రీనివాస్,పిడి ప్రభాకర్ సహాయ సహకారాలతో ఈ టోర్నమెంటు నిర్వహించడం జరిగినది. ఈ టోర్నమెంట్లో పూర్వపు సీనియర్ క్రీడాకారులు ఆల్ ఇండియా యూనివర్సిటీలో పాల్గొన్న బద్రి, విజయ్, సత్యనారాయణ ముప్పాల హరి, కంది శ్రీనివాసరావు, రాంబాబు ధనుంజయ, సాయి రమేష్, పద్మ,మంగళ గౌరీ వంటి క్రీడాకారులు కూడా సీనియర్స్ పాల్గొని ఈ టోర్నమెంట్ ని విజయవంతం చేశారు. అలాగే జూనియర్స్ విభాగంలో కొట్టెక్కి, విజయనగరం, సాలూరు, స్థానిక సంస్థానం పాఠశాల నెలిమర్ల జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు 25 మంది పాల్గొన్నారు విజేతలకి బహుమతి ప్రధానం కూడా చేయడం జరిగినది. అలాగే వారికి క్రీడా దుస్తులు మేనేజ్మెంట్ వారు అందించడం జరిగినది. ఈ యొక్క టోర్నమెంట్లో స్థానిక నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయులు అలాగే వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి నల్ల వెంకట్ నాయుడు అలాగే సాఫ్ట్బాల్ సెక్రటరీ విజయ్ గారు బాల్ బ్యాడ్మింటన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఏబీసీ నాయుడు రాజీవ్ అరుణ్ కుమార్ మురళి వ్యాయామ ఉపాధ్యాయులు కూడా పాల్గొని ఆద్యంతం కూడా సహాయ సహకారాలు అందించి ఈ యొక్క టోర్నమెంటు సక్సెస్ఫుల్గా జరగడానికి కృషి చేశారు. ఈ టోర్నమెంట్ విచ్చేసిన క్రీడాకారులకు మధ్యాహ్న భోజనమొస్తుంది రిఫ్రెష్మెంట్స్ అన్నీ కూడా ప్రైజులతో సహా సుజయనయన గారి సౌజన్యంతో జరిగి ఈ యొక్క టోర్నమెంట్ ని దిగ్విజయంగా జరిపించడానికి స్థానిక సంస్థల స్కూలు సిబ్బంది అంతమంది కూడా కృషి చేశారు

## తాలూకా కేంద్రాల్లో నిరసన ప్రదర్శన



**పాలకొండ, మే 5, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు పాత తాలూకా కేంద్రాల్లో నిరసన ప్రదర్శన చేసి అనంతరం పాలకొండ తహశీల్దార్ బాలమురళీకృష్ణ కి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకొండ మండల ఎపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శాసపు వాసుదేవరావు, గోగుల సూర్యనారాయణ, వీరఘట్టం ప్రధాన కార్యదర్శి ఆర్. ధనంజయరావు, బూర్జ మండల ప్రధాన కార్యదర్శి గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు బివి రమణ , ఏపీటీఎఫ్ నాయకులు టి ఉమామహేశ్వరరావు, ఎ. నాగరాజు, జి రామ్మోహన్ రావు ,రమేష్, చంటిబాబు, కె. వెంకటరమణ, జి రవికుమార్ , ఎస్వీ రమణమూర్తి, జి. వెంకటరావు జె.కామరాజు, కె. గడ్డయ్య, ఎం కనక త్రినాధ, పి వెంకటరమణ లు పాల్గొన్నారు.

## పాలకొండ నగర పంచాయతీ చైర్మన్‌గా మల్లేశ్వరి



**పాలకొండ, మే 5, మేజర్ న్యూస్ :** పాలకొండ నగర పంచాయతీ చైర్మన్ గా రెండవ వార్డు కౌన్సిలర్ ఆకుల మల్లేశ్వరి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మల్లేశ్వరిని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పుష్పగుచ్చాం అందించి అభినందించారు. పల్ల కొండల రావు, పాలకొండ ఎంపిపి బొమ్మాలి భాను,కౌన్సిలర్ గంగునాయుడు,ఆడపా బాబ్జి, బిజెపి నాయుకులు టంకాల దుర్గారావు,కమీషనర్ రత్నరాజు, సిబ్బంది ఆమె కు అభినందనలు తెలియజేశారు.

# సులభతరంగా భక్తులకు దాడితల్లి అమ్మవారి దర్శనాలు

- **300 మందితో పోలీసు బందోబస్తు**
- **సీసీ కెమెరాలు, డ్రోన్లతో పర్యవేక్షణ**
- **విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**





**విజయనగరం , మే 5, (మేజర్ న్యూస్) :** 300మంది పోలీసులతో శ్రీ దాడితల్లి అమ్మవారి పండగకు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ ముకుల్ జిందాల్ తెలిపారు. ఈ మేరకు సోమవారం బొబ్బిలి దాడి తల్లి అమ్మవారి పండుగ సందర్భంగా బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి, పట్టణ సిఐ కె సతీష్ కుమార్ తో కలిసి పండుగ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం శ్రీ దాడితల్లి ఆలయం, వనం గుడి వద్ద బందోబస్తు ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించారు. ఆలయం వద్ద ఐరన్ బ్యారికేడ్స్ ను పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. సిరిమాను తిరిగే ప్రాంతాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు సహాయం చర్యలు తీసుకోవాలన్నారు. బొబ్బిలి పట్టణంలో ఈ నెల 5, 6 తేదీల్లో జరిగే శ్రీ దాడితల్లి అమ్మవారి పండగ నజావుగా, ఎటువంటి అవాంఛనీయ జరగకుండాను, భక్తులు సులువుగా అమ్మవారిని దర్శించుకొనే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. గొల్లపల్లిలోని శ్రీ దాడితల్లి అమ్మవారి వనం గుడి, ప్రధాన ఆలయాలను, సిరిమాను ఏర్పాట్లును జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ శ్రీ దాడితల్లి అమ్మవారి పండగలో ఎటువంటి అల్లర్లు జరగకుండా, పండగను శాంతియుతంగా నిర్వహించేందుకు 300మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

బందోబస్తును రెండు షిఫ్టుల్లో ఏర్పాటు చేసి, భక్తులు సులువుగా అమ్మవారిని దర్శించుకొనే విధంగా చర్యలు చేపట్టామన్నారు. పండగ రోజుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో 90 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా, వాహనాల రెగ్యులేషను, ట్రాఫిక్, భక్తుల రద్దీని రెండు డ్రోన్స్ తో పర్యవేక్షిస్తామన్నారు. పండగ బందోబస్తును బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి పర్యవేక్షిస్తారన్నారు. వాహనదారులకు, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బొబ్బిలి ఏఎం సి జంక్షన్ నుండి కృష్ణాపురం మీదుగా వాహనాలను మళ్లిస్తామని, అదే విధంగా రాజాం, తెర్లాం నుండి బొబ్బిలి వైపు వచ్చే వాహనాలను పిరిడీ జంక్షన్ నుండి కృష్ణాపురం ఏఎంసీ జంక్షన్ మీదుగా బొబ్బిలి పట్టణంకు అనుమతిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. అనంతరం, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గొల్లపల్లి లోని శ్రీ దాడితల్లి అమ్మవారి ప్రధాన ఆలయం, వనం గుడిలను సందర్శించి, భక్తుల క్యూ లైన్స్, బందోబస్తు ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించారు. భక్తుల క్యూ లైన్స్ కోసం ఏర్పాటు చేస్తున్న బ్యారికేడ్లు పటిష్టంగా వేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. సిరిమాను తయారీ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించి, సిరిమాను తిరిగే సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖాధికారుల సహాయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య, బొబ్బిలి ఇన్స్పెక్టరు కే.సతీష్ కుమార్, బొబ్బిలి రూరల్ ఇన్స్పెక్టరు కే.నారాయణరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి



**సీతానగరం మే 5 మేజర్ న్యూస్:** మండలంలోని బల్లకృష్ణపురం గ్రామంలో సోమవారం ఉదయం బోత్స రమణమ్మ (75) అనే వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది, సీతానగరం పోలీసులు అందించిన వివరాల ప్రకారం . రమణమ్మ అనే వృద్ధురాలు తన కుమార్తె చొంగల లక్ష్మి తో కలిసి ఇంట్లో నివాసం ఉంటున్నారు. మృతురాలు ఇల్లు చిన్నది అవ్వడం దానికి తోడు ఎలుకలు ఇబ్బంది ఉండటంతో కుమార్తె గడిచిన 20 రోజులుగా రాత్రుల్లో తల్లి తో పాటు భోజనం చేసి అనంతరం తల్లిని ఒంటరిగా విడిచిపెట్టి వేరే ఇంట్లో నిద్రించడానికి వెళ్తుంది. అదే విధంగా ఆదివారం రోజున రమణమ్మ ఒంటిరిగా ఇంట్లో నిద్రించింది తెల్లవారితే సోమవారం ఉదయం లక్ష్మీ తన ఇంటికి వచ్చి తల్లి ని లేపగా విగతజీవిగా పడి ఉన్నట్లు గమనించి బోరును ఏడుస్తూ చుట్టూ ప్రక్కల వారుకి చెప్పడం జరిగింది. రవణమ్మకు తన మెడ నొప్పి నివారణ కోసం మెడకు బెల్టు కట్టుకొని నిద్రించడం అలవాటు ఉంది. తన తల్లి సాధారణ మరణం అని కుమార్తె లక్ష్మి భావించింది. దహన సంస్కరణకు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తుండగా మెడ . చెక్కిల పై కమిలి ఉండడంతో ఎవరో తన తల్లిని హత్య చేసి ఉంటారని అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలిసులు రంగ ప్రవేశం చేసి.సీఐ గోవిందా ఆధ్వర్యంలో ఇన్చార్జి ఎస్సై నీలకంఠం. ఏఎస్ఐ శ్రీనివాసు తోపాటు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ ఆధారాలతో సేకరించి దర్యాప్తు నిర్వహించారు. రమణమ్మ మృతి దేహాన్ని పార్వతీపురం ఏరియా ఆసుపత్రి పోస్టు మార్టం కు తరలించారు. ఈ సంఘటనపై సీతానగరం పోలిసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

## కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభం



**ఆరిలోవ, మే 5, మేజర్ న్యూస్:** జీవీఎంసీ, 13 వవార్డు, ఆరిలోవ లాస్ట్ బస్టాప్ వద్ద గల జీవీఎంసీ కళ్యాణ మండపంలో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదుగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీడీపి రాష్ట్ర నాయకులు ఒమ్మి సన్యాసి రావు , వార్డ్ అధ్యక్షులు పొత్రకండ ధర్మారావు , ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్ ,టీడీపీ క్లస్టర్ ఇంచార్జి తురకపూడి బాలస్వామి , మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి , ఉమెన్ రైట్స్ ఎస్ సెల్ కన్వీనర్ పారిపిల్లి రామారావు , విశాఖ తూర్పు ఎస్సీ సెల్ అధ్యక్షులు నూకరాజు , వార్డు బీసీ సెల్ అధ్యక్షులు వడిశెల శ్రీను , యూనిట్ ఇంచార్జ్ సంజీవరావు రావు , మసాబత్తుల శ్రీను , బూత్ ఇంచార్జి లు కర్రి మణి , తురకపూడి మోహన్ , కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తోటపల్లి పరిసరాల్లో ఏనుగులు సంచారం




**గరుగుబిల్లి, మే5, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి గ్రామ సమీపంలో సోమవారం ఏనుగులు సంచరిస్తున్నాయి. సుంకి పరిసర ప్రాంతాల్లో సంచరించిన ఏనుగులు సోమవారం తోటపల్లి పరిసరాల్లోని అరటి తోటల్లో సంచరిస్తుండడంతో పరిసర గ్రామాల ప్రజలు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. జి ఎం వలస, కొమరాడ మండలాల్లో సంచరించిన ఏనుగులు గడిచిన కొద్ది రోజుల క్రితం మండల పరిధిలోని సుంకి గ్రామ సమీపంలోకి ప్రవేశించాయి. ఈ మేరకు సుంకి, సంతోష పురం,గ్రామ పరిసరాల్లో సంచరించిన ఏనుగులు గుంపు ప్రస్తుతం తోటపల్లి పరిసరాల్లో ఏనుగులు సంచరిస్తుండడంతో తోటపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఏనుగులు గుంపును తరలించేందు కు అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఆశాల సమస్యల పరిష్కరించాలి



**బొబ్బిలి,మే 5: మేజర్ న్యూస్:** ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, డిమాండ్స్ సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు మే 20 జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొంటారని బొబ్బిలి పి.పి. యూనిట్ డాక్టర్ గారికి ఇవ్వడం జరిగింది. అని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లంక శాంతమ్మ తెలియజేశారు. కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించాలని ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరియు అనారోగ్యంతో ఆశా వర్కర్లు అర్ధరాంతంగా చనిపోతున్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్స్ కు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుచున్నాము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్స్ సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 జరుగుతున్న సమ్మెలో మేము పాల్గొంటామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మీసాల లక్ష్మి, మాలతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## 18న శ్రీ దుర్గ మాంబ అమ్మవారి జాతర



**విశాఖపట్నం,మే 5: మేజర్ న్యూస్:** శ్రీ దుర్గమాంబ అమ్మవారి జాతర మహోత్సవం ఈ నెల 18 వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త అప్పా రావు తెలియజేశారు. మే 23వ తేదీన అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కైలాసపురం రోడ్డు శాంతినగర్ లో వేంచేసిన శ్రీ దుర్గ మాంబ అమ్మవారు 16 గ్రామాల ఇల వేల్పుగా పూజలు అందుకుంటున్నారని చెప్పారు. ఆ రోజు తెల్లారుజామునే అమ్మ వారికి పసుపు కుంకుమలతో విశేషాలు ప్రారంభ మవుతాయన్నారు. సాయంత్రం అమ్మ వారికి ఘట్టాలు, నేల నృత్యాలు, బాణాసంచాతో భారీ ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రాత్రి జానపద గీతాలు, సినీ సంగీత విభావరి, రేలా రేలా ఇలా ఎన్నో సాంస్కృతి కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన పేర్కొన్నారు అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా ఈనెల 23న అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియ జేశారు. భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు.

## ఉదయ్ కిరణ్‌కు లాప్ ట్యాప్ పంపిణీ



**పార్వతీపురం, మే 5, మేజర్ న్యూస్ :** సాలూరు మండలం, శివరాంపురానికి చెందిన విభిన్న ప్రతిభావంతుడు అల్లు.ఉదయ్ కిరణ్ కు వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా సుమారు రూ: 33 వేలు విలువైన ల్యాప్ ట్యాప్ ను ప్రత్యేక ఉప కలెక్టర్ డా: పి.ధర్మారెడ్డి చేతుల మీదుగా సోమవారం పి.జి.ఆర్.ఎస్. సమావేశ మందిరంలో అందజేశారు. కడప జిల్లా డా:వై.యస్.ఆర్. ఆర్కిటెక్చర్ మరియు ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో మూడవ సంవత్సరం పెయింటింగ్ లో డిగ్రీ చదువుతున్న ఎ.ఉదయ్ కిరణ్ మూగ, చెవుడుతో బాధపడుతు విద్యానభ్యసిస్తున్నాడు. తన చదువుకు, ఉపాధికి ల్యాప్ ట్యాప్ మంజూరు చేయాలని కోరగా, అతనికి సోమవారం ల్యాప్ ట్యాప్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీరామ మూర్తి, వికలాంగుల సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ రమణ తదితరులు పాల్గొన్నా

## కంతపోలమ్మతల్లి గ్రామ దేవతను దర్శించుకొన్న ఎమ్మెల్యే విజయచంద్ర



**సీతానగరం, మే 5, మేజర్ న్యూస్ :** మండలం బగ్గందొరవలస కంతపోలమ్మతల్లి గ్రామ దేవతను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సోమవారం దర్శించుకున్నారు. ఈ గ్రామ దేవత పండగ సందర్భంగా అమ్మవారి ఘటాలను దర్శించుకొని, వాటిలో పండ్లు, పుష్పాలు సమర్పించి పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవత కమిటీకి తన వంతు విరాళంగా రూ. 20,000/- నగదును అందజేశారు. అనంతరం గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు కంకణపల్లి అరవింద తో పాటు, కార్యకర్తలు . నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



**సీతంపేట మే 5 మేజర్ న్యూస్:** సీతంపేట మండలం సీతంపేట లో ఆంధ్రప్రదేశ్-సమగ్రశిక్ష అభియాన్ 212.02 లక్షలు నిధులతో అదనపు వసతుల నిర్మాణా లుకు కే.జీ.బీ.వీ. జూనియర్ కళాశాల లో సోమవారం స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యకు ప్రభుత్వం పెద్ద పీటవేస్తుందని, అలాగే మౌలిక సదుపాయాలకు కోట్ల రూపాయలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే జయ కృష్ణ అన్నారు. ప్రభుత్వం కలిపిస్తున్న సౌకర్యాలును ఉపయోగించుకొని బాలికల ను ఉన్నత రంగాల్లో స్థిరప దేవిదంగా విద్యా బోధన జరగాలని ఉపాధ్యాయు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి , ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్, సీతంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యకుడు సవరతోట మోఖలింగం, సీతంపేట జనసేన పార్టీ మండల అధ్యకుడు మండంగి విశ్వనాథం , ప్రసాద్, బిజెపి నేత జి రమణమ్మ మరియు వివిధ హోదాలో ఉన్న సీతంపేట మండల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఏటీవీ రైడ్స్ పునః ప్రారంభం



**సీతంపేట మే 4 మేజర్ న్యూస్:** సీతంపేట ఐటిడిఎ ఎన్టీఆర్ అడ్వాంచర్ పార్క్ లో ఏటీవీ వాహనాల రైడ్స్ తిరిగి పునః ప్రారంభించబడ్డాయి. గతంలో ఉన్న వాహనాలు మరమ్మతులకు గురి కావడంతో కొంతకాలం ఏటీవీ రైడ్స్ పర్యాటకులకు అందుబాటులో లేదు. ఐటిడిఎ పీవో సి. యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మరలా రెండు కొత్త ఏటీవీ వాహనాలు కొని మరలా పునః ప్రారంభించారు. ఆదివారం నుండి ఈ వాహనాలు పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

## చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: జగన్మోహనరావు



**గరుగుబిల్లి, మే5, మేజర్ న్యూస్:** వ్యాధుల వ్యాప్తిని నిరోధించడంలో, ప్రజారోగ్యాన్ని సంరక్షించడంలో చేతులు పరిశుభ్రత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పార్వతిపురం మన్యం జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు పేర్కొన్నారు. ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్స వం సందర్భంగా మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో వైద్య బృందంతో కలిసి సోమవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు.చేతులు శుభ్రత ప్రాముఖ్యత పై అవగాహన కల్పించి, చేతులు కడిగే పద్ధతులను స్వయంగా చేసి చూపిస్తూ అక్కడ ప్రజలచే చేయించారు. అనంతరం డాక్టర్ జగన్మోహన రావు మాట్లాడుతూ రోజు వారీ పనులతో బిజీగా ఉంటున్న ప్రస్తుత జీవన విధానంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించడం అవసరమని,అందుకు చేతుల పరిశుభ్రత ప్రధానమని తెలిపారు. చేతులు చూడటానికి శుభ్రంగా ఉన్నప్పటికీ కంటికి కనబడని క్రిములు ఉంటాయని,అవి మనల్ని అనారోగ్యానికి గురిచేస్తాయన్నారు.చేతులను సబ్బుతో కడిగేటప్పుడు ఖచ్చితంగా హ్యాండ్ వాష్ పద్ధతులను అవలంబించాలని, అప్పుడే రోగకారక క్రిములు నశిస్తాయన్నారు.ముఖ్యంగా వంటచేసే ముందు,ఆహారం తినే ముందు, కాలకృత్యాల అనంతరం చేతులు కడుక్కోవడం తప్పనిసరి అని అన్నారు.పిల్లలను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.




# అంగరంగ వైభవంగా శ్యామలాంబ అమ్మవారి పండుగలు

## మంత్రి గుమ్మడి సంధ్యారాణి





**పార్వతీపురం /సాలూరు, మే 5, మేజర్ న్యూస్ :** సాలూరులో ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు శ్యామలాంబ తల్లి అమ్మవారి పండుగలు అంగరంగ వైభవంగా జరగాలని రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. శ్యామలాంబ అమ్మవారి పండుగల నిర్వహణపై సోమవారం సాలూరు మునిసిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సమన్వయ సమావేశంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, చైర్ పర్సన్ పి.ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ వి.అప్పల నాయుడుతో కలిసి మంత్రి సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 ఏళ్ల తరువాత జరుగుతున్న గ్రామ దేవత శ్యామలాంబ తల్లి పండుగలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. జాతరకు సుమారు 11లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. జాతర ప్రారంభం నుంచి ముగిసే వరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదని, అందుకు అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పండగ మూడు రోజులు ఎక్కడా విద్యుత్ అంతరాయం ఉండరాదని, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అయినప్పటికీ విద్యుత్ అంతరాయం వస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి తేల్చిచెప్పారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేలా 900 మందితో పటిష్ట బందోబస్తు, బారికేడింగు ఏర్పాట్లుచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అలాగే పండుగల రోజుల్లో కమాండ్ కంట్రోల్ రూమ్,సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర పర్యవేక్షణ వుండాలని, ట్రాఫిక్, వాహనాల పార్కింగుకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మండల ప్రత్యేక అధికారి, ఎంపీడిఓ, తహసీల్దార్, కమిషనర్, పోలీస్ అధికారులు సమన్వయం చేసుకొని కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి, మునిసిపల్ కమిషనర్ సంయుక్తంగా 100 మంది పారిశుధ్య కార్మికులతో అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దామని, అయినప్పటికీ పండగ దృష్ట్యా ఎక్కడైనా గుంతలు ఉంటే పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి అధికారులు గుంతలు లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విశాఖ, విజయనగరంతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా బస్సులను నడపాలని ఆర్.టి.సి అధికారులను మంత్రి ఆదేశించారు. ఆరు రహదారుల గుండా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వాహనాల పార్కింగ్ కు ఐదు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా తాగునీటి వసతి, మరుగుదొడ్లు సదుపాయాలు కల్పించాలని, ముఖ్యంగా పట్టణంలోని 29 వార్డులకు 25వ తేదీ వరకు మంచి నీటి సౌకర్యానికి అంతరాయం లేకుండా చూడాలని మునిసిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విడుదల చేసిన రూ. 2 కోట్ల నిధులతో మంచి నీటి ట్యాంకులు నిర్మాణాలు చేపట్టి ప్రజలకు తాగునీటిని అందించాలని స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా భక్తుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, చలివేంద్రాలు ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలకు తావులేకుండా అగ్నిమాపక అధికారులు, మత్తు పదార్థాలు, పానియాలు విక్రయాలు వంటివి లేకుండా ఎక్సయిజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అన్నారు. అధికారులకు అప్పగించిన బాధ్యత లను సక్రమంగా నిర్వహించి, పండుగలు సజావుగా జరిగేలా కృషిచేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు, ప్రసాదం, మజ్జిగ, పిల్లలకు పాలు, దేవాలయం అలంకరణ తదితర ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆలయ ఈఓను ఆదేశించారు.ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక మాట్లాడుతూ శ్యామలాంబ అమ్మవారి పండుగలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయిస్తామని అన్నారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్, పారిశుధ్యం, భక్తుల కొరకు ప్రత్యేక క్యూ లైన్లు, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లను ఆయా శాఖాధికారులతో సమావేశం ఏర్పాటుచేసి విధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సాలూరు మునిసిపల్ చైర్ పర్సన్ పి.ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ వి.అప్పలనాయుడు, జిల్లా దేవాదాయ శాఖాధికారి ఎస్. రాజారావు, శ్యామలాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ టి. రమేష్, మండల ప్రత్యేక అధికారి శివన్నరాయణ, మునిసిపల్ కమిషనర్ డి.టి.వి.కృష్ణారావు, మండల తహసీల్దార్ ఎన్.వి. రమణ, ఎంపిడీఓ జి.పార్వతి, ఎస్డిపీఓ ఎం.రాంబాబు, జిల్లా ఎక్సయిజ్ అధికారి ఎం.రవి ప్రసాద్, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి బి.చంద్రశేఖర్, జిల్లా విపత్తుల స్పందన అధికారి కె.శ్రీనుబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉపాధి కూలీలు ఆందోళన



**మక్కువ , మే 5, (మేజర్ న్యూస్) :** ఉపాధి హామీ పథకం అధికారుల వ్యవహరిస్తున్న తీరుకు నిరసిస్తూ పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం, ఏ వెంకంపేట గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి సోమవారం నాడు ఆందోళన చేపట్టారు. గత పదిహేను 20 ఏళ్లగా పనిచేస్తున్న వారిని కాదని ఇటీవల కొత్తగా వచ్చిన వికలాంగులు పింఛను పొందుతున్న 60 ఏళ్లు పైబడిన వ్యక్తితో పాటు మరి కొంతమందికి లాగిన్ ఇవ్వడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ మక్కువ ఎంపీడీవో కార్యాలయంలో ఆందోళన చేపట్టారు. గ్రామంలో గల 14 గ్రూపులు ఉండగా.. అందులో రెండు గ్రూపులు మినహా మిగిలిన 12 గ్రూపులకు చెందిన వేతన దారులు సోమవారం ఉదయం 10:30 గంటల సమయంలో ట్రాక్టర్ల పై ఆటోలు పై ఉపాధి పనులు చేస్తున్న ప్రదేశం నుండే ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని తమకు జరుగుతున్న మేటీల వ్యవహారంపై ఆందోళన చేపట్టారు . ఆ సమయంలో ఎంపీడీవో లేకపోవడంతో ఉపాధి హామీ పథకం ఏపీవో శంబంగి ఈశ్వరమ్మ , ఈసీ వెంకటలక్ష్మి కార్యాలయంలో ఉండడంతో వారితో ఉపాధి కూలీలు తీవ్రవాగ్యవాదానికి దిగారు. తామంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఎన్నుకున్న మేటీలను కాదని , కొత్తగా గ్రూపులు ఏర్పాటు చేసిన కొంతమందికి మస్తార్లు వేసేందుకు లాగిన్ ఇవ్వడం వెనక ఆంతర్యం ఏమిటని.? దీని వెనుక ఎవరు ఉన్నారో తమకు ఇక్కడే చెప్పాలని మొండికేసి ఏపీఓతో వాగ్యువాదానికి తలబడ్డారు. కనీస అవగాహన లేని వారికి లాగిన్ ఇవ్వడంతో వారు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగా కష్టపడి పని చేసినప్పటికీ మస్తర్లు సక్రంగా వేయకపోవడంతో తాము నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే.? మీ దిక్కున్న చోట చెప్పు కొండని సదరు వ్యక్తులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. దీనికంతటికి మీరే కారణం అంటూ ఏపీఓన శంబంగి ఈశ్వరమ్మ నిలదీశారు. ఇకమీదట తామే స్వయంగా వచ్చి మస్తర్లు వేయడం జరుగుతుందని ఏపీవో తెలిపినప్పటికీ ఉపాధి కూలీలు శాంతించలేదు. ఇంతలో 11:45 గంటలకు ఎంపీడీవో డిడి స్వరూపురాణి కార్యాలయానికి రావడంతో ఉపాధి కూలీలు తమ సమస్యను ఆమె ముందుంచారు. తమకు జరిగిన అన్యాయంపై ఎంపీడీవో కి ఉపాధి కూలీలు వివరించారు. తమంతా ఏకగ్రీవంగా తీర్మానిం చుకొని మేట్లును ఎన్నుకోవడం జరిగింది. సదరు తీర్మాన పత్రాలు ఏపీఓ కి ఇవ్వడం జరిగిందని ఉపాధి కూలీలు ఎంపీడీవోకి తెలిపారు. అయి నప్పటికీ ఏపీవో కావాలని తమ మేట్లుకు లాగిన్లు ఇవ్వకుండా , తమ గ్రూపులకు సంబంధం లేని వ్యక్తులకు లాగిన్ ఇచ్చి తమని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇందుకు స్పందించిన ఎంపీడీవో సదరు తీర్మాన పత్రాలు తమకు అంద జేయాలని ఏపీవో శంబంగి ఈశ్వరమ్మ కు సూ చించారు. సదరు తీర్మాణ పత్రాలు పరిశీలించిన పిదప నిబంధనల ప్రకారం రెండు రోజుల్లో చర్యలు చేపట్టడం జరుగుతుందని , వారి నుంచి లాగిన్ తీసుకోవడం జరుగు తుందని ఎంపీడీవో హామీ ఇవ్వడంతో ఉపాధి కూలీలు ఆందోళన విరమించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఏ వెంకంపేట ఎంపీటీసీ దొడ్డి సాయిబాబాతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## 127 కిలోల గంజాయి పట్టివేత



**పాచిపెంట,మే 5, మేజర్ న్యూస్ :** పద్మాపురం రెవెన్యూ కార్యదర్శి రామారావు అందించిన సమాచారం మేరకు పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ శుక్రవారం నాడు తన సిబ్బందితో మాటువేసి గంజాయి కొట్టుకున్నారని సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి అక్రమార్కులపై ఉక్కు పాదం మోపడమే పోలీసుల ద్యేయమని హెచ్చరించారు.సోమవారం నాడు ఆయన 5 లక్షల రూపాయలు విలువ చేసే కార్లో పట్టుకున్న 127కిలోల గంజాయిని పత్రికా ముఖంగా చూపించారు. పాచిపెంట మండలం పద్మాపురం పరిసర ప్రాంత రహదారి పరిధిలో ఎస్సై వెంకట సురేష్ తన బృందంతో దాడులు నిర్వహించి పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పట్టుకున్న గంజాయి సుమారు12 లక్షల రూపాయలు విలువ చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో రికార్డు తనిఖీ అనంతరం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అక్రమ రవాణాచేసే వారు ఫేక్ నెంబర్లతో నాలుగు చక్రాల వాహనాలను అక్రమాలకు ఉపయోగిస్తున్నారని తెలియజేశారు. అందిన పూర్తి వివరాలు తో ముద్దాయిలను పట్టుకునే పనిలో పోలీసులు ఉంటారని తెలియజేశారు. పై అక్రమాలు అరికట్టడానికి 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేస్తే తక్షణమే చర్యలు తీసుకొన బడతాయని హామీ ఇచ్చారు. 2025 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుంచి చూసుకుంటే నాలుగు గంజాయి కేసులు నమోదు చేసి 1664 కిలోలు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాలుగు చక్రాల వాహనాలు 7 సీజ్ చేసినట్టు తెలిపారు. పలువురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్టు తెలియజేశారు. త్వరలో వారి ఆస్తులు జప్తు చేసి విధంగా పై అధికారులతో మాట్లాడుతామన్నారు. విధి నిర్వహణలో తనదైన ముద్ర వేసుకుని అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్న పాచిపెంట పోలీసులు సిబ్బంది కి రివార్డుల కోసం జిల్లా ఎస్పీకి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం నుంచి ఎక్కువగా మారకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. పై కేసును పాచిపె%శీ%ట ఎస్సై వెంకట సురేష్ నమోదు చేయగా సాలూరు సీఐ రామకృష్ణ దర్యాప్తు నిర్వహిస్తున్నార. గత మూడు కేసులు మాతమూరు సిక్స్ లైన్ పరిధిలో పట్టుకోవడం జరిగిందని గ్రీన్ ఫీల్డ్ రహదారిపై చెక్పోస్ట్ ఏర్పాటు చేసి అక్రమ రవాణా అరికట్టడానికి ప్రజలు సహకరించాలనికోరారు. ఆయనతోపాటు ఎస్సై వెంకట సురేషు, ఇద్దరూ ట్రైనింగ్ ఎస్సైలు, ఏఎస్ఐ ముసలయ్య, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లు హాజరయ్యారు

## నెల్లిమర్ల నియోజకవర్గానికి అగ్నిమాపక కేంద్రం మంజూరు



**నెల్లిమర్ల, మే 5, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నియోజకవర్గానికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చొరవతో అగ్నిమాపక కేంద్రం మంజూరైంది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నియోజకవర్గ ప్రజల కల సాకారమైంది. డెంకాడ మండలం నాతవలస టోల్ ప్లాజా వద్ద అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. ఇది నియోజకవర్గ ప్రజల ప్రాణాలు, ఆస్తి రక్షణ భద్రతకు ముందడుగు పడిందని చెప్పొచ్చు. ఇప్పటి వరకూ నియోజకవర్గంలోని నెల్లిమర్ల, పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం మండలాలలో ఏ గ్రామంలోనైనా అగ్ని ప్రమాదం జరిగితే విజయనగరం అగ్నిమాపక కేంద్రం నుంచి వాహనం వచ్చేది. దూర గ్రామాలు, పరిశ్రమలలో అగ్నిప్రమాదం జరిగితే వాహనం వెళ్లడం ఆలస్యమై ఆస్తి నష్టం ఎక్కువగా ఉండేది. నియోజకవర్గ ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే లోకం నాగమాధవి హెూంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లి అగ్నిప్రమాద కేంద్రం మంజూరికి కృషి చేశారు. నియోజకవర్గానికి అగ్నిమాపక కేంద్రం మంజూరు కావడం వల్ల స్థానికులు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జగన్నాధపురం గ్రామంలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి



**బొబ్బిలి,మే 5: మేజర్ న్యూస్:** స్వచ్ఛ భారత్ – స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం భాగంగా జగన్నాధపురం గ్రామపంచాయతీ పరిధిలో చెత్త తొలగింపు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి బొద్దల పద్మ ఆధ్వర్యంలో గ్రామ రహదారుల పక్కన చెత్త నిక్షేపణ కుండీలు (డస్ట్ బిన్లు) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడుతూ చెత్తలను వీధులపై వేయకుండా డస్ట్ బిన్ల్లో వేయడం వల్ల గ్రామం శుభ్రంగా ఉంటుంది. మహిళలకు సౌకర్యవంతంగా ఉండేలా ఈ చర్యలు తీసుకున్నాం. జగన్నాధపురాన్ని 'క్లీన్ అండ్ గ్రీన్' గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.అదే విధంగా, విజయనగరం జిల్లాలోని జగన్నాధపురం గ్రామాన్ని ఇతర గ్రామాలకు ఆదర్శంగా (రోల్ మోడల్) గా తీర్చిదిద్దే ఉద్దేశంతో పని చేస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలనే విజ్ఞప్తి చేశారు.ఈ నిర్మాణాలను మండల పరిషత్ అధికారులు పర్యవేక్షించి, త్వరలో ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువస్తారని సర్పంచ్ తెలియజేశారు.

## వ్యాపారవేత్త పాండురంగను పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 5 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం గ్రామనికి చెందిన వ్యాపారవేత్త కింతల పాండురంగ కి యాక్సిడెంట్ అయిందన్న విషయం తెలుసుకొని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సోమవారం వారి ఇంటికి వెళ్లి వారి యొక్క ఆరోగ్యం గురించి తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని, తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం మండల నాయకులు ఉన్నారు.

# రెల్లి ఉప కులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**విజయనగరం టౌన్, మే 5, మేజర్ న్యూస్:** జనాభా లెక్కల ప్రాతిపదికన కాకుండా వెనుక బాటు ఆధారంగా ఎస్సీ గ్రూపు రెల్లి ఉప కులాల వారి కి ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా, 5 శాతం రిజర్వేషన్లు కల్పించితగిన న్యాయం చేయాలని రెల్లి ఎస్సీ గ్రూపు ఉప కులాల జిల్లా అధ్యక్షుడు సోము మురళీ మోహన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ను కోరారు. జనగణన తో పాటు కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని హర్షం వ్యక్తంచేశారు. ఎస్సీ గ్రూపు రెల్లి ఉప కులాల వారి కి ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పై తామంతా ఎన్నో ఆశలు పెట్టుకున్నామని సుమారు 25 లక్షల మంది జనాభా రాష్ట్రంలో ఎస్సీ గ్రూపు రెల్లి ఉప కులాల వారు ఉన్నారని తెలిపారు. రోజు వారీ పండ్లు, కూరగాయలు అమ్ముకునే జీవనం సాగిస్తున్నారు, ఆటో రిక్షా నడుపుతూ చాలీచాలని ఆదాయం తో కుటుంబాలు నెట్టుకుంటూ వస్తున్నారు. అదేవిధంగా పారిశుధ్యం కార్మికులు గా పనిచేస్తున్న విషయం తెలియంది కాదని ఇటువంటి పరిస్థితుల్లో ఎస్సీ గ్రూపు రెల్లి ఉప కులాల వారు ఉన్నత విద్య, ఉపాధి లాంటివి అందుకోలేక పోతున్నారని, రాజకీయంగా ఎటువంటి ఎదుగుదల లేక అభివృద్ధి సంక్షేమ పథకాలు నోచుకోని స్థితిలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా ఒక శాతం కాకుండా వెనుక బాటు ఆధారంగా ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించి ఆదుకోవాలని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ లను కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణన తో పాటు కుల గణన చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. అనంతరం ప్రజావినతుల వేదిక లో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో గంధ్రేటి రామారావు గజపతినగరం నియోజకవర్గం ఎస్సీ రెల్లి ఉప కులాల అధ్యక్షుడు , బొండపల్లి మండల అధ్యక్షుడు గంధ్రేటి మహంకాళి, గజపతినగరం మండల అధ్యక్షుడు, దశమంతుల శ్రీను,దత్తి రాజేరు మండల అధ్యక్షుడు తుపాకులు నాగేంద్ర బాబు , మెంటాడ మండల అధ్యక్షుడు కె బలరాం గంట్యాడ మండల అధ్యక్షుడు వడ్డాది కృష్ణ, సామాదుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు .

## సేంద్రియ ఎరువుల వాడకంతోనే కూరగాయలు సాగుచేయాలి



**రామభద్రపురం, మే 5 మేజర్ న్యూస్:** సేంద్రీయ ఎరువుల వాడకంతోనే వ్యవసాయం సాగుచేయడం వల్ల రైతులకు ఖర్చులు తగ్గి నాణ్యమైన ఉత్పత్తులు వస్తాయని వెలుగు ఏపీఎం కోట్ల అన్నపూర్ణ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం సేంద్రీయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం గ్రీవెన్స్ వద్ద ఇటువంటి స్టాళ్లు ఏర్పాటు చేసి దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఏపీ కమ్యూనిటీ నేచరల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నావ ఎని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్పీవో ఏపీఎం సత్యనారాయణ, ఏపీసీఎంఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ రీడింగ్‌లో మెళకువలు నేర్చుకోవాలి



**రామభద్రపురం, మే 5 మేజర్ న్యూస్:** ఇంగ్లీష్ రీడింగ్లో విద్యార్థులు మెళకువలు నేర్చుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు డోకల రఘురాంనాయుడు సూచిం చారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన తరగతులు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుతోపాటు ఇంగ్లీషుపై కూడా విద్యార్థులు పట్టు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు మానసిక ఉల్లాసంపెంచే క్యారమ్స్, లూడో, వైకుంఠపాళి వంటి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాఖా గ్రంథాలయం లైబ్రేరియన్ సత్యవాణి పాల్గొన్నారు.

## అనుమతులు లేని నిర్మాణాలను ఉపేక్షించం



**విజయనగరం కార్పోరేషన్, మే 5, మేజర్ న్యూస్:** అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించబోమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో ప్రణాళిక సిబ్బంది ఎన్.సి.ఎస్ రోడ్ లో ఉన్న నిర్మాణాన్ని తొలగించి వేశారు. గతంలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా దుకాణ సముదాయాన్ని నిర్మించడంపై వచ్చిన ఫిర్యాదులు నేపథ్యంలో నగరపాలక సంస్థ ప్రణాళిక విభాగం అధికారులు నిర్మాణాన్ని తొలగించాలని నోటీసులు జారీ చేయగా సదరు ఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించారు. అయితే తాజాగా గౌరవ హైకోర్టు నుండి వచ్చిన ఆదేశాల మేరకు కమిషనర్ పల్లి నల్లనయ్య స్పందించారు. దీంతో తక్షణమే సదరు కట్టడాన్ని తొలగించి వేయాలని కమిషనర్ ఆదేశించడంతో దుకాణ సముదాయాన్ని మొత్తం ప్రణాళిక సిబ్బంది కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నూతన నిర్మాణాలకు ప్రభుత్వం సులభతరమైన విధానాలను అవలంభిస్తోందన్నారు. అయినా గాని కొంతమంది అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలను చేపడుతుందన్నారు.ఇటువంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పునరుద్ఘాటించారు. గుర్తింపు పొందిన లైసెన్డ్ టెక్నికల్ పర్సన్స్ సహాయంతో నూతన నిర్మాణాలకు అనుమతులను పొందవచ్చునని తెలిపారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం వల్ల డబ్బులు వృధా అవుతుందని, అలాగే కేసులు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## విద్యార్థులను అభినందించిన ఇన్‌ఛార్జి కలెక్టర్



**విజయనగరం కలెక్టరేట్, మే 5, మేజర్ న్యూస్:** పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనప రిచిన మెరకముడిదాం మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను, ఉపాధ్యాయులను ఇన్ఛార్జ్ కలెక్టర్ ఎస్. సేతు మాధవన్ సోమవారం తమ ఛాంబర్లో అభినందించారు. వారు మరింతగా రాణించి మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పదోతరగతిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను విమాన ప్రయాణం చేయిస్తానని ఇచ్చిన మాట ప్రకారం, గోపన్నవలస జెడ్పి ఉన్నతపాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మరడాన సత్యారావు తమ మాట నిలబెట్టుకున్నారు. ఈ మేరకు జిల్లాలోనే మొదటి స్థానం సాధించిన గర్భాం జెడ్పి పాఠశాల విద్యార్థి సంగరెడ్డి వివేక్ (593), తృతీయ స్థానం సాధించిన బైరిపురం జెడ్పి ఉన్నతపాఠశాల విద్యార్థి తాడేల రేవంత్ (591) తదితరులను విమాన ప్రయాణం చేయించి, ఇన్ఛార్జి కలెక్టర్ వద్దకు తీసుకువచ్చారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ఇన్ఛార్జి కలెక్టర్ అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ఛార్జి డిఈఓ గౌరీశంకరావు, ఉప విద్యాశాఖాధికారి కెవి రమణ, ఎపిసి డాక్టర్ రామారావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ టి.సన్యాసిరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, మరడాన ఈశ్వర్రావు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్‌చంద్రకు ఘన సన్మానం



**సీతానగరం/పార్వతీపురం,మే 5, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో ఎస్.వీ కెన్ ఆర్గనైజేషన్ ఘనంగా సన్మానించింది. ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి పది సంవత్స రాలు అయిన సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్రను ఆర్గనైజేషన్ నిర్వాహకులు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ వి కెన్ ఆర్గనైజేషన్ పదేళ్లు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. ఆర్గనైజేషన్ ద్వారా పేద విద్యార్థులకు బట్టలు, బుక్స్ ఇవ్వడం ఇలాంటి మంచి సేవ కార్యక్రమములు చేపట్టడం ఆనందకరంగా ఉందని ఇలాంటి మంచి సేవకార్యక్రమాలు చేపట్టి మరింత గుర్తింపు తెచ్చుకోవాలని భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## టెన్త్ ప్రత్యేక శిక్షణ తరగతులను పర్యవేక్షించిన ఏపీవో చిన్నబాబు



**సీతంపేట మే 5 మేజర్ న్యూస్:** ఏప్రిల్ నెలలో విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 10వ తరగతి పరీక్షలలో తప్పిన విద్యార్థుల కోసం ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఎ సీతంపేట యశ్వంత్ కుమార్ రెడ్డి ఐఏఎస్ వారి ఆదేశం మేరకు బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల సీతంపేటలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ తరగతులను ఏపీఓ శ్రీ చిన్న బాబు పర్యవేక్షించి తరగతులు జరుగుతున్న తీరును సోమవారం పరిశీలించారు. సూక్ష్మ పరీక్షల నిర్వహణకు తగు సూచనలు ఇచ్చారు .ఈ శిక్షణా తరగతులను చక్కగా సద్వినియోగం చేసుకొని మే 19 నుంచి జరగబోయే పరీక్షల్లో బాగా రాసి ఉత్తీర్ణవ్వాల్సిందిగా ఆకాంక్షించారు వీరితో పాటు ప్రధానోపాధ్యాయులు చందర్రావు వసంతలక్ష్మిలు, విషయన్నిపుణులు ఉన్నారు.

## భామిని కేజీబివి కే అదనపు భవనాలకు రూ.2.55కోట్లు



**సీతంపేట మే 5 మేజర్ న్యూస్:** భామిని మండలం భామినిలో ఆంధ్రప్రదేశ్-సమగ్రశిక్ష ఈ విద్యా సంత్సరంలో 255.50 లక్షలు నిధులతో నూతనంగా అదనపు వసతుల నిర్మాణం కే.జీ.బీ.వీ. జూనియర్ కళాశాల భవనాలుకు పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయక్రిష్ణ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భామిని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మేడిబోయిన జగదీష్ రవినాయుడు ,భూపతి ఆనంద్ ఏ ఎం సి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి ,సీతంపేట మండల ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్ ,భామిని జనసేన నాయకులు కిరణ్ భామిని బీజేపీ నాయకులు తిరుపతి బిడ్డిక ప్రసాద్ గోవింద ,లక్ష్మీపతి నాయుడు ,రాజేశ్ ,ప్రసాద్ , మరియు వివిధ హోదాలో ఉన్న భామిని మండల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే ఎంజీఆర్



మెలియాపుట్టి, మే 5, మేజర్ న్యూస్...

మెలియాపుట్టి మండలం సుందరాడలో శ్రీ ముత్యాలమ్మ తల్లి గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. మొజ్జాడలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంజీఆర్ హాజరై స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయానికి 25 వేలు, అభయాంజనేయ స్వామి ఆలయముకు 15 వేలు మొత్తము రెండు ఆలయాల అభివృద్ధికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు 40 వేల రూపాయలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. ఆయనతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు గ్రామస్తులు ఉన్నారు

# మూడు ఉచిత సిలిండర్ల వాగ్దానాన్ని తుంగలో తొక్కేసిన కూటమి ప్రభుత్వం

పాతపట్నం,మే 5, మేజర్ న్యూస్ :

హామీల పేరుతో ప్రజలను వంచించడంలో కూటమి సర్కారు నేతల నైజం మరోసారి బయటపడిందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారు అన్నారు. వారిని నమ్మి ఓట్లేసిన మహిళల నెత్తిన కుచ్చుటోపీ పెట్టేశారని ఎద్దేవా చేసారు. దీపావళి సందర్భంగా ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ప్రతి ఇంటికీ ఏటా మూడు ఉచిత సిలిండర్ల వాగ్దానాన్ని తుంగలో తొక్కేసింది. గత ఏడాది అక్టోబర్ 29 నుంచి వచ్చే మార్చి 31 వరకు తొలి గ్యాస్ సిలిండర్ను బుక్ చేసుకోవచ్చని పేర్కొంటూ మిగిలిన రెండు ఉచిత సిలిండర్లకు ఎగనామం పెట్టింది. ఈ క్రమంలో ఉదారంగా పథకాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వం ఒక్క సిలిండర్తోనే సరిపుచ్చుతోంది. రాష్ట్రంలో సగటున ఒక్కో కుటుంబం ఏడాదికి ఐదారు సిలిండర్లు వినియోగిస్తోంది. కూటమి ప్రభుత్వం మాత్రం ఒక్క సిలిండర్ ఇచ్చి జీవనం గడిపేయాలని చెబుతుండటం గమనార్హం.మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఆర్థిక సంవత్సరంలో నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఇవ్వాల్సి ఉంది. ఏప్రిల్ నుంచి జూలై మధ్య మొదటి సిలిండర్, ఆగస్టు నుంచి నవంబరు మధ్య రెండవ సిలిండర్, ఇక డిసెంబరు



నుంచి మార్చి మధ్య మూడవ సిలిండర్ ఇవ్వాల్సి ఉంది గత ఏడాది అక్టోబర్ లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించింది. గత మార్చి వరకు ఒక సిలిండర్ మాత్రమే ఉచితంగా వర్తింపజేశారు. అయితే అది కూడా చాలామందికి అందలేదు. అధికారిక నివేదిక ప్రకారం ఉచిత సిలిండర్ పొందేందుకు జిల్లాలో 5.05 లక్షల మంది అర్హులు ఉండగా 4.03 లక్షల మంది మాత్రమే లబ్ధి పొందారు. అర్హులుగా ఉన్నప్పటికీ 1,02,361 మందికి వివిధ కారణాలతో ఉచిత సిలిండర్ అందలేదు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిమహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి అభ్యున్నతికి కృషిచేశారు. కూటమి ప్రభుత్వం, చంద్రబాబు గారు మహిళలను మోసం చేస్తూనే ఉన్నారు. చంద్రబాబు నాయుడు మహిళల ఆగ్రహానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

## పుట్టినరోజు శిక్షణ పేరుతో సుమారు 167 కోటి రూపాయలు కొట్టేయడానికి కూటమినాయకులు స్కెచ్



భీమునిపట్నం, మే 05, మేజర్ న్యూస్: బీసీ మహిళలను అడ్డం పెట్టుకుని కుట్టుమిషన్ల శిక్షణ పేరుతో సుమారు 167 కోట్ల రూపాయలు కొట్టేయడానికి కూటమి నాయకులు స్కెచ్ వేశారని వైస్సార్ సీపీ రాష్ట్ర నాగవంశం విభాగం అధ్యక్షుడు బొడ్డు అప్పల నాయుడు,నాగవంశం కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ ఆరోపించారు. సోమవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో బలహీన వర్గాల మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని కూటమిప్రభుత్వం మభ్యపెట్టి భారీ అవినీతికి తెరలేపిందని తెలిపారు. పేదల పేరుతో తమ అనుచరులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళలకు కుట్టు శిక్షణ ప్రారంభిస్తామని చెప్పిన ప్రభుత్వం శిక్షణ ప్రారంభించకుండా దోపిడీకి మాత్రం సిద్దమైపోయారని విమర్శించారు. ఒక్కో లబ్దిదారునుంచి సుమారు 16700 రూపాయలు కొట్టేయడానికి ప్రణాళికలు రూపొందించారని పేర్కొన్నారు. 67 కంపెనీలు టెండర్లు దాఖలు చేస్తే 56 కంపెనీలను నిర్విద్దంగా తిరస్కరించారని, మిగిలిన తొమ్మిది మందిలో ఫైనాన్స్ బిడ్ తెరవకముందే అనర్హత బూచిచూపించి తిరస్కరించారని తెలిపారు.అన్ని అడ్డంకులు దాటుకుని శ్రీ టెక్నాలజీ అనే కంపెనీ ఎల్ 1గా నిలిచిందని,దోపిడీకి సూత్రదారులు శ్రీ టెక్నాలజీ యాజమాన్యాన్ని బెదిరించి కేవలం ఐదు శాతం పని మాత్రమే అప్పగించి మిగిలిన 95 శాతం ఎల్ 2, ఎల్ 3 లుగా అర్హత సాధించిన కంపెనీలకు (ఒకరే యజమాని) అప్పగించారని తెలిపారు.బీసీ లపేరుచెప్పి కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రజాధనాన్ని కాపాడాలని అప్పలనాయుడు,అప్పల కొండమ్మ డిమాండ్ చేసారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీ పక్షపాతిగా ఎన్నోపథకాలు అమలు చేసి అండగా నిలిచారని,కూటమి ప్రభుత్వం మాత్రం బీసీ ల పేరుతో కోట్లాది రూపాయలు దోచుకోవడానికి సిద్ధమైపోయిందని అప్పలనాయుడు,అప్పల కొండమ్మ విమర్శించారు

# అటు వృధా... ఇటు వ్యద..

### త్రాగునీరు, పారిశుధ్య సమస్యలు..

నరసన్నపేట మే 5 మేజర్ న్యూస్ : నరసన్నపేట మేజర్ పంచాయతీ త్రాగునీరు, పారిశుధ్యం సమస్యతో సతమతం అవుతుంది. అధిక జనాభా కలిగిన నరసన్నపేట మేజర్ పంచాయతీలో పారిశుధ్య సమస్య రోజురోజుకు పెరుగుతుంది. విచ్చలవిడిగా పందుల సంచారముతో ఈ సమస్య తీవ్ర స్థాయికి చేరుకుంది. ఇంటింట చెత్త సేకరణలో లోపం వల్ల వీధులలో చెత్త కుప్పలు చేరుతున్నాయి. వాటి వద్దకు పందులు చేరి పరిసరాలను దుర్గంధ భరితంగా మారుస్తున్నాయి. దీంతోపాటు పట్టణంలో త్రాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రతరం అవుతుంది. మండుతున్న వేసవి ఓవైపు గొంతు ఎండుతున్న ప్రజలు మరోవైపు, త్రాగునీటి సరఫరా లో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల శివారు ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాకు సమస్య ఏర్పడుతుంది. స్థానిక ఇందిరానగర్ వద్ద త్రాగునీటి పైప్ లైన్ విరిగిపోవడంతో గత నాలుగు రోజులుగా రోడ్డు వెంబడి తాగునీరు వృధాగా పోతుంది. స్థానికులకు ఇబ్బందికరంగా మారింది. గాంధీనగర్ ప్రాంతాలలో గత నెల రోజుల నుండి త్రాగునీటి సప్లై లో సమస్య ఉందని, పరిష్కరించడంలో పంచాయితీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇంటింటి చెత్త సేకరణలో కూడా వారంలో రెండు మూడు రోజులు సేకరణ నిలిపి వేస్తున్నారని చెత్త నిలువలతో



దుర్వాసన వెదజల్లుతుందని వీధివాసులు వాపోతున్నారు. సమస్యను మేజర్ పంచాయతీ ఈవో దృష్టికి తీసుకువెళ్లగా త్రాగునీటి సరఫరాలో లోపం ఏర్పడడానికి ప్రధాన కారణం విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వహిస్తున్న పనులు ప్రధాన కారణం అన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది యంత్రాల సహాయంతో భూమి లోపల పనులు నిర్వహించేటప్పుడు త్రాగునీటి పైప్ లైన్ దెబ్బతిని అనేక చోట్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వాటిని మరమ్మత్తులు నిర్వహించేందుకు గ్రామపంచాయతీకి ఆర్థిక భారం ఎక్కువ అవుతుందని, సమస్యను సాధ్యమైనంతవరకు పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు.

# రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు.



కొత్తూరు మే 05(మేజర్ న్యూస్ ) పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో వివిధ రహదారుల అభివృద్ధికి శాసన సభ్యులు మామిడి గోవిందరావు కృషితో నిధులు మంజూరు చేయడం పట్ల కొత్తూరు మండల తెలుగుదేశం నేతలు హర్షం ప్రకటించారు. సోమవారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ

### హర్షం వ్యక్తం చేసిన తెలుగుదేశం నేతలు.

గులుమూరు –నివగాం రహదారికి 2.80కోట్ల రూపాయలు ఆకులతంపర వరకు,శోభనాపురం లింక్ రోడ్ 50 లక్షలు, నివగాం యస్ సి వీధి దగ్గర మారామత్తులకు 39 లక్షలు, గొట్ల భద్ర కడుము నుండి వంశధార నది వరకు గల రోడ్డు కు 25 లక్షలు, కొత్తూరు యస్ సి హాస్టల్ దగ్గర రోడ్డు అభివృద్ధికి 39 లక్షలు, బాలద –హంస రహదారికి అభివృద్ధి కి 1.48 కోట్లు , మంజూరు చేసినట్లు దేశం నేతలు వెల్లడించారు. అదేవిధంగా నియోజకవర్గం వర్గ ప్రధాన కేంద్రం లో ప్రభుత్వ పాల్ టెక్నీకల్ కళాశాల మంజూరు చేసినట్లు వెల్లడించారు. మీడియా సమావేశం లో తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ పొత్తర కొండ మోహనరావు, పి ఎ సి యస్ మాజీ అధ్యక్షులు ఆగతముడి అరుణ్ కుమార్, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ ఆగతముడి మాధవరావు, టి తిరుపతి రావు, నూలు వీర భద్ర స్వామి, మాజీ దేశం అధ్యక్షులు మాతల గాంధీ, వలు రౌతు వెంకటరావు, కుద్దిగాం సర్పంచ్ నెల్లి అచ్చుత రావు, కుంచాల చిన్నారావు, సి హెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక వద్ద బోరు నిర్మాణం



చింతపల్లి మే 5 మేజర్ న్యూస్ :-

చింతపల్లి మండలం లోతుగడ్డ జంక్షన్ గ్రామంలోని స్మశాన వాటిక వద్ద మంచి నీటి బోరు నిర్మాణం చేపట్టినట్లు చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం సర్పంచ్ గోపాల ఆధ్వర్యంలో ఈ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు నిర్మిస్తున్న ఈ మంచి నీటి బోరు ను గ్రామస్తులు ఉప యోగించు కోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాగూర్, గ్రామస్తులు నమ్మి శ్రీను, పిండి రమణ, గొలుసు సురేష్, నక్క రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



డుంబ్రిగుడ, మే 5, మేజర్ న్యూస్:-

మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని ప్రతి ఒక్క విద్యార్థులు గ్రంథాలయాన్ని ఆశ్రయించి వారి యొక్క విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆమె చెప్పారు. విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీకోసం

### ఎంపీడీవో ప్రేమ్ సాగర్..



డుంబ్రిగుడ, మే 5,మేజర్ న్యూస్:-

ప్రజా సమస్యల కోసం మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో సమావేశం మందిరంలో సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. మండల ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న ప్రతి సోమవారం నిర్వహిస్తున్నమీకోసం కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదులు ఇచ్చినట్లయితే సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ముజీబ్, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు శిక్షణా కేంద్రంగా చింతపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం

### రైతు శిక్షణా కేంద్రంగా చింతపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం

చింతపల్లి, మే 5, మేజర్ న్యూస్: అల్లూరి జిల్లా చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని ఉన్నత పర్వత శ్రేణి గిరిజన మండలాల్లో రైతులకు ఉపయోగపడేలా సాంకేతిక శిక్షణా కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నా యని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. సంప్రదాయ పంటలను సంరక్షిస్తూనే గిరిజనులకు అధిక ఆదాయాన్నిచ్చే సంప్రదా యేతర పంటల సాగుకు సంబం ధించి పరిశోధనలు ముమ్మరం చేస్తున్నామన్నారు. ఇటీవల పరిశోధనా స్థానంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు.

**రైతులకు అందుబాటులో వాతావరణ వివరాలు :-**

ఆచార్య ఎన్ జీ. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా గిరిజన రైతులకు వాతావరణ ఆధారిత సలహాలను ఎప్పటికప్పుడు అందిస్తున్నా మన్నారు. దీని కోసం గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకం (జీకేఎంఎస్) అమలు చేస్తున్నామని చెప్పారు. రాబోయే ఐదు రోజుల్లో అల్లూరి జిల్లాలోని అన్ని మండలాల్లో వాతావరణం ఎలా ఉండబోతుందన్న సమాచారాన్ని ఈ కేంద్రం ద్వారా ముందుగానే తెలుసుకుని ఆ వివరాలను రైతులకు అందుబాటులో ఉంచుతున్నా మన్నారు. వాతావరణ వివరాలను ముందుగా తెలుసు కోవడం వల్ల రైతులు వ్యవసాయ పరంగా తగిన ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తాజాగా పరిశోధనా స్థానం ముఖద్వారం వద్ద ఏ రోజు వాతావరణ వివరాలను ఆ రోజే ఎప్పటికప్పుడు డిజిటల్ తెరలద్వారాతెలుసుకునేందుకు తగిన ఏర్పాట్లు



చేశామని వివరించారు.

**సేంద్రియ విధానంలో సాగు :-**

గిరిజన ప్రాంతాల్లో రైతులంతా సేంద్రియ పద్ధతిలోనే వరిసాగు చేపడుతున్నారు. అక్కడక్కడా కొద్ది మంది రైతులు రసాయని క ఎరువులు వినియోగిస్తు న్నారు. అల్లూరి జిల్లా మొత్తాన్ని పూర్తిగా ఆర్గానిక్ జోన్ గా పరిగణించా లన్న కలెక్టర్ ఆదేశాల మేరకు తాము సైతం పరిశోధనా క్షేత్రాల్లో అన్ని రకాల పంట లనూ పూర్తిగా ప్రకృతి, సేంద్రియ విధానంలోనే పండి స్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో రైతులు పండించే వరి పంటను పూర్తిగా సేంద్రియ వరిగా గుర్తిస్తే అదనపు ఆదా యం సమకూరు తుందని పేర్కొన్నారు. దీనికి అవసర మైన చర్యలు వ్యవసాయశాఖ లు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో మరో శాస్త్రవేత్త డాక్టర్ హుస్సేన్ రెడ్డి, ఆదర్శ రైతు వండలం బాలయ్య తదితరు లు పాల్గొన్నారు

## ఉచితంగా గిరిజనులకు కంటి శస్త్ర చికిత్సలు



డుంబ్రిగుడ, మే 5,మేజర్ న్యూస్:-

ప్రపంచ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో మండలంలోని కొర్రాయి పంచాయితీ బొందుగూడ గ్రామ గిరిజనులకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని సర్పంచ్ కొమ్ములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 23వ తేదీన ప్రపంచ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారని, కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న కొంతమంది గిరిజనులకు కంటిచూపు శస్త్ర చికిత్స అవసరమైన వారికి నేడు ప్రపంచ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో ఉచితంగా సుమారు పదిమంది గిరిజనులకు కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ఉచితంగా బస్సులో పంపిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సమితి నియోజకవర్గ చైర్మన్, ప్రపంచ మానవ హక్కుల జిల్లా కన్వీనర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## వరహాలక్ష్మీ నరసింహా స్వామి విగ్రహా ప్రతిష్ట

### కార్యక్రమానికి ఎమ్మెల్యే గోవిందరావు, జిల్లా అధ్యక్షులు కలమటకు ఆహ్వానం.





కొత్తూరు మే 05(మేజర్ న్యూస్) కొత్తూరు మండలం మహాసింగి గ్రామంలో ఈ నెల 8న జరగనున్న వరహా లక్ష్మీ నరసింహా స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకట రమణకు ఆహ్వాన పత్రికలు అందజేసినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షురాలు గోగుల మాధవి భర్త వర ప్రసాద నాయుడు తెలియ జేశారు. కార్యక్రమానికి హాజరై స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ప్రసాద నాయుడు కోరారు.

# మర్రి కామయ్యకు ఘన నివాళి

అరకులోయ,మే 5,మేజర్ న్యూస్:స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసి ఉద్యమకారుడు మర్రి కామయ్యకు ఆదివాసులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు.ఆదివాసీ ముద్దుబిడ్డ మర్రి కామయ్య వర్ధంతి సందర్భంగా ఇక్కడి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముంగిట గల ఆయన విగ్రహానికి ఆదివాసులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.పాలన పాలన లేని స్వాతంత్ర్య సమరయోధుడి విగ్రహాన్ని శుభ్రపరిచి ఆ చుట్టుపక్కల ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించిన తర్వాత ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసులు మరి కామయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ మాట్లాడుతూ పోరాట యోధుడు మర్రి కామయ్య స్ఫూర్తితో ఆదివాసులకు నూటికి నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేలా పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు.1930-40వ సంవత్సరంలో జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో మర్రి కామయ్య కీలకపాత్ర పోషించినట్టు ఆయన చెప్పారు.ఆదర్శప్రాయుడైన మర్రి కామయ్యను యువత ఆదర్శంగా తీసుకోవాలని పొద్దు.బాలదేవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో



స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు, సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి.చిన్నబాబు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కిండంగి. రామారావు,కొర్రా.మగ్గన్న, కేశవ్,బాలకృష్ణ,జె.భగత్ రాం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా మారిన బస్ షెల్టర్

**నీటి సదుపాయం లేని ప్రజా మరుగుదొడ్లు.**

**వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు విజ్ఞప్తి.**

చింతపల్లి, మే 5, మేజర్ న్యూస్ :- ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్ షెల్టర్ నిరుపయోగంగా మారింది. ప్రభుత్వం లక్షలాది రూపాయలు నిధులు మంజూరు చేసి, ప్రయాణికుల సౌకర్యార్థం విశ్రాంతి మందిరం (బస్ షెల్టర్)ను నిర్మించారు. బస్ షెల్టర్ కు అను కొని,ప్రజా మరుగుదొడ్లను కూడా ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మిం చారు. అయితే నిర్మించిన ఈ రెండు పథకాలు,నిర్మాణాలు వలన ప్రయాణికులకు ఉప యోగపడక పోగా నిరుపయోగంగా మారింది. దీంతో ప్రభుత్వ లక్ష్యం, నెరవేరలేదని చెప్పవచ్చు.వివరాలు ఇలాఉన్నాయి అల్లూరి జిల్లా చింతపల్లి మండలం కేంద్రం లోప్రయాణికుల సౌకర్యార్థం, ప్రయాణికులు విశ్రాంతి మందిరం తో పాటు ప్రజా మరుగుదొడ్లను కూడా నిర్మించారు.. ప్రారంభంలో సక్రమంగా బస్ షెల్టర్ తో పాటు మరుగుదొడ్లు కూడా పనిచేశాయి. తర్వాత క్రమ క్రమము గా వీటిని పట్టించుకోక పోవడంతో నిరుపయోగంగా మారాయి. బస్ షెల్టర్ కు ఆనుకొని నిర్మించిన ప్రజా మరుగుదొడ్లకు మంచినీటి సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగంగా మారి, దుర్గంధం వెదజల్లుతోంది.. ఇలా ఉండగా ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్ షెల్టర్ ఆర్టీసీ బస్సులు ఆగే చోట కాకుండా వేరే ప్రదేశంలో నిర్మించడం తో ప్రయాణికులు ఏవిధంగాను ఉపయోగ పడ టం లేదు. అలాగే ప్రజా మరుగుదొడ్లు ను కూడా నిర్మించినప్పటికి మంచినీటి సదుపాయం లేకపోవడంతో ఈ రెండు నిరుపయోగంగా మారి, చూసేవారికి అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. అదే విధంగా ఆ ప్రాంతం లో అపారిశుధ్యం నెలకొని దుర్గంధం వెదజల్లుతోంది.వీటికి తోడు రహదారి





ఇరువైపులా మురుగు కాలువలు నిర్మించి నప్పటికీ ఆ కాలువ లలో చేరిన మురునీరు, లోతట్టు ప్రాంతాలకు పోయే మార్గం లేకపోవడం, అదే క్రమంలో ఆ కాలువలలో పేరుకు పోయిన చెత్తా చెదారంతో నిండి పోవటం తో దుర్గంధం వెదజల్లు తోంది. ఈ నేపథ్యంలో అధికారులు ఇప్పటికైనా స్పందించి మరుగు దొడ్లకు నీటి సదుపాయం కల్పించడంతో పాటు బస్ షెల్టర్ ఉన్నాచోటనే బస్ లు ఆగినట్లయితే బస్ షెల్టర్ వినియోగంలోకి రావడం తో పాటు, ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులుఅభిప్రాయపడుతున్నారు. అధికారులు ఈ దిశగా ఆలోచించి చేసి, నిరుపయోగంగా మారిన బస్ షెల్టర్ ను, అలాగే నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు ప్రయాణికు లకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఈ

## భీమిలి జోనల్ కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సిపిఎం బృందం



భీమునిపట్నం, మే 05, మేజర్ న్యూస్ : భీమిలి జోన్ నూతన కమిషనర్ అయ్యప్ప నాయుడుని సిపిఎం బృందం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నేరెళ్ల వలస రాజీవ గృహ కల్పన కాలనీలో 4వ వార్డులో మంచినీరు మరియు ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ మెమొరండా ఇవ్వడం జరిగినది. బ్లాక్ నెంబర్ 2,4,8,10,12 త్రాగునీరు సదుపాయం కల్పించాలని ఈ బ్లాకుల మొత్తానికి1500 వందల లీటర్లు అవసరం ఉందని కాలనీలో నివసించిన ప్రజలు మంచినీటి అవసరాలను వెంటనే తీర్చాలని దీనికి బోర్లు వేయించి మంచినీటి శాశ్వత పరిష్కారం చేయాలని బ్లాక్ ల మధ్యలో పెరుగుతున్న తుప్పలను పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కాలువల లో పేరుకు పోయిన మట్టిని ఇతర చెత్తని కాలువలు నుంచి తొలగించి కాలువలను సుబ్రం చేయాలని ముఖ్యంగా కాలనీలోకి వచ్చినటువంటి రోడ్డు డామేజ్ కావడంతో మంచినీరు టాక్టర్స్ గాని చెత్తని తీసుకెళ్లే వాహనాలు గాని కాలనీలోకి రావటానికి ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడినది. కావున రోడ్లు వెంటనే రిపేర్ చేసి వాహనాలు రావడానికి వీలుగా చేయవలసిందిగా కోరుచున్నాం మరియు మా కాలనీకి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఇచ్చిన సామాజిక భవనం కాలనీవాసులు కు లేకుండా వేరే వాళ్లకు సిమ్మెంటు గోదాం కిందకి ఇచ్చి ఉన్నారు. కావున వారిని ఖాళీ చేయించి సామాజిక భవనం మా కాలనీవాసులకి అందించవలసిందిగా కోరుచున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్. మూర్తి, అన్నా బత్తుల నర్సింగరావు, కృష్ణ, బాలాజీ, సురేష్,ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహమే ధ్యేయంగా క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం.

**నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



విశాఖపట్నం మే 5: క్రీడలకు విశాఖ నగరం ఎంతో అనుకూలమైనదని, క్రీడల అభివృద్ధికి జీవీఎంసీ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, క్రీడాకారులకు, క్రీడలకు తన సంపూర్ణ ప్రోత్సాహం అందిస్తానని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం పెందుర్తి లోని మేయర్ స్వగృహంలో విశాఖ నగరానికి చెందిన 13 సంవత్సరాల అంతర్జాతీయ క్రీడాకారిణి శ్రీ సాహితి రోలర్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించినందుకు మేయర్ ఆమెను అభినందించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరం క్రీడలకు ఎంతో అనుకూలమైనదని ఎంతోమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో వారి ప్రతిభను చాటుకున్నారని అలాగే శ్రీసాహితి రోలర్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిందని కొనియాడారు. ఇంత ఘనత సాధించి ప్రతిభ కనబరిచిన శ్రీసాహితి కు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని, జీవీఎంసీ తరఫున సహాయ సహకారాలు క్రీడలకు అందిస్తానని,విద్యార్థులు నగరంలో ఉన్న క్రీడా సదుపాయాలను వినియోగించుకొని క్రీడల్లో రాణించి విశాఖ నగర కీర్తిని మరింత పెంచి నగరానికి ఘనతను సాధించి మంచి పేరు ప్రతిష్టలను తేవాలని తెలిపారు.

## నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకుంటుంది**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాలి, మే 5, మేజర్ న్యూస్:

రాష్ట్ర వ్యప్తంగా ఆదివారం అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసి వారికి అన్ని విధాల ఆదుకుంటోంది. విపత్తుల సమయాల్లో వారికి అండగా నిలిచి వారికి సహాయాన్ని అందించి ఆర్థికంగా ఆదుకుంటోందని పేర్కొన్నారు. అధికారులకు తక్షణమే పంట నష్టాన్ని అంచనావేయాలని అధికారులను ఆదేశించారు. నష్టపోయిన రైతాంగానికి రానున్న రోజుల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసకునే విధంగా అధికారులు రైతులకు సూచనలు అందించాలి ఆదేశించారు. అలాగే పిడుగు పాటుకు గురై మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండాగా ఉంటుందని , వివిధ జిల్లా అధికారుతో ఫోన్‌లో మాట్లాడి ఆయా జిల్లాలో జరిగిన పంటనష్టాల వివారలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన వన పంటలు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా

## విద్యార్థులు చదవడం రాయడం అలవాటు చేసుకోవాలి



కశింకోట మే 5, మేజర్ న్యూస్:తాళ్లపాలెం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం సందర్భముగా 5వ తేదీన బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది మంది స్టూడెంట్స్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జగన్ స్టూడెంట్స్ కు నీతి కథలు చదివి వినిపించారు, అదేవిధంగా గ్రంథాలయానికి ప్రతిరోజు రావాలని పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని పెద్దలను గౌరవించాలని క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు.

## ఫుట్ బాల్ క్రీడాకారులకు క్రీడా జెర్సీలు, బాల్స్ పంపిణీ



భీమునిపట్నం, మే 5, మేజర్ న్యూస్: స్థానిక ఫుట్ బాల్ క్రీడాకారుల బాలురకు వేసవి కాలం సందర్బంగా, తేదీ 05-05-2025 నుండి 05-06-2025 వరకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం బీమిలి ఫుట్ బాల్ గ్రౌండ్ నందు ఫుట్ బాల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేశారు. క్రీడాకారులకు 35 మందికి క్రీడా జెర్సీలు, మరియు బాల్స్, కలిగొట్ల శ్రీరామ్ ధన సహాయంతో పంపిణీ జరిగింది. క్రీడా కారులకు ప్రతి రోజు గ్రుడ్లు, ఫ్రూట్స్ రేలంగి చిన బాబు ఇవ్వడం జరుగుతుంది. క్రీడా కారుల శిక్షణా ప్రధాన కోచ్ పి. సీతారామరాజు, చంద్ర శేఖర్, రాజా, అత్తిలి చినబాబు ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావున ఆసక్తి గల క్రీడా కారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కలిగొట్ల శ్రీరామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు గొలగాని నరేంద్ర, రేలంగి చినబాబు, అక్కర మాని చినబాబు,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ కు సిద్ధమవుతున్న విద్యార్థులకు విద్య మానవిజ్ఞాన శాస్త్రం స్టడీ మెటీరియల్ అందజేత



అచ్చుతాపురం 5 మేజర్ న్యూస్..ఉపాధ్యాయ ఉద్యోగానికి నిర్వహించే పరీక్షకు(డీఎస్సీ) సిద్ధమవుతున్న విద్యార్థులకు విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం స్టడీ మెటీరియల్ అందజేత. మాజీ పిడిఎఫ్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ్ రావు గారు రూపొందించిన స్టడీ మెటీరియల్ జన విజ్ఞాన వేదిక అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు ఉద్యోగార్డులకు అందజేశారు. అడిగిన వెంటనే వందకు పైగా పుస్తకాలను మన ప్రాంతానికి పంపిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగార్డులు కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించి మంచి ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకోవాలని ఆయన సందర్భంగా అన్నారు. మెటీరియల్ కావలసిన వాళ్లు 9494187980 నంబర్ కి ఫోన్ చేయవలసిందిగా ఆయన అన్నారు.

## ముగిసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

**- గెలిచిన జట్లకు భారీ నగదు బహుమతులు**



దేవరాపల్లి, మే 5, (మేజర్ న్యూస్) : మండల కేంద్రం దేవరాపల్లిలో గత 12 రోజులుగా జరుగుతున్న దేవరాపల్లి ప్రీమియర్ లీగ్(డిపిఎల్) సీజన్ -2 క్రికెట్ పోటీలు సోమవారంతో ముగిసాయి. ఈ పోటీల్లో మండలం నుంచి ఆరు జట్లు పాల్గొనగా, నాని, నరేష్ జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. సోమవారం జరిగిన ఫైనల్ పోటీల్లో నాని,నరేష్ జట్లు మధ్య ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్ లో నాని జట్టు మొదటిగా బ్యాటింగ్ ఎంచుకోగా, 10 ఓవర్లలో 83 పరుగులు చేసారు. 84 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నరేష్ జుట్టు మొదట్లో మంచి స్కోరు సాధించినప్పటికీ, ఓవర్లు ముగిసేసరికి 83 పరుగులు చేయడంతో మ్యాచ్ డ్రా అయింది. దీంతో సూపర్ ఓవర్ మ్యాచ్ నిర్వహించగా, నరేష్ జట్టు 6 బంతుల్లో 8 పరుగులు చేయగా, నాని జట్టు మొదటి బంతికే సిక్సర్ కొట్టి, 4 బంతుల్లోనే 9 పరుగులు చేయడంతో విజేతగా నిలిచారు. దీంతో విన్నర్ గా నాని జట్టు, రన్నర్ గా నరేష్ జట్లు నిలిచాయి. విజేతలకు మొదటి బహుమతి (రూ.15000), ద్వితీయ బహుమతి(రూ.12000) లతోపాటుగా ట్రోఫీలను మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, గొళ్ల రామ్మూర్తి చేతుల మీదుగా అందజేశారు. దాతలు కిలపర్తి భాస్కరరావు, వరదపురెడ్డి లలిత నాయుడు,డా.వరదపురెడ్డి సింహాచలం నాయుడు, కె.వి.రమణ(ఎల్ఐసి), గండిపడాల అప్పలరాజు, వాసవి సెల్ పాయింట్, గొర్లి సన్యాసి నాయుడు తదితరుల ఆర్థిక సహాయంతో ఈ పోటీలు నిర్వహించామని నిర్వాహకులు పెదిరెడ్ల బాలు, చిత్రాడ సతీష్, సిహెచ్ నాని, దివిశంకర్ తెలిపారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు- ఎస్ఐ పి ప్రసాద్ రావు



మునగపాక మే 6 మేజర్ న్యూస్ మైనర్లకు వాహనాలను ఇచ్చినట్లయితే తనిఖీల్లో పట్టుబడితే అటువంటి వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు, వారి తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేస్తామని తెలిపారు,అలాగే ఒంపోలు జంక్షన్ వద్ద సోమవారం వాహనాలను ఎస్సై పి ప్రసాద్ రావు పర్యవేక్షణలో వాహనల ను తనిఖీ నిర్వహించారు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, ఆటోలో ఫ్రంట్ సిట్టింగ్, చేయరాదని, ఓవర్ స్పీడు, త్రిబుల్ రైడింగ్, ఈవ్ టీజింగ్, చేసినట్టు తెలిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎస్సై వి ప్రసాద్ రావు అన్నారు, ఈ తనిఖీల్లో రమణ, లీల కృష్ణ, గణేష్, ధనరాజ్, చైతన్య, శివ, పాల్గొన్నారు

## మునగపాక మండలానికి కొత్త పార్య పుస్తకాలు



మునగపాక మే 6 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాక విద్యాశాఖ కార్యాలయమునకు 2025-2026 విద్యా సంవత్సరానికి కొత్త పాఠ్య పుస్తకాలు సోమవారం వచ్చాయని ఎంఈఓ డి వేణుగోపాలరావు తెలిపారు, వాటిని పరిశీలించడానికి జిల్లా కమ్యూనిటీ మోబలైజేషన్ అధికారి బి శకుంతల పరిశీలించారు,70% పాఠ్య పుస్తకాలు వచ్చాయని, ఇంకా 30% రావాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 బుద్ధ శివ నాయుడు, సిఆర్పిలు కర్రి లక్ష్మీనారాయణ, బొడ్డేడ అచ్యుత కృష్ణ, ఆర్ సత్తిబాబు, ఎం గోవిందా, పి రామలక్ష్మి, ఎం నూకేష్, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన భీమరశెట్టి శ్రీను



మునగపాక మే 6 మేజర్ న్యూస్ రాష్ట్ర భూగర్భ గనుల మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్రను సోమవారం రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు మర్యాదకపూర్వకంగా కలిశారు, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ స్థితిగతులపై, మరియు రాష్ట్రంలో ఉన్న బీసీల కార్పొరేషన్ రుణాల కోసం, అనకాపల్లి టు అచ్యుతాపురం రోడ్డు విస్తరణలో కోల్పోతున్న బాధితుల నష్టపరహారంపై మరియు తదితర అంశాలపై సుదీర్ఘంగా మంత్రి రవీంద్రతో భీమరశెట్టి శ్రీనివాసరావు చర్చించారు, ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో నాలుగు స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్న నాగజ్యోతి



రావికమతం మే 5 మేజర్ న్యూస్ : మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన ఉపాధ్యాయిని నాగజ్యోతి పవర్ లిఫ్ట్ పోటీలలో నాలుగు స్వర్ణ పతకాలు సొంతం చేస్తుంది. కేరళ రాష్ట్రంలో ఎర్నాకుళం లో ఈనెల 3, 4వ తేదీలలో నిర్వహించిన నాలుగవ జాతీయ పాన్ ఇండియా మాస్టర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున నాగజ్యోతి పాల్గొంది. బెంచ్ ప్రెస్, స్క్వాడ్, డెడ్ లిఫ్ట్ విభాగాలతో పాటు ఓవరాల్ ఛాంపియన్షిప్ లకు నాలుగు స్వర్ణ పతకాలు సాధించింది. వీటిని నిర్వాహకులు దీపు దేవ్, మిస్టర్ ఇండియా టైటిల్ విన్నర్ వి. ఎన్ షాజీ అందజేశారు. ఈమె ప్రస్తుతం రోలుగుంట హైస్కూల్లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె పవర్ లిఫ్టింగ్ మ్యాచ్ రిఫరీ టెస్ట్ కూడా పాసై పలు ఈవెంట్లో రీఫరీగా వ్యవహరిస్తున్నారు..

## కే జీ బీ వీ పాఠశాల గదులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



మేజర్ న్యూస్ వి మాడుగుల మాడుగుల మండలం డి సురవరం గ్రామంలో కే జీ బీ వీ స్కూల్ నందు అడిషనల్ గదులను స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు చేశారు ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ చైర్మన్ పి వి జి కుమార్ మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు మండము లో వివిధ శాఖలు అధికారులు ఎంపీడీవో కే అప్పారావు జనసేన మండల పార్టీ అధ్యక్షులు శివాజీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావుగ్రామ సర్పంచ్ ఎంపీటీసీ కేజీబీఎస్ స్కూల్ ఎస్ ఓ. ఎం విజయ. స్కూల్ చైర్మన్ ముప్పల లక్ష్మి ఉపాధ్యాయులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి పార్కుకు 10 లక్షలు మంజూరు చేసిన ఎంపీ కలిశెట్టి



నర్సీపట్నం మే 5 మేజర్ న్యూస్: ....విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మన్యంవీరుడు అల్లూరి సీతారా మరాజు గారి పట్ల తనకు ఉన్న అమితమైన అభిమానంతో గొలుగొండ మండలం కృష్ణాదేవి పేట లోని అల్లూరి సీతారామరాజు పార్క్ అభివృద్ధి కోసం రూ.10 లక్షలు మంజూరు చేశారు.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అల్లూరి సీతారామరాజు గారి త్యాగాలు, ధైర్యసాహసాలు ఈ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచినవని, వారి స్మృతిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు అన్నారు.ఈ దిశగా కలిశెట్టి అప్పలనాయుడు గారు చేసిన ఈ సహకారం అభినందనీయంఅని పేర్కొన్నారు.ఈ పార్క్ అభివృద్ధితో ప్రజలు అల్లూరి గారి జీవిత విశేషాలు, ఉద్యమ గాధలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పట్టాసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు



అరకులోయ,మే 5,మేజర్ న్యూస్:అరకులోయ మండల ప్రజలకు పట్టాసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు అందుతున్నాయి. ప్రజలకు పక్కాగా ఆరోగ్య సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో పట్టాసి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ గ్రామాల్లో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేస్తుంది.ప్రజా ఆరోగ్యమే పరమావధిగా భావించే ఈ స్వచ్ఛంద సంస్థ వరుసగా మూడు రోజులపాటు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుని తొలుత మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన ఎండపల్లివలసలో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసింది.ఈ శిబిరంలో డాక్టర్ రవి శంకర్ ఆధ్వర్యంలో 200 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.పట్టాసీ ఫౌండేషన్ చైర్మన్ పట్టాసి.జగన్నాధరావు ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి పట్టాసి.చలపతిరావు విలేకరులకు తెలిపారు.ఈనెల 6వ తేదీ మంగళవారం బోడిగుడ,7వ తేదీ బుధవారం రణజిల్లెడ గ్రామాల్లో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు.ఈ మేరకు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో భాగంగా పట్టాసీ ఫౌండేషన్ ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని పట్టాసి.చలపతిరావు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టాసీ ఫౌండేషన్ కార్యనిర్వాహక సభ్యులు జగ్జీవన్ రావు, సునీల్ కుమార్,పాస్టర్ యేసు పాదం,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


# దక్షిణ నియోజకవర్గం మత్స్యకారుల వేటనిషేధ భృతి పంపిణీ

## 6562 మంది లబ్ధిదారులకు

## 13కోట్ల 12 లక్షల 40వేలు అందజేత

(విశాఖపట్నం/ మేజర్ న్యూస్)

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఫిషింగ్ హార్బర్‌లోని ఆంధ్ర ప్రదేశ్ ఫిషింగ్ బోట్ మేకనైజ్డ్ యూనియన్ కార్యాలయంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ప్రభుత్వం ఇచ్చే జీవన భృతిని లబ్ధిదారులైన మత్స్యకారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల జీవనభృతిని నేటికి 20 వేల రూపాయలకు కూటమి ప్రభుత్వం పెంచిందన్నారు. ఇది కూటమి ప్రభుత్వానికి మత్స్యకారుల పట్ల ఉన్న అంకిత భావానికి నిదర్శనమన్నారు. మత్స్యకారులంతా ఉన్నత స్థితికి ఎదగడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని చెప్పారు. ఈ రోజు దక్షిణ నియోజకవర్గం లో 6562 మంది మత్స్యకార సోదరులకు 13 కోట్ల 12 లక్షల 40 వేల రూపాయలు జీవనభృతిని అందజేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే మత్స్యకారులకు ఉన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఫిషింగ్ హార్బర్ లో అనేక మౌళిక సదుపాయాలు కల్పించడానికి గాను పోర్ట్,



జీవీఎంసీ, పలు యూనియన్, పలు విభాగాలతో కలిసి త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు వంశీ వెల్లడించారు. అనంతరం ఫిషింగ్ హార్బర్ అధికారులు జీవిఎంసి అధికారులు విభాగాల అధికారులతో కలిసి ఫిషింగ్ హార్బర్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించారు. పనులు ఎంతమేర జరిగాయి, ఎప్పటిలో పూర్తి అవుతాయి వంటి అంశాలపై ఆరా తీశారు. కాగా తమకు ఎన్నడూ లేనివిధంగా లబ్ధిచేకూర్చిన కూటమి నేతలైన ప్రధాని మోడీ , సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చిత్రపటానికి మత్స్యకారులు పాలాభిషేకం చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జేడీ లక్ష్మణరావు ,జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడుతో పాటు మత్స్యకార యూనియన్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల పేరుతో

# కూటమి 150 కోట్ల స్కాం

-విశాఖ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు సనపల రవీంద్రభారత్



విశాఖపట్నం: మేజర్ న్యూస్:

కుట్టు మిషన్ల పంపిణీ పేరుతో కూటమి ప్రభుత్వం 150 కోట్ల రూపాయల స్కాంకు తెరతీసిందని వైయస్సార్ సిపి బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సనపల రవీంద్రభారత్ ఆరోపించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ మధ్యతరగతి బీసీ మహిళలకు, ఆర్థికంగా వెనకబడిన వర్గాలుకు, కాపు మహిళలకు కుట్టు శిక్షణలో 150 కోట్ల పైగా భారీ కుంభకోణం జరిగినట్టు చెప్పారు... తొలుత 100 కోట్లతో ప్రతిపాదించిన ఈ శిక్షణ పథకం 257 కోట్లకు పెంచి భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు 175 నియోజకవర్గాల్లో మూడు నుంచి ఐదు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అందులో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇస్తామని చెప్పి 45 రోజులు గడిచిన 50 నియోజకవర్గాల్లో కూడా ఇప్పటికీ శిక్షణ మొదలు కాలేదని చెప్పారు. ఇందులో మొదటి నుంచి కూడా జరిగిన అవినీతిని వివరిస్తూ టెండర్ లో పాల్గొన్న ఎల్ 1కు కేవలం 5% పని మాత్రమే అప్పగించి ఎల్ టు, ఎల్ త్రీ కి సుమారు 95 శాతాన్ని పని అప్పగించడంతో వీరి యొక్క అవినీతి ఏ రకంగా ఉందో తెలుస్తుందని అన్నారు . గుజరాత్ లో తక్కువ నాణ్యత కలిగిన మిషన్లను తీసుకువచ్చి 4300 విలువ చేసే కుట్టు మిషన్ కొనుగోలు చేసి ఒక వ్యక్తి ట్రైనింగ్ గాను కాంట్రాక్టర్ అవుట్ సోర్స్ ఉద్యోగి కు 3000 రూపాయలు కేటాయించగా ఒక లక్ష మందికి 7300 చొప్పున 73 కోట్లు ఖర్చు అవుతుండగా టెండర్ మాత్రం రెండు వందల యాభై నాలుగు కోట్లు చూపించి సుమారు 167 కోట్లు అవినీతికి పాల్పడుతున్న విషయాన్ని పత్రిక ముఖంగా వివరించారు.. బీసీ మహిళలకు జరుగుతున్న ఈ యొక్క అన్యాయాన్ని వారి పేరుతో జరుగుతున్న ఈ కుంభకోణాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ల ఉన్నట్టు రవీంద్ర భరత్ తెలిపారు.ఖ

# వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై చర్చించాలి.

## నర్సీపట్నంలో వెహికల్ ఫిట్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి....స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం మే 5 మేజర్ న్యూస్: అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన జిల్లా సమీక్షా మండలి సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర గారి అధ్యక్షతన పలు అంశాలపై చర్చించబడింది.ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, జిల్లా సమీక్షా మండలి సమావేశాల్లో ప్రతి సారి కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా చర్చ నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు.వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, పాడైన బోర్ల స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, మంచినీటి సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేయేందుకు ప్రత్యేక మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటుచేసి పర్యవేక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు. మండలాల్లో పాడైన మోటార్ల స్థానంలో అమర్చేందుకు రెండు మోటార్లను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు.దేవాదాయ శాఖ భూముల్లో సోలార్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలనీ, దీని ద్వారా దేవాలయాలకు ఆదాయం వస్తుందని, ఆస్తులు కూడా పరిరక్షణ పొందతాయని తెలిపారు. ప్రభుత్వ భూములు, ఏలేరు కాలువ గట్లను కూడా వినియోగించుకోవచ్చని సూచించారు.సబ్బవరంలో ఏర్పాటు చేసిన వెహికల్ ఫిట్‌నెస్ సెంటర్



కారణంగా నర్సీపట్నం ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నర్సీపట్నంలోనూ ఒక ఫిట్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. పశువుల నీటి తొట్టెల నిర్వహణ బాధ్యతలను గ్రామ సెక్రటరీలు లేదా సచివాలయ సిబ్బందికి అప్పగించాలని తెలిపారు.పంచాయతీలకు సరఫరా చేస్తున్న వస్తువులు మార్కెట్ ధరలకన్నా ఎక్కువగా ఉన్నాయని, కావున సర్పంచులు నేరుగా అవసరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించాలన్నారు.ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు బొత్ససత్యనారాయణ, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, వేపాడచిరంజీవిరావు, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయకుమార్, కె.ఎస్.ఎన్.రాజు, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, వేపాడచిరంజీవిరావు, జీవియంసి మేయరు పి. శ్రీనివాసరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు గండి బాబ్జి, మల్ల సురేంద్ర, బత్తుల తాతయ్య బాబు, పి.వి.జి కుమార్, ప్రగడ నాగేశ్వరరావు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన మానసిక దివ్యాంగ విద్యార్థి



రావికమతం మే 5 మేజర్ న్యూస్: జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు చినపాచిల హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న మానసిక విద్యార్థి అప్పికొండ గణేష్ ఎంపిక చేయాలని ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు జగన్నాధ నాయుడులు సోమవారం తెలిపారు. విజయవాడలో కొనసాగుతున్న దివ్యాంగుల స్పెషల్ ఒలింపిక్స్ పోటీలలో చినపాచిల హైస్కూల్ నుంచి గణేష్ పాల్గొన్నారు ఈ పోటీలలో గణేష్ చూపిన అత్యుత్తమ ప్రతిభ ను గుర్తించిన నిర్వాహకులు జాతీయ వాలీబాల్ ఒలింపిక్ జట్టులో సభ్యునిగా ఎంపిక చేసారని ఉపాధ్యాయులు తెలిపారు. జూన్ 14న గుజరాత్ లో నిర్వహించనున్న దివ్యాంగుల జాతీయ స్పెషల్ ఒలంపిక్స్ వాలీబాల్ పోటీలో గణేష్ పాల్గొనున్నారు.

# కృష్ణాపురంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి

## నేడు గంటా చేతుల మీదుగా శంకుస్థాపన

పద్మనాభం,మే 05,మేజర్ న్యూస్ :

పద్మనాభం మండలం స్థానిక తహశీల్దార్ కె ఆనందరావు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కృష్ణాపురం పంచాయతీలో ఎమ్ ఎస్ ఎం ఈ పారిశ్రామిక అభివృద్ధి కొరకు ఏపిఐఐసి వారు పద్మనాభం మండలంలో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయనున్నారని తెలియజేశారు. కృష్ణాపురం పంచాయతీ సర్వేనెంబర్ 93 లో సుమారు 52 ఎకరాలు భూమిని 12 కోట్ల నలభై లక్షలు రూపాయల వ్యయంతో అభివృద్ధి పరచనున్నట్లు తెలియజేశారు. దీని కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ రావటం వలన స్థానికంగా ఉన్న యువతకు రాబోయే రోజుల్లో ఉద్యోగ అవకాశాలు వస్తాయని తహశీల్దార్ తెలిపారు.



ప్రతీ నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ పార్కులను ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగానే పద్మనాభం మండలంలో కూడా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తహశీల్దార్ తెలిపారు.

## అంతర్జాతీయ తెలుగు మహా సంబరాలు గోడ పత్రిక ఆవిష్కరణ

### నగర మేయర్ పీలా శ్రీనివాస్ రావు




కార్పొరేషన్.. ఏప్రిల్ 5 శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమాండ ప్రతాప్ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రామావతిల ఆధ్వర్యంలో ఈ నెల 10,11 తేదీల్లో ఏలూరు లో జరగనున్న అంతర్జాతీయ తెలుగు మహా సంబరాలకి సంబందించిన పోస్టర్ ను జీవియంసి మేయర్ పీలా శ్రీనివాస్ రావు సోమవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు భాషని కాపాడుకొనే ఇటువంటి సభా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. తెలుగు బాష గొప్ప తనం ఇటువంటి సంబరాలు ద్వారా ప్రపంచంలో అన్ని దేశాలు కు చాటి చెప్పాలన్నారు..చైర్మన్ డా. కత్తిమాండ ప్రతాప్ సేవలు చిరస్థాయుగా నిలిచిపోతాయన్నారు. గౌరవ అతిధి సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఒక కళా సంస్థ ఇంత పెద్ద ఎత్తున తెలుగు సంబరాలు ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయం అన్నారు. అన్ని దేశాల్లో కూడా తెలుగు వారు ఎంతో అత్యున్నతమైన స్థానాల్లో ఉన్నారని ఇటువంటి కార్యక్రమాల్లో అందరు భాగస్వామ్యం కావాలన్నారు..కళావేదిక గౌరవ అధ్యక్షులు సత్తివాడ శ్రీకాంత్ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి కవులు రచయితలు ఆ సభకి తరలి రావాలని కోరారు.. ఈ కార్యక్రమం లో కళావేదిక కార్యదర్శి సత్యాడ నర్సింగ రావు, కళావేదిక సభ్యులు రత్నం రామ్ గోపాల్, పి ఆర్. ఓ ఇమంది నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఫార్మాసిటీలో ఉద్యోగాలు ఇప్పించండి

### మత్స్యకార నేత, చింతకాయల

పరవాడ ,మే 5 ,మేజర్ న్యూస్:

రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన ఫార్మాసిటీలో మత్స్యకారులకు ఉపాధి కల్పించడంలో ఇక్కడ రామ్ కి యాజమాన్యం ,ఫార్మా పరిశ్రమలు యాజమాన్యాలు నిర్లక్ష్యం ధోరణి వైకరిస్తున్నాయని అంటూ జిల్లా ఇన్చార్జి మంత్రి రవీంద్ర కు స్థానిక మత్స్యకార సంఘం నేత ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ సుజాత ముత్యాలు వినతిపత్రం అందించారు. సోమవారం సబ్బవరం, జి ఎస్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన తెలుగుదేశంపార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కి, ముత్యాలమ్మపాలెం మత్స్యకారులు పోరాటం చేసి సాధించుకున్న ఫార్మా సిటీలో 500 ఉద్యోగాలు ఇవ్వకుండా, రాంకీ యాజమాన్యం, ఫార్మాసిటీ యాజమాన్యంలు మోసం చేసినందున గతంలో కుదిరిన ఒప్పందం మేరకు మరియు రాష్ట్ర హైకోర్టు



ఆదేశాలు మేరకు ముత్యాలమ్మపాలెం మత్స్యకారులకు రావలసిన 500 ఉద్యోగాలు ఇప్పించి మత్స్యకారులని ఆదుకోవాలని రాష్ట్ర మత్స్యకార సంక్షేమ సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు మంత్రి కొల్లు రవీంద్ర కి వినతిపత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతకాయల అమ్మోరు, ఎంపిటిసిలు అర్జిల్లి దేవిరవి, మైలపల్లి అప్పన్న, మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు, చింతకాయల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## స్వర్గీయ యెల్లేటి రామారావు సేవలు మరువలేనివి



గాజువాక , మే 5, మేజర్ న్యూస్

కమ్యూనిస్ట్ పార్టీ నేత గా ఉక్కు నిర్వాసిత నాయకునిగా అనేక సేవలు అందించిన స్వర్గీయ యెల్లేటి రామారావు సేవలు స్ఫూర్తి దాయకమని సిపిఐ రాష్ట్ర సమితి కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె .స్టాలిన్ అన్నారు . స్వర్గీయ యెల్లెటీ రామారావు 20 వ వర్ధంతి పెద గంట్యాడ పోతిన సన్యాసి రావు భవన్ లో సోమవారం ఘనంగా జరిగింది. సిపిఐ నాయకులు , కార్యకర్తలు రామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసిఘన నివాళులర్పించారు. అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ స్వర్గీయ రామారావు గాజువాక తొలి మున్సిపాలిటీ 18 వార్డు కౌన్సిలర్ గా , కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా, ఉక్కు నిర్వాసిత నాయకునిగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు . సిపిఐ నాయకులు ఎల్లెటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పేదలకు నిత్యావసర సరుకులు, చీరలు అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ గాజువాక నియోజకవర్గం సీపీఐ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, , జి.ఆనంద్ , పి.దుర్గా రావు, పల్లేటి పోలయ్య , టిడిపి నాయకులు పులి రమణా రెడ్డి , ఐ.ఎన్ టి యూ సి నాయకులు మంత్రి గోపి నారాయణ , వై దేముళ్ళు పాలేశెట్టి రామారావు, బి గణేష్, ఊరుకుటి వెంకట రావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించండి: తాసిల్దార్‌కు ఏఐఎం వినతి



ఆనందపురం, మే 5 మేజర్ న్యూస్

ఆనందపురం మండలంలోని గంభీరం పంచాయితీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఏఐఎం (అంబేద్కర్ ఇండియన్ మిషన్) సంస్థ ప్రతినిధులు సోమవారం తాసిల్దార్ శ్యాంప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి శివ మాట్లాడుతూ, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ అంబేద్కర్ ఆదర్శప్రాయ నాయకుడిగా దేశ అభివృద్ధిలో ఎనలేని సేవలు చిరస్మరానియ్యమని పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తించేందుకు ప్రతి గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అవసరమని గంభీరం పంచాయితీలో విగ్రహానికి స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దలాయి శివ, చల్లా రామిరెడ్డి, బయినా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ ఉస్మాన్ ఘని నూతన కార్యవర్గం ఎన్నికు

## అధ్యక్షులు గా మొహమ్మద్ గౌస్ లాజమ్, కార్యదర్శి గా మస్తాన్

కోటవురట్ల మే 5... అనకాపల్లి జిల్లా కోటఉరట్ల ముస్లిం కాలనీ లో గల మసీదు ఉస్మాన్ ఘని నూతన కార్యవర్గం, కమిటీ ఎన్నిక ఆదివారం సాయంత్రం మసీదు ఆవరణలో జరిగింది.మసీదు కమిటీ అధ్యక్షులు గా మొహమ్మద్ గౌస్ లాజం,ఉపాధ్యక్షులుగా అలీ అహ్మద్, కార్యదర్శి గా మస్తాన్, సయుంక్త కార్యదర్శి గా కరీం, కోశాధికారి గా మదీనా వలి (చోట), బసీర్ (బ్యాంక్), కమిటీ సభ్యులు గా జానీ, సుభాని, ఇమామ్ బాషా, బసీర్ %ం/శీ% (ఇమామ్ సాహెబ్), నాగూర్ (కార్పెంటర్),సిలార్,సలహా దారులుగా పీర్ అహమ్మద్,పాచ్చా సాహెబ్, అబ్బు బాయి ఎన్నికయ్యారు. కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక అనంతరం కమిటీ ప్రతినిధులు మాట్లాడుతు మసీదు ఉస్మాన్ ఘని, మసీదు కు తామంతా సేవ చేసే భాగ్యం అల్లహ్ కల్పించినందుకు, ఆనందంగా ఉందని,అలానే ముస్లిం కాలనీ జమాత్ కు ప్రత్యేక షూకిర్య (ధన్యవాదములు, కృతజ్ఞతలు)తెలిపారు.



ఎన్నికల ముఖ్య పర్యవేక్షకులుగా జనాబ్ పాచ్చా సాహెబ్ వ్యవహరించారు.ప్రవక్త మహమ్మద్ సల్లె ల్లాహు అలైహి వ సల్లెం (సున్నత్) సంప్రదాయం ఆచారంగా అందరూ తలకు టోపీలు ధరించి నూతన మసీదు కమిటీ కార్యవర్గ ఎన్నిక సమావేశానికి హాజరయ్యారు

## ఆరిలోవలో ఆటోలో మృతదేహం



ఆరిలోవ మే 5, మేజర్ న్యూస్

జీవీఎంసీ, 11వ వార్డు ఆరిలోవ వికలాంగుల కాలనీలో మద్యానికి బానిసైన ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ వై.కృష్ణ తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు బయటకు వెళ్లిన నక్కా స్వామి(40) ఆటోలో విగత జీవిగా పడి ఉన్నట్లు సోమవారం ఉదయం గుర్తించామన్నారు. పూటుగా మద్యం తాగడం వలన ఊపిరాడక మృతి చెంది ఉండవచ్చుని పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించినట్లు చెప్పారు.

## నల్లి ధర్మారావుకు చందు సాహితీ సంస్థ అవార్డు.

అక్కయ్యపాలెం మే 5. మేజర్ న్యూస్

చందు ట్రస్ట్ ప్రతియేటా సాహితీవేత్తలకు ఇస్తున్న ప్రతిష్టాత్మక సాహిత్యపురస్కారం 2025 సంవత్సరానికి గానూ ప్రముఖ రచయిత, కవి, సీనియర్ జర్న లిస్ట్ ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితలసంఘం అధ్యక్ష వర్గ సభ్యులు, శ్రీకాకులంజిల్లా అరసం అధ్యక్షులు ఐన శ్రీ నల్లి ధర్మారావుకి అందించాలని చందుట్రస్ట్ కార్యవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు చందు సాహితీ సాంస్కృతిక సంస్థ చైర్మన్ ఆచార్య కె యస్.చలం, కార్యదర్శి ఉప్పల అప్పలరాజు ఓ ప్రకటనలో తెలిపారు.గతంలో ఈ పురస్కారం ప్రజావాగ్గేయకారుడు వంగపండు ప్రసాదరావు, ప్రఖ్యాత కవి పద్మశ్రీ కొలకులూరి ఇనాక్, ప్రజాకవి తెలంగాణ ఎమ్ ఎల్ సి , గోరటి వెంకన్న, ప్రస్తుత ఆదికవి నన్నయ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సాతుపాటి



ప్రసన్నశ్రీ ప్రముఖసాహితీవేత్త డాక్టర్ డివి.సూర్యారావుల వంటి ఎందరో ప్రముఖులు అందుకున్నారు.ఈనెల 18వ తేదీన విశాఖపట్నంలోని పౌరగ్రంథాలయంలో ఉదయం పదిగంటలకు జరిగే ఆచార్య చందుసుబ్బారావు లిటరరీ %డ% కల్చరల్ ట్రస్ట్ వార్షికోత్సవసభలో నల్లిధర్మారావుకి ఈపుస్కారాన్ని అందజేస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాం.ఈ సందర్భంగా సన్మానం చేసి పదివేల రూపాయిలు , జ్ఞాపిక అతిథుల చేతులమీదుగా అందజేస్తామని తెలిపారు.ఈసభకు నగరంలోని సాహితీవేత్తలనూ, కళాకారులనూ సాదరంగా ఆహ్వానం పలుకుతున్నామన్నారు.

# గ్రీవెన్స్ కు 154 వినతులు

శ్రీకాకుళం, మే 5, మేజర్ న్యూస్:

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజల నుండి 154 విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి పారదర్శకమైన విచారణ జరిపి, నిర్ణీత సమయంలో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని ఆదేశించారు.ముఖ్యంగా, క్రింది స్థాయి అధికారులను కాకుండా స్వయంగా ఉన్నతాధికారులే క్షేత్రస్థాయికి వెళ్లాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అందిన ప్రతి అర్జీకి సత్వర న్యాయం చేకూర్చడమే లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని



నిరంతరం పర్యవేక్షిస్తోందని ఆయన తెలిపారు.ఐదు ల్యాప్ టాప్ ల పంపిణీ :డిగ్రీ ఆపైన చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదు ల్యాప్ టాప్ లు, ఒక టచ్ ఫోన్ ను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇవి వారు చదువులు మరింత రాణించడానికి తోడ్పడతాయని కలెక్టర్ ఆకాంక్షించారు.

# అనుమానిత వ్యక్తులతో ఆందోళన...




నరసన్నపేట మే 5 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలో గత కొంతకాలంగా స్థానికేతరులు అధికంగా కనిపిస్తున్నారని, పట్టణంలో వ్యాపార కార్యకలాపాలు పేరిట, బంధువుల కలయిక పేరిట ఇతర ప్రాంతాల నుంచి నరసన్నపేట పట్టణ ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసుకుంటూ తమ కార్యకలాపాలను సాగిస్తున్నారని, అటువంటి వారిపట్ల పోలీస్ రెవెన్యూ అధికారులు పరిశీలన చేసి, శాంతి భద్రతలకు విగాథం కలగకుండా చర్యలు చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలోని బృందం సోమవారం నరసన్నపేట తహసిల్దార్ కు స్థానిక పోలీస్ స్టేషన్లో వినతి పత్రాలు అందించారు. నరసన్నపేట పట్టణంలో నివసిస్తున్న స్థానికేతరులను గుర్తించి వారి గుర్తింపు కార్డులు పరిశీలన చేసి అనుమానిత వ్యక్తులను గుర్తించాలని ఈ సందర్భంగా వీరు విజ్ఞప్తి చేశారు.

# పాత శ్రీకాకుళం లో నేటి నుంచి సిరిమాను ఉత్సవాలు

శ్రీకాకుళం, మే 05, మేజర్ న్యూస్:పాత శ్రీకాకుళం లో గత 50 సంవత్సరాల పైబడి పూర్వీకులు నుండి వస్తున్న ఆచార వ్యవహారిక కార్యక్రమం ఈ సిరిమాను ఉత్సవాలు 1985, 1995, 2005, 2015 సంవత్సరాలలో ఉత్సవాలు జరిగాయి. ప్రస్తుతం 2025 సంవత్సరపు సిరిమాను ఉత్సవం తే.6-5-25 తేదీన ప్రారంభించి తే. 10-6-25 దీన ముగింపు కార్యక్రమంగా సిరిమానుల అనుపు ఉత్సవం జరుగుతుందని తెలియజాస్తూ. పాత శ్రీకాకుళం లో ఉన్న ముత్యాలమ్మ అమ్మవారు,, నక్క వీధిలో వెలసియన్న నూకాలమ్మ అమ్మవారు, సంతోషి మాత జంక్షన్ వద్ద ఉన్న దుర్గమ్మ అమ్మవారు, మావూరు వీధిలో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు, కొత్తపేట వద్ద ఉన్న సన్నాల పోలమ్మ అమ్మవార్లకు పూజా కార్యక్రమాలుగా ఈ సిరిమాను ఉత్సవాలు 36 రోజులు పాటు ప్రతి రోజు పూజా కార్యక్రమాలు జరుగుతాయి. బాదుర్లపేట, కొత్తపేట,కునుకుపేట వరకు వెళ్లి తిరిగి కుందనపుపేట మీదుగా జిల్లా పరిషత్ జంక్షన్ కు చేరుకుంటుంది. సిరిమాను ఊరేగింపు జరిగే ప్రాంతం సుమారు 2 1/2 %ఖఎ% పైగా సాగుతుంది. ఉత్సవ కార్యక్రమాలు తిలకించడానికి లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. చివరి అనుపు రోజున అనగా తే.10-6-25 దీన రెండు సిరిమానుల ఊరేగింపు మేళ తాళాలతో అమ్మవార్ల ఊరేగింపు నిర్వహించ బడుతుంది. మొత్తం సంబరం సుమారు 1/2 కిమి. నిడివితో కార్యక్రమం కాబట్టి ముఖ్యంగా లా %డ% ఆర్డర్, ప్రతి రోజు శానిటేషన్ లాంటి కార్యక్రమాలు నిత్యం జరపాలి కావున కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని, శాసనసభ్యులు గొండు శంకర్ ని అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారులైన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి ను సిరిమాను కమిటీ సభ్యులు కలిసి అధికారుల సహాయ సహకారాలు అందజేయాలని సిరిమాను కమిటీ వారు అభ్యర్థించడం జరిగింది.

## గ్రంథాలయములో స్పోకెన్ ఇంగ్లీష్ పై అవగాహన



మెలియాపు. మే 5. మేజర్ న్యూ...విద్యార్థులు మాతృభాష తెలుగుతోపాటు ఇంగ్లిష్ భాషపైనా పట్టుసాధించాలని డోల క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం మెలియాపుట్టి గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పై అవగాహన కల్పించారు. స్పోకెన్ ఇంగ్లీష్ లో భాగముగా పదాలు ఎన్ని రకాలు వాటిని ఎలా ఉపయోగించాలో తదితర విషయాలు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి అనురాధ ,టి. మాధురి దేవి, ఎస్ నలిని కుమారి, హేమలత తదితరులు ఉన్నారు.

## తాళబద్ర వద్ద సుమారు 50 కోట్ల రూపాయలతో రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్

**ఫలించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కృషి**



శ్రీకాకుళం/పలాస, మే 5, మేజర్ న్యూస్:పలాస పట్టణానికి సమీపంలోని తాళబద్ర గ్రామస్థుల చిరకాల కోరిక నెరవేరబోతోంది. ఎప్పటినుండో ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది పెడుతున్న తాళబద్ర రైల్వే గేట్ స్థానంలో సుమారు 50 కోట్ల వ్యయం తో విశాఖపట్నం - భువనేశ్వర్ రైల్వే లైన్ పైన రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణానికి రైల్వే శాఖ పచ్చ జెండా ఊపింది . ఈ బ్రిడ్జి నిర్మాణానికి గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 శాతం నిధులతో తో పూర్తి చేయాల్సి ఉండగా, గత ఐదు సంవత్సరాలు నిధులు వెచ్చించకపోవడంతో ఆ పనులు ముందుకు సాగలేదు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి పరిస్థితి వివరించి నిధుల కొరత కారణంగా నిలిచిపోయిన ఈ ఆర్ఓబి ను 100% రైల్వే శాఖ నిధులతో నిర్మించేలా ప్రాజెక్ట్ మంజూరు చేయించారు. ఇటీవల నిలిచిపోయిన పలాస చిన్నబాడాం వద్ద ఆర్ఓబి నిర్మాణం కి కూడా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కృషితో నూటికి నూరు శాతం నిధులతో రైల్వే శాఖ చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే స్ఫూర్తితో తాళబద్ర వద్ద కూడా ఓవర్ బ్రిడ్జి నిర్మాణ బాధ్యతను రైల్వే శాఖ తీసుకుంది.ఈ మేరకు రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫుంక్వాల్ తాజాగా కేంద్ర మంత్రికి లేఖ రాసారు. తాళబద్ర లెవెల్ క్రాసింగ్ (ఎంఎల్-372) వద్ద ఆర్ఓబి నిర్మాణ పనులు ఈ నెలలోనే టెండర్ దశకు చేరనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన జనరల్ అరేంజ్మెంట్ డ్రాయింగ్ (జిఎడి)తో పాటు వివరణాత్మక అంచనా ఇప్పటికే ఆమోదం పొందినట్టు వెల్లడించారు.పలాస చుట్టూ ఉన్న రైల్వే గేట్ల వల్ల తరచూ ఏర్పడే ట్రాఫిక్ సమస్యలు, రెండు వంతెనలూ పూర్తి కాగానే తీరిపోయి, ప్రజలకు ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. ఈ విజయాల వెనుక కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అవిరళ కృషిని స్థానికులు ప్రశంసిస్తున్నారు. "రెండు వంతెనలు పూర్తైతే పలాస నగరానికి ...ఒక గొప్ప కానుక" అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# 18న శ్రీ దుర్గ మాంబ అమ్మవారి జాతర



విశాఖపట్నం మే 5 మేజర్ న్యూస్.శ్రీ దుర్గమాంబ అమ్మవారి జాతర మహోత్సవం ఈ నెల 18 వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త అప్పారావు తెలియజేశారు. మే 23వ తేదీన అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కైలాసపురం రోడ్డు శాంతినగర్ లో వేంచేసిన శ్రీ దుర్గ మాంబ అమ్మవారు 16 గ్రామాల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్నారని చెప్పారు. జాతర మహోత్సవం సందర్భంగా ఆ రోజు తెల్లారుజామునే అమ్మ వారికి పసుపు కుంకుమలతో విశేషాలు ప్రారంభ మవుతాయన్నారు. సాయంత్రం అమ్మ వారికి ఘటాలు, నేల నృత్యాలు, బాణాసంచాతో భారీ ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రాత్రి జానపద గీతాలు, సినీ సంగీత విభావరి, రేలా రేలా ఇలా ఎన్నో సాంస్కృతి కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన పేర్కొన్నారు అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా ఈనెల 23వ తేదీన అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ఉత్సవంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని అప్పారావు విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి వీరబ్రహ్మేంద్రస్వామి జీవ సమాధి ఆరాధన మహోత్సవాలు



విశాఖపట్నం మేజర్ న్యూస్

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332 సజీవ జీవ సమాధి ఆరాధన మహోత్సవాలు మంగళవారం నుంచి రెండు రోజులపాటు విశాఖ పాత నగరంలో ఘనంగా నిర్వహించనున్నారు. విశాఖ నగర విశ్వబ్రాహ్మణ సంఘం, విశాఖ నగర స్వర్ణకార సంఘం, విశాఖ నగర విశ్వబ్రాహ్మణ ఫైవ్ మాన్ కమిటీ , శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ, గాయత్రి విశ్వకర్మ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు మహోత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నారు. మహోత్సవంలో భాగంగా ఈనెల 6 వ తేదీ మంగళవారం ఉదయం వీరబ్రహ్మేంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. స్వామివారికి విశేష పంచామృతాభిషేకాలు, అఖండ దీపారాధన, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరపనున్నారు. అలాగే సాయంత్రం స్వామివారి తిరువీధి మహోత్సవాన్ని విశ్వబ్రాహ్మణులంతా కలిసికట్టుగా అత్యంత వైభవంగా నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల ఏడవ తేదీ బుధవారం దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి విశేష పూజలు నిర్వహించడంతోపాటు మధ్యాహ్నం మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భక్తులంతా పెద్ద సంఖ్యలో విచ్చేసి మహోత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## కొట్యాడ జడ్పీ హై స్కూల్ ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం



**లక్కవరపుకోట,మే 5, మేజర్ న్యూస్** :మండలములోని కొట్యాడ ఉన్నత పాఠశాల విద్యార్థిని పదవతరగతి ఫలితాలలో 592 మార్కు సాధించి జిల్లా లో రెండవ స్థానంలో నిలిచింది 500 మార్కు దాటి ఎక్కువ మర్కు ఎక్కువ మంది విద్యార్థులు సాధించారు మంచి పెర్సెంటేజ్ తో ఎప్పుడూ మంచి పేరుతెచ్చు కుంటుంది ఈ ఏడాది వచ్చిన మంచి ఫలితాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి లక్షలు ఖర్చు చేసినా ఏంతో ఒత్తిడికి విద్యార్థుల్ని గురి చేసినా ప్రవేట్ పాఠశాలల్లో విద్యార్ధులకి రాని మంచి మార్కులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వస్తున్నాయి అని ముఖ్యముగా కొట్యాడ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల అంకిత భావంతో పని చేసి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలుపుతూ సోమవారం స్కూల్ కి ఘటు ప్రక్కల గల గ్రామాలలో ఎచ్ ఎం పద్మావతి ఆధ్వర్యములో ఆటో ద్వారా ప్రచారం చేస్తూ తల్లి దండ్రుల్ని కలిసి పిల్లలు కొట్యాడ స్కూల్ చేర్పించాలి అని అభ్యర్థించారు మాకు మీ పిల్లల బాధ్యత అప్పగించండి మీ పిల్లలను తీర్చిదిద్ది మీకు మంచి మార్కు తెచ్చుకునేలా మా కృషి మేము చేస్తాము అంటూ ఎచ్ ఎం ఇతర ఉపాధ్యాయులు హామీ ఇస్తూ ప్రచారం సాగించారు జిల్లా రెండవ రాంక్ సాధించిన పీ భాగ్యశ్రీ పోస్టర్లు గ్రామాలలో ప్రదర్శించారు

## సైబర్ నేరాలు దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డీఎస్పీ విష్ణు స్వరూప్**




పరవాడ మే 5 మేజర్ న్యూస్

సైబర్ నేరాలు దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరవాడ డిఎస్పి విశ్వరూప్ అన్నారు .సోమవారం రాత్రి మండలంలో గల గొర్లెవానిపాలెం లోని పోర్టెకో గేటెడ్ కమ్యూనిటీలో ఈ రోజు దొంగతనాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ సమస్యలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దొంగతనాలు, సైబర్ నేరాలు, మరియు ట్రాఫిక్ సంబంధిత అంశాలు గురించి నివాసితులతో చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా డీఎస్పీ విష్ణు స్వరూప్ , సీఐ పరవాడ ఆర్. మల్లికార్జునరావు , పోర్టెకో కమ్యూనిటీ సెక్రటరీ కె. అమరేంద్ర , ప్రెసిడెంట్ ఈ. కాశీ ప్రసాద్ , మరియు సుమారు 100 మంది సభ్యులు పాల్గొన్నారు.సభలో డీఎస్పీ విష్ణు స్వరూప్ మాట్లాడుతూ,దొంగతనాలను గుర్తించి నివారించుకోవచ్చు కాబట్టి గేట్ పాస్ యాప్ మరియు టీపీలింక్ ఆధారిత సిసి కెమెరాలను అమర్చడం ద్వారా నివాస సముదాయాల్లో భద్రతను పెంచుకోవాలని సూచించారు.అధికారికంగా అనుమతి పొందిన యాప్స్ మాత్రమే ఉపయోగించాలని, బెట్టింగ్ యాప్స్ పిల్లలను మోసం చేసి, డబ్బు పెట్టుబడి పెట్టించేలా లాక్కెళ్తున్నాయని, చివరికి వారు దొంగతనాలు, స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ట్రాఫిక్ పరంగా, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, వాహనాలపై చెల్లుబాటు అయ్యే బీమా ఉండేలా చూసుకోవాలని, రోడ్డు భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమావేశంలో కమ్యూనిటీ సభ్యులు అడిగిన సందేహాలకు డీఎస్పీ విష్ణు స్వరూప్ సమాధానమిచ్చి నివృత్తి చేశారు.

## ప్రజల అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించండి

**-నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.**



విశాఖపట్నం మే 5. మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లోని స్వీకరించిన అర్జీలను / ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు (%జ+జూ%) హాజరైన సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి ఇతర ఉన్నతాధికారులు మేయర్ కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని అందించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మేయర్ తో కలసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను నిర్వహించాలన్న ఆదేశాల మేరకు జీవీఎంసీలో ప్రతి సోమవారం అధికారులు ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీను/ ఫిర్యాదును క్షుణ్ణంగా అధికారులు పరిశీలించి ప్రజల సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవీఎంసి ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో స్వీకరించిన అర్జీలలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజా సమస్యల కు పరిష్కారం లభించడం లేదనే ఫిర్యాదులు ప్రజల నుండి రాకుండా అధికారులు, ఉద్యోగులు విధులు నిర్వహించాలని మేయర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి వినతులను స్వీకరించారుఈ సందర్భంగా అదనపు కమీషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 300 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 17, 3వ జోన్ కు 20, 4వ జోన్ కు 15, 5వ జోన్ కు 06, 6వ జోనుకు 09, 8వ జోన్ కు 227, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 06 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జీవిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఉ% అకౌంట్సు విభాగమునకు 220, రెవెన్యూ విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 48, ఇంజినీరింగు విభాగమునకు 16, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 07 కలిపి మొత్తంగా 300 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనరు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజూ పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జీవిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాదరాజు, చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి,డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు కేవిఎన్ రవి, సంపత్ కుమార్, కృష్ణారావు, గోవిందరావు, యు సి డి, పి.ఒ-డి.లక్ష్మి, డిపిఓలు ఎం.వి.డి ఫణి రామ్, ఎల్.సురేష్ , విజయశంకర్, సివిఐ డా.ఎన్.కిషోర్, బయాలజిస్ట్ సాంబమూర్తి, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, ఆర్.ఎఫ్.ఒ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ చట్టం 2025 పై ప్రజా అవగాహన సదస్సు




అనకాపల్లి ప్రతినిధి, మే 5, మేజర్ న్యూస్:

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పై వచ్చిన అపోహలను తొలగించడానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లి ఎం.పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వక్ఫ్ చట్ట సవరణ చట్టం 2025 పై ప్రజా అవగాహన సదస్సు కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పీవీఎం మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ వివిధ రాజకీయపార్టీలు వక్ఫ్ బోర్డు సవరణ చట్టం పై తప్పుడు ప్రచారం చేసీ ప్రజల్లో అపోహలు సృష్టించడమే కాకుండా శాంతి భద్రత సమస్యలు తలెత్తే చేస్తున్నాయి అని వక్ఫ్ బోర్డు ఆస్తుల ద్వారా వచ్చిన ఆదాయంతో ఇప్పటివరకు ఎలాంటి నిరుపేద ముస్లిం కుటుంబాలకు లబ్ది చేకూరలేదని పేర్కొన్నారు.కొందరి వద్దనే ఆస్తులు ఉండడంతో వారు దానికులుగా మారి వక్ఫ్ బోర్డును శాసించే స్థాయికి ఎదిగారు అన్నారు.వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ఏమతానికి వ్యతిరేక%శీ% కాదు అని ఇది ప్రజా ప్రయోజనాలు కాపాడే, వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో సమర్థతను తీసుకువచ్చే చట్టమని వక్ఫ్ చట్ట సవరణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే మనందరికీ ఉందని పేర్కొన్నారు.వక్ఫ్ సవరణ యాక్ట్ -2025 ఉత్తరాంధ్ర కో కన్వీనర్ షేక్ నూర్ భాషా షరీఫ్ మాట్లాడుతూ ఈ చట్ట సవరణ ద్వారా ముస్లిం పేద కుటుంబాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ ఈ చట్టం మీద అవగాహన కల్పించాల్సిన బాధ్యత నాయకులు ప్రజా ప్రతినిధులు తీసుకోవాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొరేటర్ ముమ్మన దేవుడు ,ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ రమా కుమారి మరియు బీజేపీ జిల్లా ఇంచార్జి కర్రి చిట్టి బాబు , జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఇబ్రహీం బాషా ,సలీమ్ బాషా , కొంతల రాజబాబు , పొన్నగంటి అప్పారావు మరియు ముస్లిం మత పెద్దలు మరియు బిజెపి నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేలా అధికారులు పనిచేయాలి

**జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర**



అనకాపల్లి ప్రతినిధి, మే 5, మేజర్ న్యూస్:అనకాపల్లి జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేలా అధికారులు పని చేయాలని కోరమని తెలిపారు..ప్రతి జిల్లాను యూనిట్ గా తీసుకుని అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.వేసవిలో తాగు నీటి సమస్యలు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు.అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్లాలని ఆదేశించామన్నారు.వ్యవసాయ రంగంలో కూడా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలనీ కోరమన్నారు.వేసవిలోనే సాగు నీటి కాలువల నిర్మాణం పూర్తి చేయాలిగత ఐదేళ్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒక్కసారి కూడా ఇలా కలిసి చర్చించలేదు అని తెలిపారు.రెవెన్యూ, ఇరిగేషన్ సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించామన్నారు.చోడవరం షుగర్ ఫాక్టరీ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రిని కలవాలని నిర్ణయించాం అని తెలిపారు.జిల్లాలో చేపట్టే నూతన అభివృద్ధి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు.పదోతరగతి ఫలితాల్లో 88 శాతం ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.గతేడాది రాష్ట్రం 12వ స్థానంలో ఉండగా నేడు 5వ స్థానానికి చేరుకోవడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు-ఇంటర్ లో రాష్ట్రంలో అగ్ర స్థానం సాధించడం విద్యార్థుల కృషి, అధ్యాపకుల పట్టుదల కారణం అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి అడ్మిషన్లను చేపట్టాలని విద్యా శాఖ అధికారులను సూచించారు.జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు- అనకాపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు డిమాండ్ పై ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తాం అన్నారు- రోడ్ల నిర్మాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాం.. ఎక్కడైనా పెండింగ్ ఉంటే మిషన్ మోడ్ లో పూర్తి చేసేందుకు కృషి చేస్తాం అన్నారు- సమస్యల పరిష్కారం విషయంలో జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు

## రక్షణ గోడ నిర్మాణం చేపడితే మత్స్యకారులు గ్రామాలు సురక్షితమవుతాయి: ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, మే 05, మేజర్ న్యూస్

రూరల్ మండలం కుందువానిపేట ఇండ్లు పట్టాలు కోసం, పెద్దగనగళ్ల వాని పేట వద్ద కోతకు గురవుతున్న ప్రాంతాలను మరమ్మతులు చేయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ కలిసి వినతిపత్రం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై చర్చించేందుకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యను పరిష్కరించే మార్గాన్ని చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద గనగలవానపేట వద్ద సముద్రం అలలు తాకిడికి కోతకు గురవుతుందని దీనికి రక్షణ గోడ నిర్మించేందుకు ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దాన్ని పరిశీలించి జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారని, దానికి చర్చించేందుకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో సమావేశమయ్యామని, ఆ రక్షణ గోడ నిర్మాణం చేపడితే మత్స్యకారులు గ్రామాలు సురక్షితమవుతాయని, తెలిపారు. అదేవిధంగా కుందువానిపేట ఇండ్ల పట్టాల కోసం చర్చించడం జరిగింది తెలిపారు.

## జీనోమ్ ఎడిటెడ్ (జన్యు వృద్ధి) బియ్యాన్ని ప్రారంభించిన
# కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్.



అచ్చుతాపురం మే 5 మేజర్ న్యూస్.దేశంలో అభివృద్ధి చేసిన రెండు రకాల జన్యు వృద్ధి బియ్యాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విడుదల చేసినట్లు బిసిటి-కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రా తెలిపారుదీనితో ప్రపంచంలోనే జన్యు- వృద్ధి బియ్యం రకాలను అభివృద్ధి చేసిన మొట్టమొదటి దేశంగా భారతదేశం నిలిచింది.కొత్త జీనోమ్ రకాలు అధిక ఉత్పత్తి, వాతావరణ అనుకూలత మరియు నీటి సంరక్షణలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి - శివరాజ్ సింగ్రప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో శాస్త్రీయ పరిశోధన రంగంలో భారతదేశం సాధించిన చారిత్రాత్మక విజయం శివరాజ్ సింగ్ చౌహాన్ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో వ్యవసాయ పరిశోధన కొత్త దిశను సంతరించుకుంది శివరాజ్ సింగ్ చౌహాన్కొత్త రకాలను ప్రారంభించడం వ్యవసాయ రంగానికి ఒక సువర్ణావకాశం - శివరాజ్ సింగ్ చౌహాన్ భారతదేశాన్ని అభివృద్ధి చేయాలనే ప్రధానమంత్రి సంకల్పంతో రైతులు శ్రేయస్సు వైపు పయనిస్తున్నారు - శివరాజ్ సింగ్ న్యూఢిల్లీ, 4 మే 2025, కేంద్ర వ్యవసాయ %ు% రైతు సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఐ సి ఏఆర్)లోని ఎన్ ఏ ఎస్ సి కాంప్లెక్స్‌లోని.మైనస్ 5 మరియు ప్లస్ 10 సూత్రాన్ని అనుసరించడం ద్వారా మనం పని చేయాల్సి ఉంటుందని చౌహాన్ అన్నారు. ఈ సూత్రం అంటే వరి విస్తీర్ణాన్ని 5 మిలియన్ హెక్టార్లు తగ్గించడం మరియు అదే ప్రాంతంలో 10 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తిని పెంచడం. ఈ లక్ష్యం దిశగా పనిచేయడం ద్వారా, ఆదా అయ్యే ప్రాంతం పప్పుధాన్యాలు మరియు నూనెగింజల సాగుపై దృష్టి పెట్టడానికి ఉపయోగించబడుతుంది.నా రైతు సోదరులు మరియు సోదరీమణులు, ముఖ్యంగా యువ రైతులు, అధునాతన వ్యవసాయం కోసం ముందుకు రావాలని నేను విజ్ఞప్తి చేస్తున్నానని చౌహాన్ అన్నారు. వ్యవసాయ పరిశోధనలను రైతుల వద్దకు తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు ఐక్యమైతే, ఒక అద్భుతం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రి శ్రీ భగీరథ్ చౌదరి వర్చువల్‌గా పాల్గొని తన అభిప్రాయాలను వ్యక్తం చేసి శాస్త్రవేత్తలను అభినందించారు. వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఐసిఎఆర్ డైరెక్టర్ జనరల్ శ్రీ దేవేష్ చతుర్వేది, ఐసిఎఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగి లాల్ జాట్, హైదరాబాద్‌లోని ఇండియన్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ దేవేంద్ర కుమార్ యాదవ్, డాక్టర్ ఆర్.ఎం. సుందరం, ఐసిఎఆర్ మాజీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ సింగ్, ఐసిఎఆర్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ రావు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విశ్వనాథన్ కూడా పాల్గొన్నారు.ఐ సి ఏ ఆర భారతదేశపు మొట్టమొదటి జన్యు-సవరించిన వరి రకాలను అభివృద్ధి చేసింది - డి ఆర్ ఆర్ ధన్ 100 (కమల) మరియు పూసా డి ఎస్ టి వరి 1. ఈ రకాలు పెరిగిన ఉత్పత్తి, వాతావరణ స్థితిస్థాపకత మరియు నీటి సంరక్షణలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయిఈ కొత్త రకాలను కస్పర్-క్యాష్-ఆధారిత జీనోమ్ ఎడిటింగ్ టెక్నాలజీని ఉపయోగించి అభివృద్ధి చేశారు, ఇది ఎటువంటి విదేశీ డి ఎం ఏ ని జోడించకుండా ఒక జీవి యొక్క స్థానిక జన్యువులకు సూక్ష్మమైన మార్పులను చేస్తుంది. సాధారణ పంటలకు భారత ప్రభుత్వ జీవ భద్రత నిబంధనల ప్రకారం ఎస్ డి ఎన్1 ఎన్ మరియు ఎస్ డి ఎన్2 రకాల జీనోమ్ ఎడిటింగ్ ఆమోదించబడింది.2018లో జాతీయ వ్యవసాయ శాస్త్ర నిధి కింద ఐ సి ఏ ఆర్ రెండు ప్రధాన వరి రకాలను - సాంబా మహసూరి మరియు ఎం ఎం టి యు 1010 - మెరుగుపరిచింది

## ఉచిత కుట్టు మిషన్ టైలరింగ్
# శిక్షణ కేంద్రం ప్రారంభం

అచ్చుతాపురం మే 5 మేజర్ న్యూస్.. అచ్చుతాపురం మండలంలో గల పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న డిజిటల్ లైబ్రరీ నందు మంగళవారం ఉచిత కుట్టు మిషన్ టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ చేతుల మీదగా ప్రారంభం జరుగుతున్నది కావున కూటమి నాయకులు అందరూ ఈ యొక్క కార్యక్రమానికి వచ్చి జయప్రదం చేయాలని కోరారు

# ఉపాధి పనుల్లో లొల్లి..

- ఫీల్డ్ అసిస్టెంట్ పై మంత్రికి ఫిర్యాదు చేయనున్న వేతనదారులు



సంతబొమ్మాళి, మే 5, మేజర్ న్యూస్ :

నాకు నచ్చిన చోట ఉపాధి పని ఇస్తాను... నచ్చిన వారికి మస్టర్లు వేస్తాను... ఎవరైనా ప్రశ్నిస్తే పనిచేసిన మస్టర్ వేయనని వేతనదారులను నౌపడ ఫీల్డ్ అసిస్టెంట్ ఉలాస దేవానంద్ రెడ్డి బెదిరించినట్లు ఉపాధి వేతనదారులు ఆరోపించారు.

వివరాల్లోకి వెళితే

మండలం నౌపడలో రెల్లిబంద చెరువు వద్ద జరిగిన ఉపాధి పని వద్ద ఒకే చోట పని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను సోమవారం సాయంత్రం ఉపాధి వేతనదారులు కోరారు. దీంతో ఆగ్రహించిన ఫీల్డ్ అసిస్టెంట్ రెచ్చిపోయి మీ దిక్కు ఉన్న చోట చెప్పుకోండి నేను ఎక్కడ పని చేయమంటే అక్కడ చేయాలి, నన్నే ప్రశ్నిస్తే మీకు వేతనాలు రాకుండా చేస్తాను అంటూ రెచ్చిపోయాడని వేతనదారులు ఆరోపించారు. సమస్య అడిగిన ప్రతిసారి బెదిరిస్తూ మాట్లాడటం నీకు తగదని వేతన దారులు అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పని అని, నీ దగ్గర ఎవరు పనిచేయడం లేదని ,ముందు గౌరవించడం నేర్చుకోవాలని వేతనదారులు హితవు పలికారు. ఉపాధి పనుల వద్ద గొడవ జరుగుతుందని విషయం విలేకరులకు తెలియడంతో అక్కడికి వెళ్ళగా విలేకరులను చూసి నెమ్మదిగా ఫీల్డ్ అసిస్టెంట్ జారుకున్నట్లు వేతన దారులు తెలిపారు . గతంలో కూడా పలుమార్లు వేతనదారులపై ఆగ్రహం వ్యక్తం చేసి హీనంగా చూస్తున్నాడని ఈ విషయం స్థానిక టీడీపీ నాయకుడు సుగ్గు శాంతి స్వరూప రెడ్డికి, ఉపాధి హామీ అధికారులకు తెలియజేశామని అయినా ఫీల్డ్ అసిస్టెంట్ ధోరణి ఏ మాత్రం మార్పులేదని అన్నారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు కు ఫిర్యాదు చేస్తామని వేతనదారులు తెలిపారు. అయితే ఉపాధి సిబ్బంది డిమాండ్ పెట్టిన మేరకు ఉపాధి కార్యాలయం నుంచి వచ్చిన ఐడీల లిస్టు ప్రకారమే పనులు కల్పిస్తున్నామని ఉపాధి సిబ్బంది వాపోతున్నారు

# యాక్సిస్‌తో విద్యుత్ ఒప్పందాల్లో రూ.11 వేల కోట్ల స్కాం

## నిలదీసిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం మే 5 మేజర్ న్యూస్. కూటమి ప్రభుత్వం యాక్సిస్ సంస్థతో తాజాగా చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో రూ.11వేల కోట్ల స్కామ్ దాగి ఉందని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం నగరపార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాల వెనుక సీఎం చంద్రబాబు అవినీతి చాలా స్పష్టంగా కనిపిస్తోందని ధ్వజమెత్తారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం యూనిట్ రూ.2.60కి కొనుగోలు చేస్తే గగ్గోలు పెట్టిన చంద్రబాబు ఈరోజు యూనిట్ రూ.4.60కి ఎలా కొనుగోలు చేస్తున్నారో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...కూటమి పాలనలో ఎన్నికల హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం కనిపించడం లేదు. రాష్ట్రంలో పేదలకు అమలు చేయాల్సిన సంక్షేమ కార్యక్రమాలను గాలికి వదిలేశారు. ఈ పదకొండు నెలల కాలంగా గత వైయస్ఆర్‌సీపీ పాలనపై బురదచల్లడానికే ప్రభుత్వం పరిమితం అయ్యింది. తమ పాలనలోని వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రతిసారీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ పబ్బం గడుపుకుంటోంది. నాలుగైదు నెలల కిందట కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున వైయస్ జగన్ హయాంలో జరిగిన పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లకు సంబంధించి అనేక ఆరోపణలు చేసింది. కేంద్రప్రభుత్వ సంస్థ సెకీతో జరిగిన ఒప్పందాల ద్వారా యూనిట్ రూ.2.40కి కొనుగోలు చేయడాన్ని ఎల్లో మీడియా పెద్ద ఎత్తున అవినీతి జరిగిపోయిందంటూ గగ్గోలు పెట్టింది. సోలార్ పవర్‌కు సంబంధించి మేం చేసిన ఒప్పందాన్ని ఎల్లో మీడియాలో పెద్ద ఎత్తున విమర్శించారు. దాదాపు పదిహేను రోజుల పాటు ఎల్లో మీడియా నిత్యం వైయస్ జగన్‌పై బురదచల్లుతూ పెద్ద పెద్ద హెడ్డింగ్‌లతో పుంఖానుపుంఖాలుగా కథనాలను ప్రచురించారు. ఇప్పుడు ఇంత పెద్ద ఎత్తున అవినీతి వ్యవహారంగా చేసుకున్న చంద్రబాబు ఒప్పందాలు ఎల్లో మీడియాకు కనిపించడం లేదు. చంద్రబాబు ఎన్నికల ప్రచారంలోనూ, సీఎం అయిన తరువాత కూడా సెకీ తో వైయస్ఆర్‌సీపీ ఒప్పందం వల్ల రాష్ట్రానికి భారీ నష్టం జరిగిపోయిందని పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేశారు. 2021-22 లో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం సెకీతో చేసుకున్న ఒప్పందం దేశంలోని ఇతర రాష్ట్రాలతో సెకీ చేసుకున్న దానికన్నా చాలా తక్కువకే కుదుర్చుకుంది. యాక్సిస్‌తో ఒప్పందాల్లో అవినీతి మతలబుకూటమి ప్రభుత్వం కొత్తగా రూ.11వేల కోట్ల భారీ స్కామ్‌కు తెరతీసింది. యాక్సిస్ అనే సంస్థతో యూనిట్ రూ.4.60 లకు నాలుగువందల మెగావాట్లను 25 సంవత్సరాల వరకు కొనుగోలు చేసేలా ఒప్పందం చేసుకుంది. మేం ఆనాడు చేసుకున్న ఒప్పందం కన్నా దాదాపు రెట్టింపు రేటుకు ఏరకంగా యాక్సిస్‌తో ఒప్పందం చేసుకున్నారు? తద్వారా రాష్ట్ర ఖజానాపై ఏడాదికి రూ.210 కోట్లు అదనపు భారాన్ని మోపుతున్నారు. దీనిలో చంద్రబాబు వాటా ఎంత? యూనిట్ రూ.2.11 ల ఎక్కువకు ఎందుకు కొనుగోళ్ళు చేస్తున్నారు? గతంలో వైయస్ జగన్‌పై చేసిన ఆరోపణలకు ఏం సమాధానం చెబుతారు? 2014-19 మధ్యలో చంద్రబాబు ఇలాగే దాదాపుగా రూ.6.90 యూనిట్ చొప్పున ఒప్పందాలు చేసుకున్నారు. ఎవరికి లబ్ది చేకూర్చడానికి ఈ ఒప్పందాలు చేసుకున్నారు. దీని వల్ల జరిగే అదనపు భారం రాష్ట్రం భరించాల్సి ఉంటుంది. ఇరవై అయిదు ఏళ్ళ పాటు ఈ రేట్లు భరించాలి. యూనిట్ 2.11 రూపాయలు తేడాతో ఒప్పందాలు చేసుకుంటారు. ఈ ఒప్పందాలపై ఏపీఈఆర్‌సీకి పంపి, చర్చించి, వారి అంగీకారంతోనే విద్యుత్ కొనుగోళ్ళు చేయాల్సి ఉంది. కానీ చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని సెక్షన్ 108ని చూపి ఈ ఒప్పందాలు చేసుకున్నారు. అధికరేట్లకు విద్యుత్ ఒప్పందాలు, కారుచౌకగా ఖరీదైన భూములను కేటాయించడం ఇలా ప్రతిదానిలో చంద్రబాబు ధనదాహం కనిపిస్తోంది. రాష్ట్రంలో పేదలు, వారి సంక్షేమంపై ఏమాత్రం దృష్టి సారించడం లేదు. సింహాచలంలో ప్రభుత్వ అవినీతి వల్ల ఏడుగురు భక్తుల ప్రాణాలు ఫణంగా పెట్టాయి. గోడ నిలబడదని చెప్పినా, బెదిరించి పనులు చేయించారని కాంట్రాక్టర్ చెబుతున్నారంటే అవినీతి ఎంతగా తాండవిస్తోందో అర్థం చేసుకోవచ్చు. ఒకవైపు శాండ్, మరోవైపు ల్యాండ్, ఇంకోవైపు వైన్, బెల్ట్ షాపుల ఇలా అవినీతికి ఎన్ని అవకాశాలు ఉంటే, అన్ని అవకాశాలను కూటమి నేతలు వాడుకుంటున్నారు. పైస్థాయిలో చంద్రబాబు నుంచి కిందిస్థాయిలోని కూటమి కార్యకర్తల వరకు దీనినే అనుసరిస్తున్నారు. నిత్యం అవినీతి తప్ప మరోకటి లేదనే విధంగా కూటమి పాలనసాగుతోంది. వైయస్ జగన్‌పై ఆనాడు సెకి విషయంలో చంద్రబాబు, కూటమి పార్టీలు చేసిన ఆరోపణలకు క్షమాపణలు చెప్పాలి. ఇప్పుడు చేసుకున్న యాక్సిస్ ఒప్పందాలపై ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలి. ప్రజలపై ఎంత భారం పడుతోంది, దానిలో చంద్రబాబు కాజేసేది ఎంతో ప్రజల ముందు పెడతాం.

# 11వ తేదీన గీతం ప్రవేశపరీక్ష "గ్యాట్"

విశాఖపట్నం మే 5 మేజర్ న్యూస్. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, మేనేజ్‌మెంట్, సైన్స్, లా, నర్సింగ్, పారామెడికల్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రవేశ పరీక్ష గీతం అడ్మిషన్ టెస్టు (గ్యాట్-2025) ను దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాలలో ఎంపిక చేసిన 42 పట్టణాలలో నిర్వహిస్తున్నట్లు గీతం అడ్మిషన్ల డైరెక్టర్ ఎమ్.జగదీష్ తెలిపారు. గీతం ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో గీతం వెబ్‌సైట్ ద్వారా మే 8వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గీతం ప్రవేశ పరీక్ష గ్యాట్-2025లో లభించిన మార్కుల ఆధారంగా వివిధ కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తామని, ప్రతిభగల విద్యార్థులను పెద్దఎత్తున ప్రోత్సహించడానికి విద్యార్థులకు ప్రతిభ స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నట్లు వెల్లడిరచారు. క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారికి గీతం ప్రవేశాలలో ప్రాధాన్యతతో పాటు స్కాలర్‌షిప్ అందచేస్తున్నామని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం గీతం వెబ్‌సైట్ %షషష.స్త్రఖఎ.వంబ% ను సంప్రదించవచ్చున్నారు.